RNI.No.TELTEL/2013/52694
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి: 13 || సంచిక : 43 || ఆదిలాబాద్ || ఆదివారం,జూన్ 15, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12





సీఎంకు కర్మన్‌ఘాట్ ఆంజనేయ ఆశీస్సులు  జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయం నూతన పాలకమండలి చైర్మన్, సభ్యులు, ఆలయ ఈవో లావణ్య, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించిన ఆలయ అర్చకులు

# ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించండి

- వేతనాలు పెంచాలి
- ఖాళీగా ఉన్నఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయండి
- సీఎం రేవంత్‌కు వ్యవసాయ కార్మిక సంఘం వినతి

హైదరాబాద్ : ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి సిబ్బంది. వేతనాలు పెంచాలని, ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టేంట్ పోస్టులు భర్తి చేయాలని, పెండిరగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు విడుదల చేయాలని కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి గత నెల అన్ని కలెక్టర్ ఆఫీసుల మందు ఆందోళన నిర్వహించి ప్రభుత్వ అధికారులకు దరఖాస్తులు ఇచ్చాము. తెలంగాణ రాష్ట్రంలో గత మూడు నుండి నాలుగు నెలల మధ్యలో కూలీల బకాయిలు ఉన్నాయి. దరఖాస్తు పెట్టుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు ఇవ్వడం లేదు. జాబు కార్డులో కొత్తగా పేర్లు యాడ్ చేసుకోవడం అవకాశం లేదు . దీనివలన పనిచేయడానికి సిద్ధంగా ఉన్న అనేకమంది పనికి దూరం అవుతున్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేవు. పే స్లిప్పు ఇవ్వడం లేదు. తెలంగాణ ఏర్పడిన వాటి నుండి ప్రభుత్వం వైపు నుండి ఇవ్వలేదు. సమ్మర్ అలవెన్స్ అమలు కావడం లేదు. లోకల్ ట్రావెల్స్ అందమైన ఇవ్వడం లేదు. గ్రామపంచాయతీల నుండి మంచినీరు త్రాగడానికి అందించడం లేదు. అనేక గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు లేరు. సీనియర్ మేట్స్ మాత్రమే పనిని చేపిస్తున్న వారికి ప్రత్యేక గుర్తింపు కానీ ప్రభుత్వం అయిపోయింది ఆర్థిక సహకారంగా లేదు. ఖాళీగా ఉన్న ఫీల్ అసిస్టెంట్లు స్థానంలో సీనియర్ నాయకులతో భర్తీ చేయాలి. వాచర్ సీనియర్ మేట్లకు ప్రత్యేక పని దినాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పట్టణ ప్రాంతాల



పేదలకు ఉపాధి పని విస్తరింప జెసి 150 రోజులు పని దినాలు కల్పించాలి. రోజు కూలి రూ 400 అమలు చేయాలని కోరుతున్నాం.

ఉదయం పూట సాయంత్రం పూట రెండుసార్లు పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ చేయడం నెట్ సపోర్ట్ లేని దగ్గర సాధ్యం కావడం లేదు దీనివల్ల పనిచేసిన కూలీలు ఫోటోలు అప్లోడ్ గాక ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే దీని రద్దు చేయాలని కోరుతున్నాం. ఆన్లైన్ ఆధార్ కార్డు ఆధారంగా చెల్లించే పేమెంట్ పేరుతో ఆధార్ కార్డు లేని వారికి పనిని చూపకుండా ఉండడం ఆందోళన కలిగిస్తుంది. కొలతల పేరు మీద ప్రభుత్వ నిర్ణయించిన వేతనాన్ని పడకుండా చేస్తున్నారు కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన వేతనాన్ని కూలీలకు ఇవ్వాలని కోరుతున్నాం.

గతంలో మాదిరి పోస్ట్ ఆఫీస్ ల ద్వారా గ్రామాలలో వేతనాలు చెల్లించే డైరెక్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రమాదాలు జరిగినప్పుడు పని ప్రదేశంలో మెడికల్ కిట్ తో పాటు ఏ ఆసుపత్రిలోనైనా ఉచితంగా వైద్యం చేసుకునే అవకాశం కల్పించాలి చనిపోయిన వారికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాం.

**డిమాండ్స్**

1. పెండిరగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి.
2. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలి పాత జాబ్ కార్డులలో కొత్త పేర్లను చేర్చడం కోసం వెబ్ సైట్ ను ఓపెన్ గా ఉంచాలి.
3. పట్టణ ప్రాంతాల కూలీలకు పని విస్తరింప చేయాలి.
4. పని దినాలు 200 రోజులకు రోజు కూలీ 600 రూపాయలకు పెంచాలి.
5. మనిషికి ఒక జాబు కార్డు ఇవ్వాలి. పని దినాలు 200 రోజులకు పెంచాలి.
6. పే స్లిప్పు ఇవ్వాలి . గ్రామంలో వేతనాలు చెల్లించాలి. దూర ప్రాంతాల పనికి వెళ్లే వారికి లోకల్ ట్రావెల్ చార్జీలు ఇవ్వాలి.
7. ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులలో సీనియర్ మెట్లను నియమించాలి.
8. ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండిరగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి.
9. వాచర్సు సీనియర్ మేట్లకు అదనపు పని దినాలు కల్పించాలి.
10. కూలీలకు పనిముట్లు ఇవ్వాలి.
11. సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలి.
12. పని చూపని దగ్గర నిరుద్యోగ భృతిని చెల్లించాలి.
13. కొలతలతో నిమిత్తం లేకుండా వేతనాలు చెల్లించాలి.
14. చనిపోయిన కూలీలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.




# పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

హైదరాబాద్ : ఉద్యోగుల, ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి ఆర్థికపరమైన పెండింగ్ బిల్లులు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నందున తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డిలు డిమాండ్ చేసారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య అధ్యక్షతన శనివారం హైదరాబాదులోని డిక్కీ హౌస్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు, సంస్థ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్న ఈ కార్యవర్గ సమావేశంలో అనేక ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలపై చర్చిస్తూ 2024 ఏప్రిల్ నుంచి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు నేటి వరకు కూడా పెన్షనరీ బెనిఫిట్స్ అందించడం జరగడం లేదనీ, గత ప్రభుత్వ కాలం నుండి కూడా పేరుకుపోయి ఉన్న పెండింగ్ బిల్లుల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘము ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో సమావేశమై ప్రతి నెల 700 కోట్లు కేటాయించి పెండింగ్ బిల్లు క్లియర్ చేస్తామని ఇచ్చిన హామీ నేటికి నెరవేరడం లేదని,అదేవిధంగా పిఆర్సి అమలు గడువు ముగిసి దాదాపు రెండు సంవత్సరాలు అయినప్పటికీ కూడా పిఆర్సిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నదనీ, రాష్ట్రంలోని 33 జిల్లాల గాను కేవలం 12 జిల్లాలలో మాత్రమే జిల్లా విద్యాధికారి పోస్టులు ఉన్నాయని ఆ 12 జిల్లాల్లో కూడా కేవలం నాలుగు జిల్లాలకు మాత్రమే రెగ్యులర్ డి ఈ ఓ లు ఉన్నారని మిగతా 27 జిల్లాల్లో ఇన్చార్జిలతో నిర్వహించబడుతున్నందున వారికి సరైన విద్యార్హతలు,అనుభవలేమి కారణంగా విద్యాశాఖలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, కావున రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు రెగ్యులర్ డి ఈ ఓ పోస్టులు మంజూరు చేసి పదోన్నతల ద్వారా వాటి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గం కోరింది.అదేవిధంగా ఏళ్ల తరబడి ఒకే జిల్లాలో పనిచేస్తున్నటువంటి జిల్లా విద్యాశాఖ అధికారుల బదిలీలు కూడా చేపట్టాలని డిమాండ్ చేసింది. ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి విడుదల చేసిన ఉత్తర్వులలో గల అసంబద్ధతను,అశాస్త్రీయతను పరిశీలించి, ప్రాథమిక విద్యా స్థాయిలో 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండటం సరికాదని వెంటనే అట్టి ఉత్తర్వులను సవరించాలని కార్యవర్గ సమావేశం కోరింది. రెండు దశాబ్దాలుగా నలుగుతున్నటువంటి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి జిల్లా ఉప విద్యాధికారి పోస్టులు, మండల విద్యాధికారి పోస్టులు, డైట్ లెక్చరర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. రాష్ట్రంలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న కేజీబీవి, మోడల్ స్కూల్,ఐటీడీఏ,గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు కూడా పరిష్కరించాలని కార్యవర్గం కోరింది.

# సామాజిక తెలంగాణను సాధనకు విద్యార్థులు నడుం బిగించాలి

- సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థిలోకం కదిలి రావాలి
- రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడుతున్నారు
- ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ జాగృతిలో పెద్ద ఎత్తున చేరిన విద్యార్థి నాయకులు



హైదరాబాద్ : సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలని, ఈ లక్ష్య సాధనకు విద్యార్థిలోకం కదలిరావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండి కొట్లాడారని, తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత... అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని అన్నారు. బీజేవైఎం నాయకుడు సాయి నాథ్ తో పాటు వివిధ విద్యార్థి సంఘాలకు చెందిన నాయకులు, విద్యార్థులు శనివారం నాడు పెద్ద ఎత్తున తెలంగాణ జాగృతిలో చేరారు. వారికి ఎమ్మెల్సీ కవిత తన నివాసంలో కండువా కప్పి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించారు. తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య నాయకులు వర్షిత్ పెద్దరాజుల, సందీప్ దాసోజు, రాధశ్రీ, వైష్ణవి, శంకర్ గౌడ్ నాయకత్వంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉండగానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచన సరికాదని సూచించారు. బీసీలకు 42 రిజర్వేషన్లకు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమని తేల్చిచెప్పారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని తేల్చిచెప్పారు. రిజర్వేషన్లు కల్పించకుండా మోసం చేయాలని ప్రయత్నిస్తే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని స్పష్టం చేశారు. కర్నాటకలో కులగణన ఎలా చేయాలో అక్కడి సీఎం సిద్దరామయ్యకు నేర్పించానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని, కానీ సీఎం ఈ ప్రకటన చేసిన గంట సేపటికే కాంగ్రెస్ అధికారికంగా ఒక ఫోటో విడుదల చేసిందని, అందులో ఆ ఫోటోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్దరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారు కానీ రేవంత్ రెడ్డి మాత్రం లేరని ఎద్దేవా చేశారు. దీన్ని బట్టే రేవంత్ రెడ్డి ఎన్ని అబద్దాలు ఆడుతున్నారో అర్థమవుతోందని తెలిపారు.

రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడుతున్నారని విమర్శించారు. దర్శనాల సంగతి పక్కనబెట్టి ప్రజా సమస్యలపై సీఎం దృష్టిపెట్టాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ స్కూల్, టీడీపీ కాలేజీలో చదువుకున్నానని.. జాబ్ కాంగ్రెస్ లో చేస్తున్నానని సీఎం అన్నారని, చేస్తున్న జాబ్ లో కూడా రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారని విమర్శించారు. కనీసం మంత్రివర్గాన్ని కూర్పు కూడా చేసుకోవడం ముఖ్యమంత్రికి చేతకావడం లేదని, ఇంత అసమర్థ, బలహీన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఇంత బలహీనంగా లేకుండేనని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు.

కాగా, విద్యార్థుల సమస్యలు, విద్యారంగ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. దాదాపు రూ 8 వేల కోట్ల మేర ఫీజు రియింబర్స్ మెంటు బకాయిలు ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యా భరోసా కార్డులు పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని విస్మరిస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం మెరుపులా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## తిరుమల హాథిరామ్ మఠంలో తెలుగు పీఠాధిపతులకు అవకాశమివ్వాలి

**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును కోరిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

హైదరాబాద్ :తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి కొండపై ఉన్న హాథిరామ్ బావాజీ మఠంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన బంజారా పీఠాధిపతులకు మాత్రమే పూజలు చేసే అవకాశం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. శనివారం బంజారాహిల్స్ లోని నివాసంలో పలువురు బంజారా పీఠాధిపతులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సమావేశమయ్యారు. తిరుమలలోని హాథిరామ్ బావాజీ మఠంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన బంజారా పీఠిధిపతులకు కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన పీఠాధిపతులకు అవకాశం ఇచ్చారని తెలిపారు. బంజారా పీఠిధిపతులకు కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన పీఠాధిపతులకు అవకాశం ఇచ్చారని తెలిపారు. తమకు అవకాశం ఇచ్చేలా టీటీడీ చైర్మన్, పాలకవర్గంపై ఒత్తిడి తేవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో ఫోన్ లో మాట్లాడారు. శ్రీ హాథిరామ్ బావాజీ మఠంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన బంజారా పీఠాధిపతులు మాత్రమే పూజలు చేసేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ పాలక మండలి సమావేశంలో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## సంపాదకీయం

### పేదరికం తగ్గింది అంకెల్లోనే!

ప్రజలకు ఆకలి కోసం అన్నం, కాలక్షేపం కోసం తమాషాలు చూపెట్టండి. వాళ్లు ఎప్పటికీ మీ ప్రజా వ్యతిరేక పాలనను ప్రతిఘటించరు, తిరుగుబాటు చేయరు' అని క్రీస్తుశకం రెండవ శతాబ్దానికి చెందిన డెసిమస్ జునియర్ జువెనెయిల్స్ చేసిన హెచ్చరిక. ఇది తమాషాగానే అనిపించవచ్చు. కానీ ఇది ఈనాటికీ పరిపాలకులు తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నారు. డెసిమస్ జునియస్ జువెనెయిల్స్ ఆనాటి రోమ్ సామ్రాజ్యంలో ఒక కవి. ఆయన తమాషా కవి. ఆయన రాసిన కవితల పుస్తకం పేరు కూడా 'సెనైర్స్. కొంత మంది కవులు పది కవితలు రాసినా చరిత్రలో నిలిచిపోతారు. చాలా మందికి ఆయన చెప్పిన రెండు చిన్నపదాలు, వాటిని నేను తెలుగు కోసం విస్తరించి రాశాను. అవి "గివ్‌దెమ్ బ్రెడ్ అండ్ సర్కస్, అండ్ దేవిల్ నెవర్ రివోల్ట్" అంటే ఒక రెండు చిన్న వాక్యాలతో కొన్ని వేల పేజీల సారాంశాన్ని ఇమిడ్చాడు. అప్పటి నుంచి చాలా మంది రాజులు, చక్రవర్తులు ఇటువంటి విధానాలనే అవలంబిస్తున్నారు. ప్రజలు కూడా కొన్ని సార్లు ఇటువంటి కుటిల ఆలోచనలకు, విధానాలను లొంగిపోతున్నారు.దానితో సమాజంలో సంక్షోభం మరింత పెరిగి తీర్చలేని సమస్యలను సృష్టిస్తోంది. కోట్లాది మంది ప్రజలను ఇంకా ఎన్నో కష్టాల పాలు చేస్తున్నది. ప్రస్తుతం మన దేశంలో అదే జరుగుతున్నది. సమాజం పైకి కనిపించినంత సంతోషంగా, ప్రశాంతంగా లేదు. సముద్రంలో శక్తివంతమైన బడబాగ్ని దాగి ఉన్నట్టే ప్రజల్లో ఎంతో ఆవేదన, ఆవేశం దాగి ఉన్నవి. అయితే అవేవి వాళ్ల ఆలోచనల్లో రాకుండా చేయడానికి అంది వచ్చిన టెక్నాలజీని, రంగు రంగుల మాయా ప్రపంచాన్ని, జీవితాలే ఒక సర్కస్‌గా ఈ సమాజం, పాలకులు తయారు చేస్తున్నారు. ఆ తర్వాత వారేమీ చెప్పినా, ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా, ప్రసారం చేసినా ప్రజల్లో చలనం లేదు. అది ఎంతటి విషాదమైనా క్షణాల్లో మరిచిపోగలిగే అపహాస్యమైన హాస్యాలతో కూడిన వినోదాలను ప్రజలకు వడ్డిస్తున్నారు. నిన్నటి ఘోరమైన విమాన ప్రమాదాన్ని కూడా మనం ఒకటి, రెండు రోజుల్లో మరిచిపోగలం. ఎందుకంటే మన ముందు మాయా ప్రపంచం సృష్టించిన సర్కస్ ఉన్నది.ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకంటే, ఇటీవల ప్రపంచ బ్యాంకు ఒక నివేదికను తయారు చేసి మన మీద వదిలింది. మన దేశంలో 2011 12 సంవత్సరంలో 27.1 శాతంగా ఉన్న ఘోర కరువు 2022 23 వచ్చే సరికి అది 5.3 శాతానికి తగ్గిపోయింది. ఇది సంతోషకరమైన వార్తే. అయితే ఇది నిజమేనా? మన కళ్ళ ముందున్న పరిస్థితులు దానికి సాక్షంగా ఉన్నాయా? అనేది మనం పరిశీలించాలి. చాలామంది దాని నిజానిజాలు తేల్చడానికి ఉత్సాహం చూపడం లేదు. చాలా మంది మేధావులు మౌనంగా ఉన్నారు. ప్రజల విషయానికొస్తే, అది వాళ్ల దృష్టిలో కూడా లేదు. కొద్ది మంది, కొన్ని మీడియా సంస్థలు ఈ విషయాన్ని కొంత చర్చచేసే ప్రయత్నం చేశాయి, చేస్తున్నాయి. అందరికి అందరూ సర్కస్‌లో లేరు, మాయా తెరలు కప్పుకొని జీవించడం లేదు. వాస్తవ లోకంలో సత్యాన్వేషణలో ఉన్నారు.అది సంతోషం. ప్రపంచ బ్యాంకు పేదరికానికి ఒక రేఖ గీసింది. గతంలో ఒక వ్యక్తి పేదరికం నుంచి బయట పడాడని నిర్ధారించడానికి ఒక కనిష్ట వినియోగ వ్యయాన్ని నిర్ణయించింది. 2.15 డాలర్లు. అయితే దానిని ఇప్పుడు మూడు డాలర్లుగా పెంచింది. అట్లా పెంచినా కూడా పేదరికం రేటు కూడా బాగా తగ్గింది. 2011 12 లో 16.2 ఉంటే, 202223 నుండి 2.3 శాతానికి తగ్గింది. జనాభాలో తగ్గింది, రేటులో కూడా తగ్గింది. దీనిని కళ్లు, చెవులున్న ఎవరైనా నమ్మే స్థితిలో ఉండకూడదు. అయితే దీని నిజానిజాలు చూద్దాం. ప్రపంచ బ్యాంకు ప్రకారం ఒక మనిషి మూడు డాలర్లు రోజుకు వినియోగం చేయాలి. అంటే ఒక కుటుంబంలో కనీసం నలుగురు ఉంటే ఆ కుటుంబ వ్యయం రోజుకు పన్నెండు డాలర్లు ఉండాలి. అంటే మన దేశ కరెన్సీలో ఈ రోజు లెక్కల ప్రకారం డాలరుకు 86.06 రూపాయలు. నలుగురికి కలిపి 344.24 అంటే 344 రూపాయలు ఒక కుటుంబానికి ఆదాయం ఉండాలి. ఖర్చు చేయాలి. నెలకు 10,327 రూపాయలు.సంవత్సరానికి 1,23,924 రూపాయలు ఆదాయం, ఖర్చుగాని ఉండాలి. ఇక్కడ రెండు విషయాలు, ఒక కుటుంబం పది వేల రూపాయలతో ఒక నెల జీవితాన్ని కొనసాగించగలదు. ప్రపంచ బ్యాంకు స్వయంగా ఇంతలో దుస్తులు, తిండి, ఇల్లు, వైద్యం, విద్య, ప్రయాణాలు, యాత్రలు అన్ని కలిసి ఉంటాయని ప్రపంచ బ్యాంకు ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న ధరలతో ఒక కుటుంబం అంటే నలుగురు సభ్యులు ప్రతి నెలా పది వేల రూపాయలతో ప్రపంచ బ్యాంకు పేర్కొన్న అన్ని వసతులను పొందగలుగుతారా? కనీసం జ్ఞానమున్న ఎవరైనా దీనిని నమ్మే స్థితిలో లేరు. అంటే ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం పదిహేడు కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. మన కళ్ల ముందు మన వాడలో, మన ఊళ్లో ముఖ్యంగా పేదల వాడల్లో ఎంత మంది ప్రపంచ బ్యాంకు అంచనా ప్రకారం మంచి జీవితంలోకి వచ్చారు? పేదరికం నుంచి పేదలు బయటపడకపోగా మరింత మంది మధ్య తరగతి వర్గాలు పేదరికం అంచుల్లోకి వెళ్లాయి, వెళ్తున్నాయి.ప్రపంచ బ్యాంకు నిర్ధారించిన కనీస ఆదాయం, ఖర్చు ఈ రోజు చాలా మందికి లేదు. "2022 వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ రిపోర్టు" ప్రకారం ఒక శాతం జనాభా కలిగిన అపర కోటీశ్వరులు 22 శాతం జాతీయ ఆదాయాన్ని కలిగి ఉన్నారు. వీళ్లతో కలిపి 10 శాతం మంది సంపన్నులు 57 శాతం జాతీయ ఆదాయాన్ని సొంతం చేసుకున్నారు. మిగతా తొంబయి శాతం మందిలో 40 శాతం మంది ప్రతి సంవత్సరం 1.65 లక్షల ఆదాయం కలిగి ఉన్నారు. మిగిలిన 50 శాతం మంది కేవలం 71,163 రూపాయలు ఆదాయం కలిగి ఉన్నారు. ఈ లెక్క ప్రకారం చూసినా మన దేశంలో యాభై శాతం మంది పేదరికంలో ఉన్నట్లు గుర్తించాలి. దీనికి ఎవ్వరు సమాధానం చెప్పాలి. అదే సమయంలో ప్రపంచంలోని చాలా ప్రతిష్ఠాత్మకమైన సంస్థలు ఎన్నో మానవాభివృద్ధి విషయాల మీద అధ్యయనాలు, సర్వేలు చేస్తున్నాయి. అందులో కొన్నింటిని నేను ఇక్కడ ప్రస్తావిస్తాను. పేదరికానికి నేరుగా సరిపోయే సర్వే గ్లోబల్ హంగర్ ఇండెక్స్. ఆకలి సూచిక నివేదికలో భారతదేశం స్థానం 2024 సంవత్సరం ప్రకారం 105వ స్థానం. సర్వే చేసిన మొత్తం దేశాల సంఖ్య 127 మాత్రమే. 127 దేశాల్లో భారత దేశం చివరినుంచి దగ్గరలో ఉంది. ఒకవేళ గత పదిహేను సంవత్సరాల్లో పేదరికం తగ్గిపోయి ఉంటే ఆకలి సూచిక కూడా తగ్గాలి. కానీ అది తగ్గలేదు. దీనిని 'కన్‌పర్న్ వరల్డ్ వైడ్" అనే సంస్థ ప్రతి సంవత్సరం తన నివేదికలను విడుదల చేస్తున్నది. మరో నివేదిక "మానవాభివృద్ధి సూచిక". ప్రపంచ మానవాభివృద్ధి నివేదికను యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ (యుఎన్ఒ) విభాగమైన 'యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (యుఎన్‌డిపి) నిర్వహిస్తున్నది. ఇందులో 2025 నివేదిక ప్రకారం భారతదేశ స్థానం 130. సర్వే చేసిన దేశాలు 193. అంటే ఇందులో కూడా మన ప్రగతి ఎక్కడ ఉందో మనం చూశాం. దీని ప్రకారం చూసినా మనం మానవాభివృద్ధిలో అట్టడుగున ఉన్నాం. అత్యంత ముఖ్యమైన మరో నివేదిక వరల్డ్ హ్యాపినెస్ ఇండెక్స్. ఇందులో 147 దేశాలలో అధ్యయనం జరగగా, మన స్థానం 118 మాత్రమే. ఇందులో మానవాభివృద్ధితోపాటు ఇంకా మానసిక, ప్రకృతిపరమైన రక్షణ అంశాలు కూడా ఉంటాయి.ఇందులో మనం వందకు పైగా స్థానంలోనే ఉన్నాం. ఇందులో కుటుంబ తలసరి ఆదాయం, జీవనంలో మెరుగుదల, ఆరోగ్యకరమైన జీవితం, తనకు నచ్చిన విషయాలను ఎన్నుకొని ఆచరించే స్వేచ్ఛ, నిజాయితీ కలిగిన జీవనం, అవినీతి నుంచి విముక్తి లాంటి అంశాలు ఎన్నో ఉన్నాయి. ఇది ఈ రోజు మానవాభివృద్ధికి ఒక ప్రామాణికంగా నిలుస్తున్నది. ఇవి ప్రపంచ గమనాన్ని సూచిస్తున్న కొన్ని నివేదికలు మాత్రమే. అయితే భారతదేశంలోని ప్రజలకు సంబంధించిన కొన్ని లెక్కలు మన ప్రభుత్వమే సేకరించి ప్రకటించింది. అందులో పేదరికంతో ముడిపడి ఉన్న కొన్ని నివేదికలు చూద్దాం. అందులో పౌష్టికాహారం, రక్తహీనత, శిశు, మాతా మరణాలకు సంబంధించినవి. ఇందులో ముఖ్యంగా పౌష్టికాహారానికి సంబంధించి చూస్తే ముందుగా దాని ఫలితం మనిషి రక్తంలో కనిపిస్తున్నది. కనీస మంచి ఆహారం తీసుకున్న వ్యక్తుల్లో రక్తహీనత ఉండదు. కానీ మన దేశంలో మహిళల్లో 57 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నట్టు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. పిల్లలతో కలిపి ఇది 67 శాతానికి పెరుగుతున్నది. దీనికి మరొక విషయాన్ని జోడిస్తే మనకు విషయం అర్థం కాగలదు. ఎనీమియాఅంటే రక్తహీనత ఈ స్థాయిలో ఉంది కాబట్టే, కేంద్ర ప్రభుత్వం 'ఎనీమియా ముక్తి భారత్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. చివరగా ఒక విషయం చెప్పి ముగిస్తాను. మన దేశంలో చాలా కాలంగా పేదలకు సబ్సిడీ కింద ఆహార ధాన్యాలు ప్రత్యేకించి బియ్యం, గోధుమలు ఇస్తున్నారు. దీనికి పేదరికం ప్రామాణికం. దీని ప్రకారం 80 కోట్ల మంది ప్రజలు ఉచిత రేషన్ పొందుతున్నారు. దేశ జనాభా 140 కోట్లు అనుకుంటే, దానిలో 80 కోట్ల మంది ప్రజలు పేదరికంలో ఉన్నందున ఉచిత రేషన్ పొందుతున్నారు. దాదాపు 75 శాతం మంది ఉచిత రేషన్ పొందుతున్నారు. అంటే వీళ్లందరూ పేదలనే కదా మనం ఉచిత రేషన్ ఇస్తున్నారు. ఒక వైపు 75 శాతం జనాభా పేదరికంలో ఉన్నారని ఉచిత ఆహార ధాన్యాలు ఇస్తూనే, రెండో వైపు 5 శాతం మాత్రమే పేదలు ఉన్నారని ప్రపంచ బ్యాంకు ప్రకటించగానే దానిని తమ విజయంగా ప్రకటించి హర్షించడం ఎంత వరకు సబబు. దీనినే మనం మాయా ప్రపంచం అనక తప్పదు. ఇప్పుడు ప్రపంచ బ్యాంకు, ప్రభుత్వం వేరు వేరుగా ఈ లెక్కలు చేయలేదని మనం గమనించాలి. పేదరికం, నిరుద్యోగం, ఆకలి, అవమానం, అణచివేత, వివక్ష ఇంకా ఈ దేశాన్ని వదలి వెళ్లలేదు.

# కుటుంబ వృక్షానికి కనిపించని తల్లి వేరు నాన్న


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

కుటుంబ వృక్షానికి కనిపించే కాండం అమ్మ అయితే కనిపించని తల్లి వేరు నాన్న. కుటుంబాభివృద్ధి యంత్రానికి ఇం'ధనం' నాన్న. సంతానాభివృద్ధికి మార్గదర్శి తండ్రి. కుటుంబ గౌరవ దీపానికి చమురు నాన్న. పుస్తక జ్ఞానం లేకపోయినా లోకజ్ఞానం బోధించే మేధావి నాన్న. నాన్న వేలు పట్టుకొని నడక, నడత నేర్పిన పిల్లలు రేపటి తరానికి బాధ్యత కలిగిన పౌరులుగా ఎదుగుతారు. నాన్న భుజం వంశ భారాన్ని మోసే అలసట ఎరుగని వాహనం. కుటుంబ దేహానికి వెన్నెముక నాన్న. అమ్మతో కలిసి అమృతాన్ని వితరణ చేసే అమాయక త్యాగజీవి నాన్న. నాన్న ఓ ఆత్మీయ నేస్తం, ఓ ఆపన్నహస్తం. నాన్న జీవితం కుటుంబ దేహానికి రక్షణ కవచం. తండ్రి త్యాగం అనన్య సామాన్యం, ప్రశంస కోరని జీవితం. పిల్లల కంటికి రెప్ప నాన్న. బోధనలో ఓ మౌన రుషి. సాధనలో నైపుణ్య అనంత శక్తివంతుడు. నాన్న చెమట ఇంటి దీపానికి చమురు, కాలి బూడిదలుతూ తరిగే నూలు వత్తి. నాన్న మనసు దూదంత మెత్తన, పాలంతో తెల్లన. అవసరమైతే ఆయన ఆవేశం పిల్లలపై కుమ్మరించే శ్రేయో వర్షం. కుటుంబ లతకు పందిరి నాన్న. ఎదిగే సంతాన మొక్కలకు తనో ట్రీగార్డ్. నాన్న శ్వాస కుటుంబ క్షేమమే. కుటుంబ కాయానికి నాన్నే ప్రాణవాయువు. తను కరుగుతూ కుటుంబంలో వెలుగులు పంచే కొవ్వత్తి నాన్న. నాన్న జీవితం కుటుంబ సంక్షేమానికే అంకితం. ప్రేమల ఊటబాయి, అనురాగ బంధాల అక్షయపాత్ర నాన్న. తన తనువు అలసిపోయినా, తన పిల్లల నవ్వుల వర్షంలో శక్తిని తిరిగి పుంజుకొని బేషరతుగా సర్వస్వం ధారపోసే నాన్న జీవితం హిమాలయ శిఖరమంత మహోన్నతం. అయిన జీవితం ఓ ఆదర్శ దీపస్తంభం. పిల్లల పెంపకంలో ఓ పరిపాలనాదక్షుడే కాదు, పిల్లలు దారి తప్పినపుడు ఆయన ఓ చండశాసనుడు కూడా.

ప్రపంచ పితృ దినోత్సవం-2025:

నాన్న ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం ప్రతి ఏట జూన్ మాసంలో మూడవ ఆదివారం రోజున, అనగా 15 జూన్ 2025న "ప్రపంచ పితృ దినోత్సవం" లేదా "వరల్డ్ ఫాదర్స్ డే" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. మన హిందూ సమాజంలో కుటుంబానికి పెద్ద దిక్కు నాన్న. అమ్మ నాన్నలు ఆది దేవతలు, అలసిపోని ధన్యజీవులు. కుటుంబ బండికి రెండు చక్రాలు అమ్మానాన్నలు. కుటుంబ బతుకు బండిలో పయనించే చిన్నారులు పిల్లలు. నాన్న త్యాగాలను గుర్తు చేసుకోవడం, వారి కాళ్లు కడిగి నెత్తిన పోసుకొని, మనసారా కృతజ్ఞతలు తెలియజేయడం, పుష్ప మాలలతో కొలుచుకోవడం, కానుకలు అందజేయడం, కుటుంబమంతా కలిసి గడపడం, నాన్నతో కలిసి సంతోషంగా గడపడం, చిన్ననాటి జ్ఞాపకాల మూట అయిన ఆల్బమ్ చూసుకుంటూ బాల్యాన్ని గుర్తు చేసుకోవడానికి ప్రపంచ పితృ దినోత్సవ వేదికలు పని చేస్తాయి. రెక్కలొచ్చిన బిడ్డలు జీవనోపాధులను వెతుక్కుంటూ వెళ్లి పోవడాన్ని చూస్తూ, గుండె నిండా కన్నీటిని దాచుకొని, వీడ్కోలు చేప్పే నాన్న మనో లోతులు ఎవరికీ అందనంత దూరం. పాశ్చాత్య సంస్కృతిలో నాన్నను కలిసే రోజుగా పితృ దినోత్సవం ఉపయోగపడినా, భారతీయ సంస్కృతిలో నాన్నను మరిచిన రోజుండదు, తలవని క్షణ ముండదు.

అమ్మానాన్నలు ఆది దేవతలు: అమ్మ జన్మనిస్తే, నాన్న ఆ జీవితానికి పరమార్థం ప్రసాదిస్తాడు. అమ్మ ఇంటిలో తొలి అడుగులు వేయిస్తే, నాన్న ప్రగతి పథం చూపు మార్గదర్శి. అమ్మ తొలి పలుకులు నేర్పితే, నాన్న జీవిత పాఠాల విలువల రసం నూరి పోస్తాడు. నాన్న లేనిదే పుట్టుక లేదు. అమ్మనాన్నల అన్యోన్యతే పిల్లల సంతోషాల కోవెల. ఆది గురువు అమ్మ, లోక జ్ఞాన బోధకుడు నాన్న. నాన్న స్థానం ఎవరూ భర్తీ చేయలేని నిరుపమాన అద్వితీయ పాత్ర. నాన్న లేని ఇల్లు గాఢాంధకారం. చీకట్లను పారద్రోలే ఉషోదయ కిరణం నాన్న. కుటుంబ పుస్తకంలో నాన్నే అక్షరం, పదం, భావం. నాన్న త్యాగానికి తత్సమాన్ని లేదు, నాన్న పాత్రకు ప్రత్యామ్నాయం లేదు. తండ్రి మదిలో పిల్లలు మెదలని రోజుండదు. పిల్లలు తింటే నాన్న కడుపు నిండుతుంది. ఆపదలో అమ్మ అందరి ముందు కన్నీరు పెడితే, నాన్న తెర వెనుక దుఃఖిస్తాడు. తండ్రి కంటికి కునుకుండదు, పురుషుడి జన్మకు నాన్న పదమే పరిపూర్ణం. పిల్లల రెక్కలకు ఎగరడం నేర్పే బుద్ధిజీవి నాన్న. నవ్వుల పరదాలతో బాధల్ని కప్పేసి, కన్నీటిని చెమటగా మార్చి, తన వారి కోసం జీవించే ధన్యజీవి పిత. నాన్న హృదయం ఆకాశమంత మహోన్నతం, సాగరమంత లోతైన అవయవం.

నాన్నే మన సూపర్ హీరో :

నాన్న రుణం తీర్చుకోలేనిది. నాన్న అయిన తర్వాతనే నాన్న విలువ తెలుస్తుంది, ఆయన మానసిక స్థితి అర్థం అవుతుంది. బాధ్యత వలలో చిక్కినా, నిబ్బరంగా కనిపిస్తూ, సవాళ్లను అధిగమిస్తూ, రక్తాన్ని చెమటగా మార్చుతూ, అవిశ్రాంతంగా ఒంటరి పోరాటం చేసే త్యాగశీలా నాన్న. వృద్ధాప్యంలో పిల్లల ఉన్నతే నాన్నకు సంతోష కారణం. వృద్ధాప్యంలో నాన్నకు మనం ఊత కర్ర అవుదాం. మన ముందు నిలిచిన అమ్మానాన్నలు ఆదర్శ దైవాలు. నాన్నే మన సూపర్ హీరో, ఆయన లేని జీవితం జీరో. నాన్న లేని జీవితం చుక్కాని లేని నావ. అమ్మానాన్నలు సృష్టించిన హద్దులు లేని ప్రేమ సామ్రాజ్యంలో సంతోషంగా, స్వేచ్ఛగా, బాధ్యతతో ఎదగడం నేర్చుకుందాం. నిత్యం ఆది దేవతలను మదిలో తలుచుకొని దిన చర్యను ప్రారంభిద్దాం. నేటి సమాజంలో అమ్మనాన్నలను ఇంట్లోంచా గెంటేయడం, వృద్ధాశ్రమాల్లో బలవంతంగా చేర్పించడం, పితృ దేవతను చులకనగా చూడడం లాంటి అమానవీయ పోకడలు చూడాల్సి రావడం దురదృష్టకరం.

# ఆధునిక కవిత్వ మార్పులకు ఆద్యుడు శ్రీ శ్రీ

ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావుగా లబ్ద ప్రతిష్టులైన శ్రీశ్రీ (ఏప్రిల్ 30, 1910 జూన్ 15, 1983). విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన వారిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులుగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షులుగా, సినిమా పాటల రచయితగా ఆయన సుప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది, నాస్తికులు. మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందారు. నేను సైతం ప్రపంచాగ్నికి సమిదనొక్కటి ఆహుతిచ్చానని గర్జించిన.. విప్లవ కవి.. సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన మహాకవి. తెలుగు పాటకు కావ్య గౌరవం కల్పించిన మహాకవి. తెలుగు పాటకు తొలిసారి జాతీయ స్థాయిలో అవార్డు తెచ్చిన మహనీయుడు. శ్రీశ్రీ పుట్టిన దినం గురించి, ఫిబ్రవరి 1, 1910 న జన్మించానని ఆయన విశ్వసించినా, పరిశోధకులు కొందరు 1910 ఏప్రిల్ 15న జన్మించారని పేర్కొన్నా, విశాఖపట్నం పురపాలక సంఘం వారు ఖరారు చేసిన తేదీనే 1910 ఏప్రిల్ 30 అని విరసం వారు స్పష్టీకరించారు. శ్రీరంగం సూర్య నారాయణకు దత్తుడగుట వలన ఇతను ఇంటిపేరు శ్రీరంగంగా మారింది. ప్రాథమిక విద్యాభ్యాసం విశాఖపట్నంలో చేసారు. 1925లో ఎస్ ఎస్ ఎల్ సీ వుత్తీర్ణుడు అయినారు. అదే సంవత్సరం వెంకట రమణమ్మను పెళ్ళి చేసుకున్నారు. 1931 లో మద్రాసు విశ్వ విద్యాలయంలో బియ్యే (జంతుశాస్త్రము) పూర్తి చేసారు. 1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎస్ కాలేజీలో డిమాన్ స్ట్రేటరుగా చేరారు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లో, మిలిటరీలో, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు. 1933 నుండి 1940 వరకు ఆయన రాసిన మహా ప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, గర్జించు రష్యా వంటి గొప్ప కవితలను సంకలనం చేసి మహా ప్రస్థానం అనే పుస్తకంగా ప్రచురించారు. తెలుగు సాహిత్యపు దశనూ, దిశనూ మార్చిన పుస్తకం అది. 1947లో మద్రాసుకు తిరిగి వచ్చి అక్కడే స్థిరపడ్డారు. తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ మరిన్ని గొప్ప రచనలు చేసారు. ఎన్నో సినిమాలకు పాటలు, మాటలు రాసారు. 1949లో ఒక బాలికను దత్తత తీసుకున్నారు. 1956లో సరోజను రెండవ భార్యగా వివాహ మాడారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరఫున శ్రీశ్రీ చురుగ్గా ప్రచారం నిర్వహించారు. హనుమాన్ జంక్షన్లో ఒక ప్రచార సభలో, ఆయన ఆరోగ్యం దెబ్బతిని, కొన్ని నెలల పాటు ఆసుపత్రిలో ఉండవలసి వచ్చింది. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో, శ్రీశ్రీ, వావిలాల గోపాలకృష్ణయ్యతో కలిసి, ఖమ్మంలో సమైక్య వాదాన్ని వినిపిస్తూ ప్రదర్శన నిర్వహించారు.శ్రీ శ్రీ ఎన్నో పురస్కారాలు పొందారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, మొదటి "రాజా లక్ష్మీ ఫౌండేషను" అవార్డు తదితరాలు. అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షుడిగా పనిచేసారు. 1970లో ఆయన షష్టిపూర్తి ఉత్సవం సందర్భంగానే అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది. 18 వ ఏట 1928 లో "ప్రభవ" అనే కావ్య సంపుటిని ప్రచురించారు. 1950 లో మహాప్రస్థానం కావ్యం మొదటిసారిగా ప్రచురితమైంది. మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, బాటసారి, భిక్షువర్షీయసి మొదలైన కవితల సంపుటి అది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఈ కావ్యం అత్యున్నత స్థానంలో నిలిచి శ్రీశ్రీని మహాకవి చేసింది. తరువాత మరోప్రస్థానం, ఖడ్గ సృష్టి అనే కవితా సంకలనాలను, చరమరాత్రి అనే కథల సంపుటిని, రేడియో నాటికలు రచించారు. 1952 లో ప్రారంభమైన ఆయన సినీ గేయ ప్రస్థానం 1982 వరకు నిరాటంకంగా కొనసాగింది. దాదాపు 50 చిత్రాల వరకు సినీ సాహిత్యాన్ని అందించారు. తెలుగు వారిని ఉర్రూతలూగించిన ఎన్నో గొప్ప సినిమా పాటలను అయన రచించారు. అల్లూరి సీతా రామరాజు సినిమాకు రాసిన "తెలుగు వీర లేవరా.." అనేది శ్రీశ్రీ రాసిన ఆణిముత్యాల్లో ఒకటి. రెండవ భార్య సరోజతో కలిసి సినిమాలకు మాటలు రాసారు. తెలుగులో ఆహుతి డబ్బింగ్ సినిమా మాటలు పాటలు రాశారు. బి. విఠలాచార్యతో పరిచయం కలిగిగాక, అయన కన్నడలో తీసిన కన్యాదానం అనే సినిమాను తెలుగులో కూడా నిర్మించదలచి శ్రీశ్రీని రచయితగా నియమించు కున్నారు. శ్రీ శ్రీ మైసూరులో వుండి ఒక్కరోజులో 12 పాటలు వ్రాశారు. ఇది ప్రపంచ చలనచిత్ర లోకంలో ఒక రికార్డు! మనసున మనసై (డాక్టర్ చక్రవర్తి) హలో హలో ఓ అమ్మాయి (ఇద్దరు మిత్రులు) నా హృదయంలో నిదురించే చెలి (ఆరాధన) తెలుగువీర లేవరా (అల్లూరి సీతారామరాజు) పాడవోయి భారతీయుడా (వెలుగు నీడలు) శ్రీ శ్రీ గీతాలలో కలికి తురాయిలు.ప్రాసకూ, శ్లేషకు శ్రీశ్రీ పెట్టింది పేరు. అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని సృష్టించడంలో శ్రీశ్రీ మేటి. "వ్యక్తికి బహువచనం శక్తి" అనేది అతను సృజించిన మహత్తర వాక్యమే! తెలుగు సాహిత్యంలో సామాన్యుడి కష్టనష్టాల గురించీ, పేదసాదల జీవితాలని ప్రతిబింబించే కవిత్వాన్ని రాసిన మొదటి కవిగా ఆయన ఆంధ్రులందరికీ చిరస్మరణీయుడు. తెలుగు సాహిత్యంలో ఆయన చేపట్టని ప్రక్రియ లేదు. కదిలేదీ, కదిలించేదీ, పెనునిద్దర వదిలించేదీ, పరిపూర్ణపు బతుకిచ్చేదీ, కావాలోయి నవకవనానికి', అని ఎలుగెత్తి అభ్యుదయ కవిత్వపు



నిజలక్షణాలన్నీ నిర్వచించాడు శ్రీ శ్రీ. కవిత్వాన్ని పాత పరిధులని దాటించి, కొత్త పరిధుల్లోకి దూకించాడు. గణబద్ధ ఛందస్సులకి స్వస్తి చెప్పి, అతి ప్రాచీనమయిన మాత్రాబద్ధ ఛందస్సులకి నూతన యవ్వనం ప్రసాదించాడుఅనువదించినా, అనుసరించినా తనవైన శైలీ, గొంతూ ద్వారా శ్రీశ్రీ మహాకవిగా పరిణతి చెందాడు. అందుకు పాశ్చాత్య ఆధునిక రచయితల ప్రభావం ఎంతో దోహదం చేసింది. కమ్యూనిజం, సోషలిజం, సమానత్వం, సమసమాజ నిర్మాణం వంటివి శ్రీశ్రీ గారి ప్రధాన కవితా వస్తువులు. తెలుగే మన జాతీయ భాష కావాలనేది తన అభిమతం అన్నారు. ఇది భాషా దురభిమానంతో అంటున్న మాటకాదని, తెలుగు భారతదేశం అంతకీ జాతీయభాష కాగల అర్హత గలదని జె. బి. యస్. హాల్డేన్ అన్నారని, సంస్కృత పదాలను జీర్ణించుకున్న కారణంచేత, అటు ఉత్తరాదివారికీ, ద్రావిడ భాషా కుటుంబంలో ఒకటి కావడంవల్ల ఇటు దక్షిణాది వారికీ, తెలుగు నేర్చుకోవడం చాలా సులభమని హాల్డేన్ పండితుని వాదనతో శ్రీ శ్రీ ఏకీభవిస్తున్నా నన్నారు.

# వృద్ధుల పట్ల అధికమవుతున్న అనాదరణ

బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పని సరిగా సంభవించే జీవన రేఖలు. 'ఎండుటాకును చూసి పచ్చుటాకు నవ్వింది' అని తెలుగులో ఒక సామెత. పండిపోయి చెట్టు నుంచి రాలే ఎండు టాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడే పచ్చుటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పచ్చుటాకును చూసి, రేపు నీకు కూడా నా గతే కదే.. అని పకపక మంటూ రాలి పోయిందట. మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తీ తుదిశ్వాస ఉన్నంత వరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు.

వృద్ధాప్యము లేదా ముసలి తనము మానవ జన్మలో చివరి దశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి, మనిషి శరీరము రోగనిరోధక శక్తిని క్రమక్రమంగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యంగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడి వయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ జీవితం కొనసాగితే వృద్ధుల బృందంలోకి అడుగు పెట్టే పరిస్థితి రాక తప్పదు. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమ దశను ముగిద్దామని దీర్ఘ సెలవులో ఉంటున్న జాతి నిర్మాతలే వృద్ధులు.

తన కుమారులకు, కుమార్తెలకు, మనుమళ్ళకు, ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే.

ఐక్య రాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి 10 మందిలో ఒకరు ఇప్పుడు 60 ఏళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050 నాటికి ప్రపంచం లోని ప్రతి అయిదు మందిలో ఒకరు 60 ఏళ్లు ఆ పైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకితం అయేందుకు గాను ప్రపంచం వ్యాప్తంగా కృషి జరుగుతున్నది. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను, కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాలు అమలుకు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశ కావడంతో- వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతివారూ తెలుసు కోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికి పైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటు లోకి రావడంతో ఆయుర్ధాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధిక మవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులు ఉన్న దేశంగా చైనా మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 60 ఏళ్లకు పైబడినవారు 16.7 కోట్ల మంది, 80 ఏళ్లకు పైబడిన వారు పది లక్షల మంది ఉన్నారు. 80 ఏళ్లకు పైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30 శాతం మంది 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. 2050 నాటికి 64 దేశాలు 30 శాతం వృద్ధులతో నిండి పోతాయట! అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్య సమితి చెబుతోంది. 2050 నాటికి మన దేశంలో వృద్ధుల జనాభా 30 కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమ పూర్వక పలకరింపు, ఆదరణ, అభిమానాలే తప్ప- ఆడంబరాలు, విలాసాలు కాదు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలే కాదు, ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సి ఉండాలి. 60 ఏళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవ సారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు.

పేద, మధ్యతరగతి కుటుంబాల వారే కాదు, సంపన్న కుటుంబాల లోనూ వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించి తమ పని పూర్తయిందను కుంటున్నారు. రేపు తమదీ ఇదే బతుకు అయ్యే అవకాశం ఉన్నదని వారు మరచి పోతున్నారు. సంతానం ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పిల్లలు కళ్లముందున్నప్పటికీ కొందరు వృద్ధులు అనాథలుగా మారుతున్నారు. ఆవేదనతో మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. సంపాదన అనే వ్యామోహంలో పడి కొందరు యువకులు తల్లిదండ్రుల ప్రేమను పోగొట్టు కుంటున్నారు. మరికొంత మంది బంధాలను దూరం చేసు కుంటున్నారు. జాతీయ స్థాయిలో వృద్ధుల స్థితిగతులపై 'హెల్పేజ్ ఇండియా' వెలువరించిన నివేదికలో అనేక ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. సొంత కుటుంబ సభ్యుల నుంచే నిరాదరణ ఎదురవు తోందంటూ 56 శాతం వృద్ధులు స్పందించారు. కుమారుల్లో 57 శాతం, కోడళ్లలో 38 శాతం పెద్దవారిని ఆదరించడం లేదట. తమ హక్కుల సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలపై వృద్ధుల్లో కొంతవరకు అవగాహన ఉన్నప్పటికీ, కుటుంబ గౌరవం మంట గలుస్తుందన్న భయంతో పోలీసులను ఆశ్రయించటం లేదన్నది 52 శాతం వృద్ధుల స్పందన. వృద్ధులపై వేధింపుల నిరోధానికి కేంద్రం ఒక చట్టం చేసింది. 'తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమ నిర్వహణ చట్టం'గా వ్యవహరించే దీని గురించి చాలామంది వృద్ధులకు తెలియదు.

గ్రామీణ వృద్ధుల్లో 45 శాతం మంది దీర్ఘకాల అనారోగ్యాలతో బాధ పడుతున్నారని జాతీయ నమూనా సర్వే తెలిపింది. ఇంట్లో ఎన్ని బాధలు పడుతున్నా నోరువిప్పని వృద్ధులు ఢిల్లీలో 92 శాతం వరకు ఉంటారని హెల్ప్ ఏజ్ ఇండియా అధ్యయనం తెలిపింది. నేటి ఆధునిక కాలంలో వృద్ధాశ్రమాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులు ప్రశాంతంగా కాలం గడపడానికి అవసరమైన చేయూత అందచేయడం కుటుంబ సభ్యులందరి కనీస బాధ్యత. వృద్ధాప్యంలో ఉన్నవారితో ప్రతిరోజూ కాసేపైనా గడపాలి. వారి అనుభవాల్ని తెలుసుకోవాలి. ఈరోజు మనం వృద్ధులకు ప్రేమను పంచితే- రేపు మన వృద్ధాప్యంలో మనం కూడా ప్రేమను పొంద గలుగుతాం అని యువత గుర్తించాలి. వృద్ధులను మన జాతి సంపదగా గుర్తించాలి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతున్నందున వయోధికులకు ఈ పరిస్థితి ఎదురవుతోంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పూర్వ వైభవం వచ్చినపుడే వృద్ధులకు గౌరవం పెరుగుతుంది. అన్నింటికన్నా కుటుంబ సభ్యుల ఆదరణే వారికి కొండంత అండ అన్న సంగతిని విస్మరించరాదు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన లింగారెడ్డి



కోరుట్ల జూన్ 14 (వుదయం ప్రతినిధి) ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు నూతన మంత్రివర్గంలో తెలంగాణ ప్రభుత్వం చోటు కల్పించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గ పరిధిలో గల మెట్పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో ఎస్సీ ఎస్టీ మైనారిటీ ట్రాంజెండర్ ట్రైబల్ మైనారిటీ వెల్ఫేర్ సీనియర్ సిటిజన్స్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి మిఠాయిల పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ లింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ నేత ఖమ్మం నాగరాజు సోమిడి శివ వెంకట్రావు పేట మున్నూరు కాపు సంఘ ప్రతినిధి వేషాల శేఖర్ రెడ్డి బండలింగాపూర్ సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ నోముల కృష్ణమూర్తి రిషిత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కుడికారపు ఈశ్వర్ రెడ్డి యుసుఫ్ నగర్ కాంగ్రెస్ నేత పులి భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పట్టణ యువ నాయకులు వెంకి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 16న సోమవారం మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోళ్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



మధిర జూన్ 14 (వుదయం ప్రతినిధి) ఈనెల 16 సోమవారం ఉదయం 9 గంటలకు మధిర మార్కెట్ యార్డు నందు మిర్చి కొనుగోళ్ళు కేంద్రాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో ప్రారంభించబడుతుంది.కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు.ఈ సంవత్సరం రబి ధాన్యాన్ని ప్రభుత్వం తరపున స్వయం సహాయక సంఘాల ద్వారా మూడు మండలాల్లో 1035 మంది రైతులవద్ద 51, 207క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేసి సుమారు 12 కోట్ల రూపాయలు రైతులు ఖాతాలో జమ చేయడమైనది. ఇదే సందర్భంలో రైతులు పండించిన సన్నధాన్యాన్ని కొనుగోలు చేసి 500 రూపాయల బోనస్ ని కూడా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగినది. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కృషితో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడమైనది. భవిష్యత్తులో మధిర మార్కెట్ ను అభివృద్ధి చేయడానికి స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ద్వారా వ్యవసాయక శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహాయ సహకారాలతో మధిర మార్కెట్ను మరింత అభివృద్ధి చేస్తూ రైతులకు సేవ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుడిగా బొల్లిపెల్లి రాజు, ఏకు రవికుమార్ ఏకగ్రీవ ఎన్నిక.



పరకాల జూన్ 14 (వుదయం ప్రతినిధి ): హనుమకొండ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులుగా పరకాల (ఆర్ సి) వుదయం దినపత్రిక రిపోర్టర్ బొల్లిపల్లి రాజు, ఏకు రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా 3వ మహాసభల్లో పరకాల పట్టణానికి చెందిన రిపోర్టర్లు రాజు రవి కుమారులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా విరు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

# పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేశంను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు




పెద్దపల్లి జిల్లా జూన్, 14 (వుదయం) ప్రతినిధి: ప్రధాన పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై మల్లేశంను జూన్ పద్నాలుగు ఉదయం రాఘవాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుమ్మరి తిరుమల్, కల్వల రామస్వామి లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జిగా ఉన్న దార మధు, మంథని బాలురు గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన సోల్లు రఘుపతి, కుమ్మరి సాగర్, బొంకూరి సాగర్, కల్వల అమన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాసేవలో ఉన్న అధికారులను సన్మానించడం స్ఫూర్తిదాయకమని, పోలీసు వ్యవస్థతో సామాజిక సంబంధాలు బలపడాలని పేర్కొన్నారు.

# శివాలయం వీధిలో సిసి రోడ్డు పనులకు భూమిపూజ



పెద్దపల్లి జిల్లా: జూన్ 14 (వుదయం) ప్రతినిధి:కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన శాసన సభ్యులు విజయ రమణారావు సూచనల మేరకు మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు గొపగోని సారయ్య గౌడ్ స్థానిక నాయకులతో కలిసి శివాలయం వీధిలో గొల్లవాడకి ఐదు లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న సిమెంటు కాంక్రీట్ రోడ్డు పనులకు భూమిపూజ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు రామిడి తిరుపతిరెడ్డి, సోన్నాయిటెంకం శివరామకృష్ణ (యువజన విభాగం), అల్లంల దేవేందర్ (గ్రామ శాఖ అధ్యక్షుడు), ఉపాధ్యక్షుడు సబ్బని రాజమల్లు, మాదాస్ సతీష్, బంగారి రమేష్, రామచంద్రారెడ్డి, పాల రాజేశం, తాండ్ర సురేష్, వంశీ, ఎనగంటి నవీన్, డైరెక్టర్ రామచందర్, గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రముఖులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎ శివాలయం వీధిలో రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న రోడ్డును త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేస్తామని, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

# మధిర కోర్టులో జాతీయ మెగా లోకాదాలత్ లో 529 కేసులు పరిష్కారం.



మధిర జూన్ 14 (వుదయం ప్రతినిధి) మధిర కోర్టులో సీనియర్ సివిల్ జడ్జ్ మరియు న్యాయ సేవా అధికార సంస్థ చైర్పర్సన్ ఎన్ ప్రశాంతి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో మధిర కోర్టు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల అధ్యక్షతన జరిగిన బెంచ్ లో కేసులు పరిష్కారం అయ్యాయి.మధిర ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో 289కేసులు పరిష్కారం కాగా 1,32,900జరివనా నా విధించారు.అదనపు జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో 240 కేసులు పరిష్కారం కాగా 3,86,800జరిమానా విధించారు .ఈ సందర్భంగా న్యాయమూర్తి ముద్దాయిలకు విధించిన జరిమానాల్లో నుండి కొంత మొత్తాన్ని బాధితులకు అందేలాగా ఏర్పాటు చేశారు. ఈవిషయములోభాదితులు,న్యాయవాదులు పోలీసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా మాట్లాడిన మధిర కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్ ప్రశాంతి మాట్లాడుతూ కక్షిదారులు క్షణికావేశంలో చేసినటువంటి నేరాలలో పునరాలోచన చేసి రాజీపడటం వల్ల ఇరుపక్షాలు న్యాయం పొందినట్టుఅవుతుందని, అనవసరపు పట్టింపులకు పోయి కేసులను జటిలం చేసుకోవద్దని ఉద్బోధించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల మాట్లాడుతూభాదితులు ,ముద్దాయిలు ఒక అవగాహనకి వచ్చి రాజీ పడినట్లయితే అది రాజమార్గం అవుతుందని,రాజీ పడడం అంటే ఓడిపోవడం కాదని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా క్రిమినల్ కేసులలో విధించే జరిమానాలో కొంత మొత్తాన్ని బాధితులకు అందజేసే విధంగా అవార్డులు తయారుచేసి బాధితులకు అందజేయడం కొత్త వరవడిని సృష్టించింది.దీని వల్ల బాధితులకు ఎంతో కొంత న్యాయం చేసినట్లు అవుతుందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అండ్ ప్రశాంతి గారి చేతుల మీద అవార్డులు కాపీలుఅందజేశారు.ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం అబ్రహాం,బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు,ఏపీపీజే భద్రయ్య, మధిర పట్టణ సిఐ రమేష్ ,ఎస్సై చంద్రశేఖర్,బ్యాంక్ అధికారులు పోలీస్ సిబ్బంది ,కోర్టు సిబ్బందితో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి గుడికి ప్రహరీ గోడను శ్రీనివాస్ రెడ్డి ప్రారంభం



రాయపర్తి జూన్ 14 (వుదయం ప్రతినిధి):మండలం కొండాపురంగ్రామంలో స్థానిక ముదిరాజ్ కులస్తుల వినతి మేరకు పెద్దమ్మ తల్లి గుడికి ప్రహరీ గోడ కట్టిస్తా అని హామీ ఇచ్చి ఎస్ ఆర్ఆర్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టి ఈ రోజు ప్రహరీ గోడనుఎస్ఆర్ఆర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫ్యాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, గజావెల్లి ప్రసాద్, చందు రామ్,మండల పార్టీ యూత్ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మను, జాటోత్ అనిల్, దికొండ సంతోష్, ప్రవీణ్, స్థానిక నాయకులు, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, ముదిరాజ్ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ నిర్మాణాలు...

-పట్టించుకోని నిజాంపేట్ కార్పొరేషన్ అధికారులు.



కుత్బుల్లాపూర్, జూన్ 14,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ లో నిబంధనలకు విరుద్ధంగా నివాస సముదాయలుగా వున్న అపార్ట్మెంట్ లలోని ఫ్లాట్ లను కొందరు కమర్షియల్ గా మారుస్తున్నా కార్పొరేషన్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానిక బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. తాజాగా ఇన్కయిస్ సర్కిల్ నుండి రాజీవ్ గృహకల్పకు వెళ్లే దారిలో 20 ఫ్లాట్లు వున్న అపార్ట్మెంట్ లో ఒక ఫ్లాట్ యజమాని మిగతా ఫ్లాట్ యజమానుల అభ్యంతరాలను కాదని మున్సిపల్ నిబంధనలను అతిక్రమిస్తూ కమర్షియల్ నిర్మాణాన్ని చేపడుతున్నాడని దీని వలన రోడ్డు పైన పార్కింగ్, ఇతర అనేక సమస్యలు తలెత్తుతాయని కార్పొరేషన్ అధికారులకు, నేరుగా కమీషనర్ కు పిర్యాదు చేసిన అధికారులు చర్యలు తీసుకోకపోవటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెసిడెన్షియల్ నిర్మాణలను కమర్షియల్ గా మారుస్తున్నవారిపై చర్యలు తీసుకువాలని, వెంటనే ఇటువంటి నిర్మాణాలను ఆపాలని డిమాండ్ చేసారు. ఈ సమస్య పై స్థానిక బీజేపీ నాయకులు అపార్ట్మెంట్ వాసులకు మద్దతు తెలిపారు.

# పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-ప్రజా ప్రభుత్వంలోనే నూతన రేషన్ కార్డుల మంజూరు

-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

-ఇళ్ల నిర్మాణాలకు మహిళా సంఘాల ద్వారా రుణాలు

-ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్





ధర్మపురి జూన్ 14( వుదయం విలేకరి ) పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తామని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మపురి పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ధర్మపురి మండల, పట్టణ వ్యాప్తంగా 699 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలసి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో నిరుపేదలను మోసం చేసిందని, ఒక్క రేషన్ కార్డు ఇవ్వని చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడుతుందని, ఇప్పటికే ప్రతి మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించగా విజయవంతంగా సాగుతుందని, నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్ల నిర్మాణాలను వేగవంతం చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్యపడవద్దని, విడతల వారీగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతలతో ఇల్ల నిర్మాణాలు ప్రారంభించి విడుదలవారీగా 5 లక్షల లబ్ధిదారుల అకౌంట్లో నిరుపేదలకు ఇల్ల నిర్మాణానికి మహిళా సంఘాల ద్వారా రుణం మంజూరు చేస్తామని అన్నారు. కార్యక్రమ అనంతరం ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన జక్కు రమేష్, మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనరసింహ కాలనీలో శ్యామల కుమార్ కు చెందిన ఇల్ల నిర్మాణాలకు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ముగ్గు పోసి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డీవో మధుసూదన్, హౌసింగ్ పిడి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, తాహసిల్దార్ సుమన్ , ఎంపిడివో రవీందర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, దేవస్థాన చైర్మన్ జక్కు రవీందర్,వైస్ చైర్మన్ సంఘ నర్సింహులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘనబట్ల దినేష్ , వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, చీపురుశెట్టి రాజేష్, ఎండి రఫియోద్దీన్, కుంట సుధాకర్, రాందేవ్ మొగిలి, జె సుముఖ్ మరియు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెద్దపల్లి ఏసిపి గజ్జికృష్ణ



పెద్దపల్లి జిల్లా: జూన్, 14 (వుదయం) ప్రతినిధి: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బెస్ట్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు రక్తదాతలను ప్రోత్సహించడం, ఆయన గతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సిఫారసు మేరకు రాజ్ భవన్ వర్గాలు ఏసీపీ గజ్జి కృష్ణ సేవలను గుర్తించి, బెస్ట్ మోటివేటర్ అవార్డుకు ఎంపిక చేశారు.

ప్రజలకు విశేష సేవలు అందించిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ శనివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణకు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలి

జయశంకర్ భూపాలపల్లి జూన్ 14(వుదయం ప్రతినిధి) రైతులు 2025 వర్షా కాలానికి సంబంధించి నూతనంగా పట్టా పాస్ బుక్కులు పొందిన రైతులు భరోసా పథకంలో ఈనెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని మహాదేవపూర్ పలిమెల మండలాల వ్యవసాయ శాఖ అధికారి సుప్రజ్యోతి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకునే రైతులు పట్టాదారు పాస్బుక్, బ్యాంక్ అకౌంట్ వివరాలను రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. నూతనంగా దరఖాస్తు చేసుకునే రైతులు వ్యవసాయ శాఖ సూచించిన దరఖాస్తు ఫారం పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను మహాదేవపూర్ మండలానికి సంబంధించిన రైతులు మహాదేవపూర్ సూరారం కాళేశ్వరం క్లస్టర్ వ్యవసాయ అధికారులకు అందజేయాలని అలాగే పలిమెల మండలానికి సంబంధించిన రైతులు సర్వాయిపేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలని తెలిపారు.

# హాథిరామ్ బాలాజీ మఠంలో మాకు అవకాశం కల్పించండి

**ఎమ్మెల్సీ కల్వకుంట కవితకు స్పందించిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్**



హుస్నాబాద్ జూన్ 14(వుదయం ప్రతినిధి): తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి కొండపై ఉన్న హాథిరామ్ బావాజీ మఠంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన బంజారా పీఠాధిపతులకు మాత్రమే పూజలు చేసే అవకాశం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు కోరారు. శనివారం బంజారాహిల్స్ లోని తన నివాసంలో పలువురు బంజారా పీఠాధిపతులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సమావేశమయ్యారు. తిరుమలలోని హాథిరామ్ బావాజీ మఠంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన బంజారా పీఠిధిపతులకు కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన పీఠాధిపతులకు అవకాశం ఇచ్చారని తెలిపారు. తమకు అవకాశం ఇచ్చేలా టీటీడీ చైర్మన్, పాలకవర్గంపై ఒత్తిడి తేవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో ఫోన్ లో మాట్లాడారు. శ్రీ హాథిరామ్ బావాజీ మఠంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన బంజారా పీఠాధిపతులు మాత్రమే పూజలు చేసేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ పాలక మండలి సమావేశంలో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో ఎల్ రూప్ సింగ్ సింగర్ ఎస్పీ నాయక్ బంజారా పిఠాధిపతులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ధరూరులో రక్తదాన శిబిరం

గద్వాల జూన్ 14 (వుదయం ప్రతినిధి) ప్రపంచ "రక్తదాత దినోత్సవం" సందర్భంగా శనివారం ధరూర్ మండలంలోని రైతు వేదిక నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రక్తాన్ని ఏ వ్యక్తికి ఇవ్వడం కుదురుతుందో తెలుసుకోవాలని తెలిపారు. అలానే ఎందుకు ఇవ్వాలి, అసలు ఈ రక్తనమూనాలను ఎలా గుర్తిస్తారని, సాధారణంగా సగటు మనిషి రక్తాన్ని ఏ, బి, ఏ బి, ఓ గ్రూపులుగా విభజించారు. ఎర్రరక్త కణాలపై ఉండే యాంటిజన్ల ఆధారంగా ఈ గ్రూపులను నిర్ణయిస్తారు. ఏ-యాంటిజన్ ఉంటే ఏ గ్రూపు, బి-యాంటిజన్ ఉంటే బి గ్రూపు, రెండూ ఉంటే ఏ బి గ్రూపు, అవేవీ లేకపోతే ఓ గ్రూపుగా పరిగణిస్తారని తెలిపారు. డాక్టర్ వినీమా మాట్లాడుతూ ఎర్రరక్త కణాలపై ఆర్ హెచ్ ప్యాక్టర్ ఉంటే పాజిటివ్‌గా, లేకపోతే నెగిటివ్‌గా భావిస్తారు. ఎర్రరక్త కణాలపై యాంటిజన్‌తో పాటు ఆర్ హెచ్ ఫ్యాక్టర్ కూడా ఉంటే అది పాజిటివ్, లేకపోతే అది నెగిటివ్ అంటారు. వరల్డ్ పాపులేషన్ రివ్యూ వెబ్ సైట్ అందించిన వివరాల ప్రకారం, మన దేశంలో ఏ పాజిటివ్ బ్లడ్ 21.8%, ఏ నెగిటివ్ బ్లడ్ 1.36%, బి పాజిటివ్ బ్లడ్ 32.1%, బి నెగిటివ్ బ్లడ్ 2% ఏ బి పాజిటివ్ బ్లడ్ 7.7%, ఏ బి నెగిటివ్ బ్లడ్ 0.48%, ఓ పాజిటివ్ 32.53%, ఓ నెగిటివ్ బ్లడ్ 2% మందిలో ఉంది. ఏ బి పాజిటివ్, ఏ బి నెగిటివ్, ఓ నెగిటివ్ బ్లడ్ గ్రూపులతో పాటు మరో రెండు అత్యంత అరుదైన గ్రూపులు కూడా ఉన్నాయి. వాటిలో ఒకటి బాంబే బ్లడ్ గ్రూపు కాగా, రెండోది గోల్డెన్ బ్లడ్ గ్రూపు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎన్సీడీ సమన్వయ కార్యకర్త శ్యాంసుందర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, బ్లడ్ సెంటర్ సిబ్బంది, పిఆర్ఓ రాకేష్, లాప్ టెక్ మిషన్ వెంకటేశ్వర రెడ్డి, ఇతర సిబ్బంది, ధరూర్ ఆర్గనైజర్ శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ మండల సెక్రటరీ ఎండి నౌషత్, ఎండి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# జులై 19,20న జరిగే సీపీఐ జిల్లా 23వ మహాసభలను

## జయప్రదం చేయండి: భాగం హేమంతురావు



మధిర జూన్ 14 (వుదయం ప్రతినిధి): భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఖమ్మం జిల్లా 23 వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతు రావు పిలుపునిచ్చారు.జులై 19-20 తేదీల్లో ఖమ్మం జిల్లా మధిరలో ఈ సభలు జరగనున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభల సందర్భంగా శనివారం మధిర రిక్రియేషన్ క్లబ్ లో సిపిఐ ఆహ్వాన సంఘం సమావేశం పార్టీ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి హేమంతురావు ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,సిపిఐ ఖమ్మం జిల్లా మహాసభలకు జాతీయ,రాష్ట్ర నేతలు,అన్ని జిల్లాల నుంచి దాదాపు 600 మంది పార్టీ ప్రతినిధులు హాజరవుతారని అన్నారు.ప్రజాసమస్యలపై,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై,రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కులపై చర్చించి, తీర్మానాల రూపంలో భవిష్యత్ పోరాటాలకు మహాసభ వేదిక కానుందని చెప్పారు. కమ్యూనిస్టు కార్యకర్తలందరూ ప్రజల వద్దకు వెళ్లి కరపత్రాలు పంచి మహాసభల విజయవంతానికి హార్థిక,ఆర్థిక సహాయ సహకారాలు తీసుకుని వారిని భాగస్వామ్యులను చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను హతమారుస్తోందని విమర్శించారు. తక్షణమే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, డిమాండ్ చేస్తోందన్నారు.

# ఏబివిపి కన్వీనర్ ఆదిత్య పై నక్సలైట్లు హత్య

## ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



అలంపూర్ జూన్ 14 (వుదయం ప్రతినిధి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఐజ నగర శాఖ ఆద్వర్యంలో సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య పై జరిగిన హత్యయత్నంకు నిరసనగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ వెంకటేష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో నక్సలైట్లు ఆయుధాలు వీడి జన ప్రవంతిలో కలవాలని తెలిపి, రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి మద్దతు తెలపాలని మాట్లాడినందుకు రక్తం మరిగిన కమ్యూనిస్టులు అతనిపై పదునైన ఆయుధాలతో హత్యకు ప్రయత్నించడం దారుణమని మాట్లాడారు. ఏబీవీపీ అనే నాలుగు అక్షరాల సిద్ధాంతం కోసం నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల, నిరుద్యోగుల సమస్యల పట్ల, సామాజిక సమస్యల పట్ల, పోరాడే విద్యార్థి పరిషత్ కార్యకర్తల పైన ఇలా దాడి చేయడం సరికాదని మాట్లాడారు. ఇప్పటికైనా మేల్కొని సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య పైన హత్యకు పాల్పడిన నక్సలైట్లను వెంటనే పట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. లేని యెడల విద్యార్థులు ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లోకేష్, నగర ఉపాధ్యక్షులు నరేష్, శ్రీహరి, వీరశేఖర్, రాఘవేంద్ర, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చిలుకూరులో నిడమానూరు వంశీ

## ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



మధిర జూన్ 14 (వుదయం ప్రతినిధి) మధిర మండలం చిలుకూరు లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిడమామనూరి వంశీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో చిలుకూరు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంచుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించి నవ యువ నాయకుడు నిడమానూరు వంశీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు కుటుంబాలు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు కు ఆకర్షితులై ఇతర పార్టీలు నుండి చిలుకూరు గ్రామంలో భారీ చేరికలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అంటే పేదలకు కావలసిన సన్న బియ్యం ఉచిత కరెంటు ఉచిత బస్సు ప్రయాణం, అలాగే ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లు రైతులు బాధలు చూసి ఆనాడు బ్యాంకులో తీసుకున్న రుణం కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల కష్టాలను చూసి ఏదైతే ఎలక్షన్స్ ముందు ఇచ్చిన హామీని రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని చెప్పి ప్రభుత్వం ఏర్పాటు చేయగానే చేసి చూపించి రైతు రుణమాఫీ చేసింది ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరా మని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురం శెట్టి కిషోర్, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి కుమార్, చిలుకూరు గ్రామ మాజీ సర్పంచ్ నిడమామనురీ సంధ్య, చిలుకూరి గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ, ఖమ్మంపాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్వ వెంకయ్య బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, ఆవుల కిరణ్, ఖమ్మంపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాసరావు, అంగడాల భాస్కరరావు, జవ్వాది రాకేష్, పలిశెట్టి రాజా, బంక మధుబాబు కార్యక్రమంలో పాల్గొన్నారు

# శ్రీనుబాబుకు శుభాకాంక్షలు

## తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 14(వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియామకం అయినా సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లో దుద్దిల్ల శ్రీను బాబుకు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు కార్యక్రమంలో మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కూ0 అశోక్ , ఓబీసీ మండల అధ్యక్షులు పోలు మొండయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మెంగాని అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజు,మాజీ ఉపసర్పంచ్ మోతె సాంబయ్య లు ఉన్నారు

# అయిజలో సోమవారం

## భూభారతి రెవెన్యూ సదస్సు

### తహశీల్దార్ ఎన్. జ్యోతి



అలంపూర్ జూన్ 14 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ లోని రైతు వేదికలో ఈనెల 16న భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ జ్యోతి శనివారం తెలిపారు. ప్రభుత్వం భూ సంబంధ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకు వచ్చిందన్నారు. మండల కేంద్రం రైతులు భూ సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకొని పరిష్కరించుకోవాలన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 వరకు సదస్సు ఉంటుందన్నారు. ఈనెల 16తో రెవెన్యూ సదస్సులు ముగుస్తాయని తెలిపారు.

# టిడబ్ల్యూజేఎఫ్ పరకాల

## నియోజకవర్గం నూతన కమిటి ఎన్నిక.



పరకాల జూన్ 14 (వుదయం ప్రతినిది): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) పరకాల డివిజన్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ మేరకు శనివారం నూతన కమిటీని జిల్లా అద్యక్ష, కార్యదర్శులు టివి రాజు,అంతడుపుల శ్రీనివాస్ లు ప్రకటించారు. టిడబ్ల్యుజేఎఫ్ డివిజన్ అద్యక్షులుగా కోగిల చంద్రమౌళి ఉపాద్యక్షులుగా చెరుపెల్లి సత్యం చిట్టిరెడ్డి అజయ్ రెడ్డి,కార్యదర్శిగా కొల్లూరి ప్రేమ్ చంద్,కోశాధికారి గా సిలువేరు రాజు సహాయ కార్యదర్శులు నాగెల్లి సంతోష్ ,గీరబోయిన రాజు కార్యవర్గ సభ్యులుగా,దొమ్మటి అంబేద్కర్,ముక్కెర చిరంజీవి, చుక్క సతీష్,గొట్టె రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అద్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

# అధికారులకు, పార్టీ

## నేతలకు మా గోడుపట్టదా.



బూర్గుంపాడు మండల వ్యాప్తంగా,ఎక్కడ చుసిన ప్రధాన రహదారులు గుంతల మాయంగా మారాయి. దీనితో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారుమరోవైపు వాహనదారులు ఆ గుంతలను తప్పించబోయి ప్రమాదలకు గురవతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు ప్రమాదం లో పొంచి ఉన్న అటు ఆర్ అండ్ బి అధికారులు కానీ, ఇటు రాజకీయ నాయకులు కానీ ఏమాత్రం రహదారులు మరమత్తు విషయంలో జోక్యం చేసుకోకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరల శ్రీరామ నవమి కళ్యాణ మహెూత్సవాలు వస్తే తప్ప అధికారులకు బూర్గుంపాడు, నాగినేని ప్రోలు, సారపాక ప్రాంతాలలో ఉన్న రహదారులు గుంతలు కనపడవని, అప్పటి వరకు మా పరిస్థితి ఇంతే అని తమ గోడు వెళ్ళబుచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు రాజకీయ నాయకులు గుర్తించి గుంతలను మరమ్మతులు చేయాలని వాహనాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# ఎంపీపీఎస్ దెందుకూరు హెచ్ డబ్ల్యు నందు

## ఘనంగా సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం



మధిర జూన్ 14 (వుదయం ప్రతినిధి) నూతన విద్యాసంవత్సరం ప్రారంభ రోజులు పురస్కరించుకుని బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సామూహిక అక్షరభ్యాసం నిర్వహించాలని విద్యాశాఖ పిలుపునివ్వడంతో మధిర మండలం దెందుకూరుప్రాథమిక పాఠశాలఎస్సీ కాలనీ నందు పాఠశాలలో 1వ తరగతిలో చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం చేపట్టినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి,శ్యామలరావు పేర్కొన్నారు. పాఠశాలలో 65 మంది విద్యార్థులు చదువుతున్నారని ఈ సంవత్సరం కూడా బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి విద్యార్థులు తల్లిదండ్రులు కలిసి మా పాఠశాలకు విద్యార్థులను పంపించాలని కోరామని, ఈ సంవత్సరం కూడా విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు జి సునీత,బి నాగరాజు, షేక్ మహమ్మద్, అంగన్వాడి టీచర్ లు పగిడిపల్లి సావిత్రి, కృపమ్మ, అంగన్వాడి ఆయా జ్యోతి స్వావి%శీ%జర్ ప్రమిల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో

## దళారీల చేతివాటం.

### బీ.ఎస్.పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్



జూన్ 14 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరుతో అధికార పార్టీ నాయకులను అందాలమెక్కిస్తూ వారు చెప్పిన వారికే ఇండ్లను మంజూరు చేస్తూ గ్రామంలో లేని వారికి స్థిరమైన గృహాలు ఉన్నవారికి కూడా ఇండ్లను మంజూరు చేస్తున్నారని అధికార యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తూ నిజమైన నిరుపేదలను ఇందిరమ్మ ఇండ్లకు అర్హులుగా గుర్తించకుండా చేస్తున్న అధికార పార్టీ నాయకులు వారితో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేని ఎడల పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవోలు కలెక్టరేట్ ముందు ఇందిరమ్మ ఇండ్లకు అర్హులయ్యే పేదలతో ధర్నా రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మురారి సదానందం నియోజకవర్గ అధ్యక్షులు కొయ్యడ దామోదర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడెపాక విజయ మండల తదితర నాయకులు పాల్గొన్నారు .

# పేద ప్రజలకు ఉపయోగపడే

## విధంగా రక్తదాన కార్యక్రమం



జయశంకర్ భూపాలపల్లి జూన్ 14(వుదయం ప్రతినిధి) పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఐటి మాస్టర్ శంకర్ జర్నలిస్ట్ క్యాతం సతీష్ కుమార్, శ్యామ్ లు తెలిపారు శనివారం ప్రపంచ రక్త దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐటి మాస్టర్ యజమాన్యం మరియు తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటి ఆద్వర్యంలో ఐటి మాస్టర్ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తం దానం చేశారని తెలిపారు. 2008 వ సంవత్సరం నుండి ప్రతీ సంవత్సరం ఐటి మాస్టర్ యజమాన్యం రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేస్తూ, ఎంజీఎం లో చికిత్స పోందుతున్న నిరుపేదలకు ప్రజలకు చికిత్స నిమిత్తం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుందని తెలుసుకోని, ఇంత మంచి కార్యక్రమంలో పాలు పంచుకోవాలని ఉద్దేశంతోనే జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్ట్ లు భాగస్వామ్యులం కావడం కోసం నేడు జర్నలిస్టు లందరం వారితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల నుండి జర్నలిస్టులతో పాటు ప్రజాసంఘాలు, స్టూడెంట్స్, సింగరేణి కార్మికులు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా 280 యూనిట్ల రక్తాని ఇవ్వడం జరిగిందని, వీటిని ఎంజీఎం లో చికిత్స పోందుతున్న పేద ప్రజల కోసం పంపించడం జరిగిందన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల సర్వమత ప్రార్థనలు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 14(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం - టఫ్ మహాదేవపూర్ మండల అధ్యక్షులు నట్ల సత్యనారాయణ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆయూబోద్దీన్ సమన్వయంతో స్థానిక జామా మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు వారు శనివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామని మాట ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని కోరుతూ సర్వ మత ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు ఉద్యమకారులను గురించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని,ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,రెండు గుంటల ఇంటి స్థలంతో పాటు,సమరయోధుల పించన్ కల్పించి ఉద్యమకారుల కుటుంభాలను ఆదుకోవాలని కోరారు. ఉపాధి,ఉద్యోగ అవకాశాల్లోనూ ఉద్యమకారులకు కోటా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, నాయకులు ఎండీ అక్రమోద్దీన్, ఇర్షాద్,గయాస్, బషీర్ ఖాన్, రఫీ,వామన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

### చల్లా ధర్మారెడ్డి..మాజీ ఎమ్మెల్యే.



పరకాల జూన్ 14 (వుదయం ప్రతినిధి )ఆత్మకూరు మండలం చౌల్లపల్లి గ్రామంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన రాచర్ల రవి,ఆవుల సాంబయ్య(ఒగ్గోనిపల్లి) కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించాలి

## ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పార్టీ కో ఇంచార్జ్ పి విశ్వనాథ్





నారాయణపేట టౌన్ జూన్ 13(వుదయం ప్రతినిధి) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరు కష్టపడి కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ముఖ్యనాయకులు కృషి చేయాలని ఏఐసీసీ సెక్రటరీ,తెలంగాణ రాష్ట్ర పార్టీ కో.ఇంచార్జీ మాజీ పార్లమెంట్ సభ్యులు పి.విశ్వనాథన్ పిలుపునిచ్చారు.శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో జిల్లా అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశనికి ముఖ్యఅథితి గా ఏఐసీసీ సెక్రటరీ, రాష్ట్ర ఇంచార్జి పి. విశ్వనాథన్ హాజరయ్యారు.సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రం పై ప్రత్యేక దృష్టిసారించారన్నారు.రాహుల్ గాంధీ సూచన మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేదిశగా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.అందులో భాగంగానే నేడు నేను ఆకస్మిక జిల్లా సమావేశంలో పాల్గొనటం జరిగిందని తెలిపారు.ఈనెల 25 తేదీలోపు అన్ని మండల, బ్లాక్, గ్రామ అధ్యక్షుల నియమాకాలను పూర్తి చేయాలని పరిశీలకులకు సూచించారు.పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ పదవులు,నామినేటెడ్ పోస్టులలో తప్పకుండా అవకాశం ఇస్తామన్నారు.పార్టీ అభ్యర్థులు ఓడిపోతే డిసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు,పార్టీ ఇంచార్జీలదే భాద్యతన్నారు.కావున వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను అందరు కూడా ఛాలెంజ్ గా తీసుకొని పని చేయాలని కోరారు.జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమంను అన్ని మండలాల్లో త్వరగా పూర్తి చేయాలని కోరారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా వారితో విడి విడిగా సమావేశం అయ్యారు.పార్టీలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా పార్టీ పదవులు,నామినేటెడ్ పదవుల కోసం ఆశవహునుల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి నుండి వచ్చిన జిల్లా పరిశీలకులు వేణు గౌడ్, సంధ్యారెడ్డి, ధారసింగ్ నాయక్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల. విజయ్ కుమార్,పేట ఏఎంసి చైర్మన్ శివారెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు,పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా ఉపాధ్యక్షులు జి. శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ బండి. వేణుగోపాల్, సుధాకర్,మనోహర్ గౌడ్,సరాఫ్ నాగరాజు,సుజేంద్ర శెట్టి వివిధ మండలాల అధ్యక్షులు నరహరి,రఘువర్ధన్ రెడ్డి, నర్సింహా,వీరన్న,విగ్నేశ్వర్ రెడ్డి, గణేష్,శ్రీనివాస్ రెడ్డి లతో పాటు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ నిర్మాణమే ధ్యేయంగా ముందుకు సాగుదాం.

**-11 ఏళ్లలో మహిళల ఆకాంక్షలకు రెక్కలు తొడిగిన మోదీ.**
**-అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటే కార్యక్రమన్ని ప్రారంభించిన బిజెపి నాయకులు.**



పరకాల జూన్ 14 (వుదయం ప్రతినిధి ): పరకాల నియోజకవర్గం 15వ డివిజన్ అధ్యక్షులు లాదెళ్ల ప ప్రభాకర్ అధ్యక్షతన శనివారం రోజున స్వతంత్ర భారత అవనిలో గత 11 సంవత్సరాల సుపరిపాలన పై గొర్రె కుంట గ్రామం ప్రభుత్వ పాఠశాలలో అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని డివిజన్ మండల నాయకులతో కలిసి ప్రారంభించిన బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల ప్రియ మహేందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతు దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పథకాలు, సాధించిన ఆరి?క ప్రగతి ఫలాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామగ్రామాన మోదీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేప్పాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వారీ కుటుంబ సభ్యుల సంఖ్య ప్రకారం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలన్నారు.140 కోట్ల మంది భారతీయుల ఆశీస్సులతో, అందరి భాగస్వామ్యంతో మన దేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచిందని, 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్' అనే సూత్రాలతో నడుస్తున్న ఎన్ డి ఏ ప్రభుత్వం వేగంతో పాటు సున్నితత్వంతో మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభివృద్ధి వరకు, ప్రజలకు సంబంధించిన అందరినీ కలుపుకొని పోయేతత్వంతో సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు."మా సమష్టి విజయానికి మేం గర్విస్తున్నాము. అదే సమయంలో, వికసిత్ భారత్ ను నిర్మించడానికి ఆశ, విశ్వాసం, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. "దేశంలోని పలు రంగాలలో తీసుకువచ్చిన మార్పుల వివరాలను వెల్లడిస్తూ, అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు, 'వికాస్‌వాద్'ను ప్రధాన స్రవంతిలోకి మోదీ తీసుకువచ్చారని, ఇది రాజకీయ చర్చ, 2014లో భారత ప్రధానిగా నరేంద్ర మోడీ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, 'దేశం ఫస్ట్' తన ప్రతి విధానానికి మార్గదర్శకంగా ఉందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశంలోని 81 కోట్ల మందికి పైగా ప్రజలు ఉచితంగా ఆహార ధాన్యాలు (రేషన్ బియ్యం) పొందుతున్నారు. 15 కోట్ల ఇళ్లకు పైగా నల్లా నీటి కనెక్షన్లు వచ్చాయి. అర్హులైన నిరుపేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించాం. దేశవ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించాం. 68 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు ఇచ్చాం. స్టార్టప్స్, చిన్న వ్యవస్థాపక సంస్థలకు ఏకంగా 52.5 కోట్ల రుణాలు ఇవ్వడంతో పాటు కరోనా సమయంలో 20 కోట్ల మంది మహిళలకు పలు పథకాల ద్వారా నగదు సహాయం అందించమని తెలిపారు.బిజెపి రాష్ట్ర నాయకులు కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. రాజకీయంగా మహిళలు ఎదగాలని చట్టసభలో వారి భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంలో బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం పొందించిందని ఇది మహిళలందరు గర్వించదగిన విషయమని అన్నారు. దేశంలోనే అత్యున్నతమైన పదవిని మహిళకు కట్టబెట్టిన ఘనత బీజేపీదేనని వివరించారు. ప్రధాని మోదీ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలనే ఉద్దేశంలో ముద్రలోన్లు, ఉజ్వల గ్యాస్ పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రవేశపెట్టారన్నారు. ముస్లిం మహిళలకు త్రిపుల్ తలాక్ రద్దు చేసి వారి సంక్షేమం కోసం కృషి చేశారని వివరించారు. మహిళలకు అండగా ఉండే పార్టీ బీజేపీనేనని వివరించారు. మహిళలు అన్నింటా ముందుండాలనే లక్ష్యంతో మోడీ సర్కార్ నారీ శక్తి వందన్ ను తీసుకొచ్చిందన్నారు. రాజకీయం, విద్యా, ఉద్యోగం ఇలా అన్నింటిలో మహిళలు చరిత్ర సృష్టించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. నారీ శక్తి వందన్ చట్టం విధాన, చట్టాల రూపకల్పనలో మహిళల భాగస్వామ్యానికి ప్రధాన అవరోధాన్ని తొలగిస్తుందని, సమ్మిళిత పాలన యొక్క కొత్త శకాన్ని తెరపైకి తెస్తుందని చెప్పారు. బీజేపీ మాతృశక్తి ఆశీర్వదం కలిగి ఉందన్నారు. శక్తి వందన్ అభియాన్ కింద అభివృద్ధి చెందిన భారతదేశం అనే సంకల్పంతో దేశవ్యాప్తంగా 10 కోట్ల మందికి పైగా మహిళలను అనుసంధానం చేయాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కోటి స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలను సంప్రదించి 10 కోట్ల మందికి పైగా మహిళలకు ఉపాధి లభించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారు 15 డివిజన్ అధ్యక్షులు లాదల్ల ప్రభాకర్ రాజేష్ గౌడ్ గుండవేన రంజిత్ పిల్లల రవీందర్ జెల్ల నాగరాజ్ లాదెళ్ల సంధ్య కొట్టే భవాని గుండవైన అనూష రాములు కొట్టే ప్రశాంత్ కోట లాదెళ్ల సామ్ ఐలయ్య కటుకూరి మల్లేశం మంద కోనేల్ జిల్లా కార్యదర్శి కూతురు రాజు జిల్లా కౌన్సిల్ నెంబర్ బిల్లా రమేష్ రాధారపు శివకుమార్ ఆడేపు రమేష్ గీసుకొండ మండల్ అధ్యక్షులు చుక్కం శ్రీనివాస్ 17వ డివిజన్ అధ్యక్షులు భోజం విజయ్ కుమార్ దామర మండలం అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ గుల్లపల్లి గిరిధర్ డివిజన్ మండల్ ప్రధాన కార్యదర్శిలు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బ్యాట్మెంటన్ ఛాంపియన్ షిప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల జూన్ 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలను శనివారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని నేటి సమాజంలో విద్యతో పాటు క్రీడలు చాలా ముఖ్యమన్నారు జగిత్యాల క్లబ్ ఇండోర్ స్టేడియం నిర్మాణంలో కొంత సహకారం అందించడం జరిగిందని జగిత్యాల జిల్లా కేంద్రంలో బ్యాడ్మింటన్ స్టేడియం అభివృద్ధికి రాష్ట్ర బ్యాడ్మింటన్ అధ్యక్షులు మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు క్రీడాకారులు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు పెద్ద పీట వేస్తుందని స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులకు రాష్ట్రం అండగా ఉంటుందన్నారు అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు రాణించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు జగిత్యాల నియోజకవర్గ పరిధిలో క్రీడాకారులకు క్రీడా మైదానాలు సౌకర్యాలకు తన వంతుగా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రాంగోపాల్ రెడ్డి అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ కార్యదర్శి రామ్మోహన్ రావు జాయింట్ సెక్రటరీ రమణ కేడీసీసీ జిల్లా మెంబర్ రామచందర్ రావు నాయకులు ముస్కు నారాయణ రెడ్డి కుసరి అనిల్ సత్యం నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం కిషోర్ నవీన్ విజయ్ బుమన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ చేట్పల్లి సుధాకర్ తోట మల్లికార్జున్ కూతురు రాజేష్ కూతురు శేఖర్ దుమాల రాజ్ కుమార్ ఎల్ జీ రమేష్ ములసపు మహేష్ రంగు మహేష్ చిట్ల మనోహర్ జంగిలి శశి సంకే మహేష్ వంశీ బాబు ఆరిఫ్ ప్రవీణ్ రావు గంగాధర్ వెంకన్న క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# స్థానికంలో లబ్ధి పొందేందుకే ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
## నిస్వార్థంగా సేవలందిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

వెల్దండ జూన్ 14( వు దయం ప్రతినిధి) రాబోయే స్థానిక ఎన్నికలలో లబ్ధి పొందేందుకే అధికార పార్టీ అభివృద్ధిపై ఎమ్మెల్యే పై ఇతర పార్టీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ పేర్కొన్నారు శనివారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోతే పెల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవకు ఇందిరమ్మ ఇళ్ల కోసం గొడవ పడుతున్నారని ఎమ్మెల్యే ఫోటో పెట్టి వీడియోలు తీసి కొందరు సోషల్ మీడియాలో సత్య ప్రచారాలు చేస్తున్నారని వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వెల్దండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు నిస్వార్ధంగా అనునిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో నిజమైన అర్హులకే అందాలనే ఉద్దేశంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని ఖబర్దార్ అని వారు హెచ్చరించారు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, మైనార్టీ నాయకులు అలీ, సత్యనారాయణ, తో పాటు పలువురు నాయకులు ఉన్నారు

# బాధిత కుటుంబాలకు అండగా ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి జూన్ 14 (వుదయం ప్రతినిధి )మండలం ఊకల్, కొండాపురం, సోమవారం, ఏకే తండా, పేర్కవేడు , రాయపర్తి, కాట్రపల్లి, శివరాంపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో వారి 15 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబనికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పాక్స్ చైర్మన్ కుందుర్ రామచంద్రారెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల నాయకులు తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, గజావెల్లి ప్రసాద్, చందు రామ్,మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మను, జాటోత్ అనిల్, దికొండ సంతోష్, ప్రవీణ్ మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, చిన్నాల రాజబాబు, భాష బోయిన సుధాకర్, దొమ్మటి సుభాష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# నేతన్న భరోసా వెంటనే అమలు చెయ్యాలి అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి అందించాలి

## గుండు వెంకటనర్సు

చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జూన్ 14 (వుదయం ప్రతినిధి) మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో గుండు వెంకటనర్సు మాట్లాడుతూ. దేశంలో వ్యవసాయం తరువాత అత్యంత ప్రాదాన్యత కలిగిన చేనేత పరిశ్రమ, పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్వీర్యం అవుతుందని విమర్శించ్చారు. చేనేత కార్మికులు నేసిన బట్టల నైపుణ్యాన్ని, ప్రతిభను దేశ, విదేశీయులు కొనియాడుతున్నా, వారి జీవన స్థితిగతులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేసి, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కార్మికులకు పనికల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేసి, అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలడుగు చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్, కార్మిక సంఘం జిల్లా నాయకులు చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సత్యనారాయణ, జెల్ల వజ్రమ్మ, తదితరులు పాల్గొన్నారు..





# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాణదాత కటుకం గణేష్ కు సన్మానం.

మెట్ పల్లి జూన్ 14 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణం అమ్మ చారిటెబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త రక్తదాన సంధానకర్త ప్రాణదాత కటుకం గణేష్ ను ఆత్మీయంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్ పల్లి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ విచ్చేసి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి రక్తం అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్నికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు ఒకప్పుడు రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త రక్తదాన సంధానకర్త ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నాటి నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ప్రశంసించారు ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ మరి కొంత మంది రక్తదాతలను తయారు చేయాలని కోరారు ఈకార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ డాక్టర్ రవీందర్ స్వచ్ఛంద సంస్థల సభ్యులు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్





జగిత్యాల జూన్ 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామానికి చెందిన యూత్ నాయకులు గాజంగి మహేష్ తండ్రి గంగన్న అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు పరామర్శించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం జగిత్యాల పట్టణ 6వ వార్డుకు చెందిన కొలగాని శ్రీనివాస్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి ఆయిల్నేని వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ ఈ పరామర్శ లో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం దమ్మ రాజిరెడ్డి దమ్మ సురేందర్ రెడ్డి ముదిగొండ శేఖర్ కొలగాని సత్యం కొలగాని లచ్చన్న కత్రోజ్ గిరి ములసపు మహేష్ ప్రవీణ్ రావు కొలగాని నరేష్ శ్రీరామ్ భిక్షపతి ఏనుగుల రాజు చిట్ల మనోహర్ రవి శంకర్ కేడీసీసీ జిల్లా నెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు వేల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆయిల్ లేని సాగర్ రావు కోటేశ్వరరావు ప్రవీణ్ రావు ము లసపు మహేష్ బైర్నేని రాజు వెంకటేశ్వర్ రావు రాము చరణ్ రావు తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మతల్లి బోనాల జాతర

**–జాతర సందర్భంగా ఆలయ ప్రాంతంలో లైటింగ్ చలువ పందిళ్లు మొరం వీధి దీపాలు ఏర్పాటు చేయాలి**

**–ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్కు వినతి పత్రం అందజేసిన ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు**



జగిత్యాల జూన్ 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని జగిత్యాల ముదిరాజ్ యువజన సంఘ సభ్యులు కలసి ముదిరాజ్ కుల బాంధవుల ఇంటి దైవం శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల జాతర పండుగ సందర్భంగా జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో లైట్లు చలువ పందేలు మొరం వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మున్సిపల్ ద్వారా పెద్దమ్మ తల్లి బోనాల జాతర ఏర్పాట్లను నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంబాల రాము అధ్యక్షులు నీలం పెద్దులు ఉపాధ్యక్షులు రాజేష్ ప్రధాన కార్యదర్శి కట్ట గంగాధర్ సహాయ కార్యదర్శి కట్ట రాజం కోశాధికారి జగదీష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జూన్ 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 9వ వార్డులో 11 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో నాణ్యతతో కూడిన పనులు జరుగుతున్నాయని 20 ఏండ్ల నుండి నిరుపయోగంగా ఉన్న ధరూర్ క్యాంప్ వాటర్ ట్యాంక్ ను ఉపయోగంలోకి తీసుకువచ్చామన్నారు 36 కోట్లతో అమృత్ కార్యక్రమం లో భాగంగా తాగు నీటి పనులు జరుగుతున్నాయని హనుమాన్ వాడ పోచమ్మ వాడ శంకులపల్లి నీటి కొరత కు నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడతామన్నారు పట్టణ ప్రజల సహకారంతో పట్టణం అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి నీ కోరగానే 70 కోట్ల నిధులు జగిత్యాల పట్టణానికి మంజూరు చేశారన్నారు 50 కోట్లు పట్టణానికి 20 కోట్లు విలీన ప్రాంతాలకు రాయికల్ కు 15 కోట్లు మంజూరు అయ్యాయన్నారు 50కోట్ల పనులు ఏ ఏ పనులకు కేటాయించాలి జీవో లో స్పష్టం చేశారని మౌలిక సదుపాయాలు కల్పనలు నిధులు ఉపయోగించుకోవాలని జీవో లో పేర్కొనడం జరిగిందన్నారు యావర్ రోడ్డు విస్తరణ కు కోరగానే నిధులు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతం లోనే చెప్పడం జరిగిందని ప్రశ్నించడం కాదు పని చేయటం ముఖ్యమన్నారు జగిత్యాల అభివృద్ధి కి అధికారుల బాధ్యత కూడా ఉండాలని లే అవుట్ లు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టరాదన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు డి ఈ నాగేశ్వర్ సాగర్ రావు సత్యం రావు రఘుపతి బ్రహ్మాండభేరి నరేష్ బాలే శంకర్ మున్సిపల్ సిబ్బంది మాజీ కౌన్సిలర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జనంసాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి

**జిల్లా కేంద్రంలో జనంసాక్షి జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలతో నిరసన**



నాగర్ కర్నూల్ జూన్ 14(వుదయం ప్రతినిధి) జనంసాక్షి ఎడిటర్ రెహమాన్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం జనంసాక్షి జర్నలిస్టులు నల్లబ్యాడ్జీల ను దరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనంసాక్షి నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో సందు యాదగిరి మాట్లాడుతూ పెద్దధన్వాడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్ప్రభావాలపై వరస కథనాలను ప్రచురించిన జనంసాక్షి పత్రిక ఎడిటర్ ఎం.ఎం.రహమాన్ పై రాజోలీ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. మా పత్రిక ఎడిటర్ రహమాన్ గద్వాల జిల్లాకు చెందడంతో ఆ ప్రాంతంతో ఆయనకు అనుబంధం ఉందని, ఈ నేపథ్యంలోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత ఎనిమిది నెలలుగా ఆ ప్రాంత రైతులు చేస్తున్న పోరాటాల్ని జనంసాక్షి పత్రిక వరుస కథనాలు రాసిందని ఆయన తెలిపారు. పెద్దధన్వాడలో రైతులు ఆందోళన చేసిన రోజు అనగా జూన్ 4న రహమాన్ హైదరాబాద్‌లోనే ఉన్నాడని, ఆ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఓ పరీక్షా కేంద్రంలో హిస్టరీ సబ్జెక్టు పరీక్షను కూడా రాశారని పేర్కొన్నారు. అంతేకాకుండా గతంలో పెద్దధన్వాడలో జరిగిన ప్రత్యక్ష ఆందోళనలలో ఏనాడూ రహమాన్ పాల్గొనలేదన్నారు. కేవలం అక్కడి రైతులు చేసిన ఆందోళనలకు సంబంధించి జనంసాక్షి పత్రిక నిత్యం కథనాలను ప్రచురించిందని, దీనిపై అక్కసు పెంచుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం, ఎడిటర్ రహమాన్‌ను ప్రధాన నిందితుల జాబితాలో చేర్చడం భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టులాంటిదిగా భావిస్తున్నామని అన్నారు. ఉద్దేశపూర్వకంగా ఫ్యాక్టరీ యాజమాన్యం ఏ2 నిందితుడిగా రహమాన్‌ను చేర్చడం విచారకరమన్నారు. జనంసాక్షి ఎడిటర్‌పై నమోదైన 30 సెక్షన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ జరపకుండా జనంసాక్షి ఎడిటర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసిన రాజోలి ఎస్సై జగదీశ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కొండకింది మాధవరెడ్డి, జనంసాక్షి నాగర్ కర్నూల్ ఆర్సీ ఇంచార్జి బైరెడ్డి వెంకట్ రెడ్డి, కల్వకుర్తి ఆర్సీ ఇంచార్జి ముత్యాల నరేష్, అచ్చంపేట ఆర్సీ ఇంచార్జి వందిరి శ్రీధర్, తిమ్మాజిపేట మండల రిపోర్టర్ అల్లంపల్లి రమేష్ బాబు, బిజినపల్లి మండల రిపోర్టర్ కరిగల్ల సుదర్శన్, ఉప్పునుంతల మండల రిపోర్టర్ కొమ్ము విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మండల బీసీ సెల్ అధ్యక్షుడు సుధాకర్.



ఖానాపురం జూన్ 14 (వుదయం ప్రతినిధి) మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పోతరాజు మహేందర్ లావణ్య దంపతుల కుమార్తె సారీ ఫంక్షన్కు మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్ హాజరై చిన్నారి పోతరాజు జ్ఞాపికపై పుష్ప అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జాటోతు రమేష్, బందరపు శ్రీనివాస్ గౌడ్, నాయకులు బూస అశోక్ యాదవ్, పోతరాజు కట్టయ్య, జాటోత్ సదర్ లాల్, కోరే రాము, జాటోత్ బాలునాయక్, జరిపోతుల కుమారస్వామి, పట్టాపురం రాజకుమార్, పోతరాజు కుమారస్వామి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ వాయిస్ ఎడిటర్ ను పరామర్శించిన నాగుర్ల.



పరకాల జూన్ 14 (వుదయం పదింటి బెస్ట్ ):వాయిస్ ఎడిటర్ ఆరె సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కోశాధికారి కొడగాని మోహన్ రావు తల్లి కొడగాని అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో పరమపదించగా రాయపర్తి మండలం బంధంపల్లి లోని వారి నివాసానికి వెళ్ళి, వారిని, వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఇంగ్లే శివాజీ, భవన నిర్మాణ కమిటీ కోఆర్డినేటర్ కె ఎన్ రావు, జిల్లా కార్యదర్శి హింగే భాస్కర్, రమేష్, కిషన్ రావు, యాదగిరి, మల్లయ్య, దేవరావు, రాజేందర్, వీరేశం, రాములు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



జూన్ 14 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలోని మాజీ సొసైటీ డైరెక్టర్ ఒగ్గు లక్ష్మారెడ్డి గత కొంతకాలం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం రోజు వ్యవసాయ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు లక్ష్మారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారితో స్థానిక నాయకులు పెద్దలు లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుత రావు, చల్లగొళ్ల నరసింహారావు, కేదాసి వెంకట సత్యనారాయణ, మాజీ సర్పంచ్ శ్రీను, కందిమల్ల వాసు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభానుభూతి తెలియజేశారు

# పంచాయతీరాజ్ ఐటీడీఏ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జారె



జూన్ 14 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నియోజకవర్గంలో ఉన్న అయిదు మండలాల పంచాయతీరాజ్ మరియు ఐటిడిఏ ( ఐటీడీఏ ) అధికారులతో గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిపనులు ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలు ఇంకా భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు ఈ సందర్భంగా అయిదు మండలాల్లోని ప్రధాన సమస్యలపై తక్షణ పరిష్కారం దిశగా అధికారులకు ఆదేశాలు జారీచేశారు

# తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన అర్చకులు



జూన్ 14 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ధూప దీప నైవేద్య పథకం కింద ఆలయ అర్చకుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసిన సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో విధులు నిర్వర్తిస్తున్న పలు దేవాలయాల అర్చకులు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణను గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈసందర్భంగా అర్చకులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ దేవాదాయ శాఖలో జరుగుతున్న సానుకూల మార్పులు అర్చకుల జీవితాల్లో వెలుగుని నింపుతున్నాయని పేర్కొన్నారు అర్చకుల సంక్షేమం కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి దేవాదాయశాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ కు ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ అర్చకస్వాముల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు

# కలసి ఉంటే కలదు సుఖం రాజి మార్గమే ఉత్తమం





జయశంకర్ భూపాలపల్లి జూన్ 14(వుదయం ప్రతినిధి) కలసి ఉంటే కలదు సుఖం అని రాజి మార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి. హెచ్. రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజి పడి కేసుల్లో నుండి బయటపడాలని జడ్జి తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజు మాట్లాడుతూ క్షమా గుణాన్ని కలిగివుండడం గొప్ప విషయం అన్నారు. ప్రతిఒక్కరు సోదరభావంతో మెలగాలని వారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, డి.ఎస్.పి. సంపత్ రావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, బెంచి మెంబర్లు సంగేమ్ రవీందర్, ఎం.రజినీకాంత్, మంగళంపల్లి రాజ్ కుమార్, లింగంపల్లి విష్ణు, భూక్యా రమేష్ నాయక్, మొయినుద్దీన్, మచ్చ వసంత, సంధ్య. పోలిసు అధికారులు నరేష్ కుమార్, మల్లేష్, సాంబమూర్తి, న్యాయవాదులు ఎం.డి. రఫీక్, బ్యాంకు ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# సిస్" ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం.

**–ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి**

**–డాక్టర్ నాగబండి విద్యాసాగర్.**




పరకాల జూన్ 14 వుదయం ప్రతినిధి సాధన ఐడియల్ సొసైటీ మరియు శ్రీ అక్షర కంప్యూటర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన 40 రోజుల ఉచిత కంప్యూటర్ శిక్షణ విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా, శనివారం రోజు ఉదయం స్థానిక వి.వి.ఆర్ కాంప్లెక్స్ లో పొగాకుల రాధాకృష్ణ అధ్యక్షతన ముగింపు సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగబండి విద్యాసాగర్ హాజరయ్యారు. సిస్ అధ్యక్షులు రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నభ్యసిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. 40 రోజులపాటు శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు మెమో లతో పాటు, కంప్యూటర్ శిక్షణ మెటీరియల్ అందజేసినట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ నాగబండ విద్యాసాగర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సాధన ఐడియల్ సొసైటీ సభ్యులను అభినందించారు. ఇటీవల కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లతో ఎక్కువ సమయాన్ని గడపడం వల్ల అనేక మానసిక రుగ్మతలు ఏర్పడుతున్నాయని, అవసరం మేరకే స్మార్ట్ ఫోన్ ఉపయోగించాలని, స్క్రీన్ టైమును తగ్గించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగాక సమాజం కోసం తిరిగి చేయూతను అందించాలని, అది మన సామాజిక బాధ్యత అని తెలిపారు. 40 రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు డాక్టర్ నాగ బండి విద్యాసాగర్ విలువైన బహుమతులతో పాటు , జ్ఞాపికలు అందజేశారు. ప్రథమ స్థానంలో సాహిత్య, ద్వితీయ స్థానంలో సాగరిక , మౌన్య. ఎంపికయ్యారు. అనంతరం పరకాల సిఐ క్రాంతికుమార్ విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్ఫూర్తిని కలిగించే సందేశాన్నీ అందించారు. బాల్యంలో విద్యార్థులు వీలైనంతవరకు స్మార్ట్ ఫోన్ కు దూరంగా ఉండాలని, అప్పుడే జీవిత లక్ష్యాలకు దగ్గర అవుతారని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న సందర్భంగా ఆన్లైన్లో అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కంప్యూటర్ బోధకులు బి అనుదీప్, సాధన ఐడియల్ సొసైటీ ఆర్థిక కార్యదర్శి సుద్దాల రంజిత్, కార్యవర్గ సభ్యులు పల్నాటి రాజేందర్, సభ్యులు నడిగొట్టు శంకర్, విద్యార్థినీ విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# యువతకు క్రికెట్ కిట్ ఫౌండేషన్ అందజేత



రాయపర్తి జూన్ 14 (వుదయం ప్రతినిధి): మండలం వెంకటేశ్వర పల్లి, విద్యానగర్ తండా, పేర్కవేడు , నన్నూరు, గ్రామంలో స్థానిక యువత వినతి మేరకు యూత్ అసోసియేషన్ సభ్యులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 యూత్ కమిటీ లకు క్రికెట్ కిట్ లను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల నాయకులు తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, గజావెల్లి ప్రసాద్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, గూబ అశోక్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మను, జాటోత్ అనిల్, ప్రవీణ్, మాజీ సర్పంచ్ నలమాష సారయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమాళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రి ఆందోళన ఆరంభమే.

**–ఏర్పాటు చేసేవరకు కొనసాగిస్తాం**

**–దీక్ష విరమణ లో బిజెపి నేతలు**





నారాయణపేట టౌన్ జూన్ 13(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా ఆస్పత్రిని తరలించడానిని నిరసిస్తూ వెంటనే జిల్లా కేంద్రంలో అన్ని రకాల చికిత్సల కోసం ఆస్పత్రిని ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు చేపట్టిన 24 గంటల నిరాహార దీక్ష శనివారం ఉదయం 10 గంటలకు విరమించారు. దీక్షను బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండురెడ్డి, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ దీక్షలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కేంచే శ్రీనివాసులు, బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ , జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షు డు కృష్ణ, నాయకులు కిరణ్ దగే, రాఘవేంద్ర, రఘునాథ్ ,రఘు లకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ, రతంగ్ పాండు రెడ్డి, సత్య యాదవ్ మాట్లాడుతూ జిల్లా ప్రజల వైద్యం కోసం ఎన్ని పోరాటాలకు అయినా సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో ఆస్పత్రి ఏర్పాటు చేసి వైద్యం అందించాలని తాము చేస్తున్న ఆందోళన ఆరంభం మాత్రమేనని అన్నారు. ఆస్పత్రి ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందించే వరకు పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. తమ దీక్షకు మద్దతు పలికి అండగా నిలిచిన పట్టణ ప్రజలకు, సంఘీభావం తెలిపిన కుల సంఘాలు, వ్యాపారులు, యువకులు, మహిళలు, న్యాయవాద, ఆర్ ఎం పి సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా.

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, జూన్ 14,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ కాకతీయ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గండిమైసమ్మ – బాచుపల్లి ప్రధాన రహదారిలో డాక్టర్ రెడ్డీస్ వద్ద సిగ్నల్ ఏర్పాటుచేయాలని, అదే విధంగా కాలనీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు పనులు, పార్కులను అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోజు రోజుకు వెలుస్తున్న కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పరుస్తున్నామని, రానున్న రోజుల్లో కాకతీయ నగర్ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ప్రశాంత్, మేనేజర్ పవన్, డీఈ వసంత, మేనేజర్ జై రాజ్, శానిటేషన్ ఇంచార్జ్ సుకృత రెడ్డి, విద్యుత్ ఏఈ శశిదర్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు, బి అర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.



కుత్బుల్లాపూర్, జూన్ 14,(వుదయం ప్రతినిధి),మనబడి కార్యక్రమన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి సారి ప్రారంభించారు. ఈకార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు 127 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.శివ కుమార్ ఆధ్వర్యంలో గురుమూర్తి నగర్ పాఠశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి చేసారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను స్టూడెంట్స్ కూర్చోడానికి కార్పేట్ స్థాయి బెంచులు, ప్రైవేట్ పాఠశాలకు ఏ మాత్రం తక్కువ కాకుండా అన్ని మౌలిక సదుపాయాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందుబాటులోకి తెచ్చాయని తెలిపారు. పాఠశాలలో త్రాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్, బోర్ వెల్, స్కూల్ షెడ్, మైక్ సెట్, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోలన్ హనుమంత్ రెడ్డికి వినతి పత్రం అందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరలో ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రయ్య, నాగవాణి, రాఘవేంద్ర రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం, డివిజన్ అధ్యక్షులు గణేష్, లాయక్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు డివిజన్ ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య, నయీమ్, గురుమూర్తి నగర్ సొసైటీ నుండి రాణి, హర్షద్, ఓంకార్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, భాస్కర్ చారి, వెంకటేష్, శ్యామ్ సుందర్, సల్మాన్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి రాణి, జానకి, భాగ్య, లక్ష్మి రెడ్డి, ఆరిఫ్, అప్సర్ పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

**జూనియర్ సివిల్ జడ్జి యేగి జానకి**



ధర్మపురి జూన్ 14 (వుదయం విలేఖరి):రాజీమార్గమే రాజ మార్గమని, ఒక కేసులో రాజీ పడటం వల్ల ఇరువర్గాలు ఆ కేసులో గెలిచినట్లే అని జూనియర్ సివిల్ జడ్జి యేగి జానకి అన్నారు. శనివారం స్థానిక ధర్మపురి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. 278 కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు బందెల రమేష్, ట్రెజరీ జాజాల రమేష్, జాయింట్ సెక్రెటరీ గూడ జితేందర్ రెడ్డి, ఏజిపి ఇమ్మడి శ్రీనివాస్, సినియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, రౌతు రాజేష్, రామడుగు రాజేష్ , న్యాయవాది కస్తూరి శరత్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్ "శివాని" విశ్వరూపం.!




హనుమకొండ, జూన్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రతిభావంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం అందరికి సాధ్యమే. కానీ సాధారణ విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం శివానికే సాధ్యం. నేడు ప్రకటించిన నీట్ –2025 ఫలితాలలో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు.

4206103333 మాధురి ముఖేష్ %– 495/720

%4206104170 అడెపు మనోజ్ – 451/720

4208112002 కార్తీక్ నీతి %– 443/720

%4205111065 అరికిల్లా నిస్సీ %– 438/720

%గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ నేడు ప్రకటించిన నీట్–2025 ఫలితాలలో టాప్ మార్క్స్ సాధించిన శివాని విద్యార్థిని విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్

టి. స్వామి, ప్రిన్సిపల్స్ జి. సురేందర్ రెడ్డి,

వి. చంద్రమోహన్, డైరెక్టర్లు టి. రాజు,

ఎన్. రమేష్, ఏ. మురళీధర్, వి. సురేష్,

ఎన్. సంతోష్ రెడ్డి లు అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకుల బృందానికి, విద్యార్థుల తల్లితండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్మపురి సమగ్రాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

–పెండింగ్ పనులన్నీ సత్వరమే పూర్తి చేయండి..

–తాగు, సాగు నీటికి ఇబ్బందులు రావద్దు..

–పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి..

–నిధులు మంజూరు చేయించే బాధ్యత నాది..

–ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం

–సంక్షేమ హాస్టళ్లకు అందించే బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలి..

–ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశంలో అధికారులకు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆదేశం

–సుదీర్ఘంగా జరిగిన సమీక్ష..

–ధర్మపురి అభివృద్ధి ప్రణాళికపై అధికారులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ కీలక ఆదేశాలు





ధర్మపురి జూన్ 14 (వుదయం విలేకరి ) ధర్మపురి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులు అన్నింటిని అధికారులు సత్వరమే పూర్తి చేయించాలని ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు. అలాగే పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అటు రైతులకు ఇటు ప్రజలకు తాగు సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శనివారం ధర్మపురి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి గార్డెన్ లో ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అభివృద్ధి పనులపై జగిత్యాల జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లతా వివిధ శాఖల ఉన్నతాధికారులు,జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగునీరు, తాగునీరు, విద్యా, వైద్యం పంచాయ తీరాజ్, రోడ్లు భవనాల శాఖ, సివిల్ సప్లైస్, వ్యవ సాయం, సంక్షేమ హాస్టళ్ల పనితీరు, విద్యుత్ తో పాటు వివిధ శాఖలకు సంబంధించి అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా మంత్రి సమీక్ష నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులు.. కంప్లీట్ అయిన అభివృద్ధి పనులు.. రాబోయే రోజుల్లో చేపట్టే కార్యాచరణ ప్రణాళిక.. అభివృద్ధి.. వివిధ పనులు పెండింగ్లో ఉండడానికి గల కారణాలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పలు కీలక సూచనలు చేశారు అధికారులకు. సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పెండింగ్ పనులు అన్నీ సత్వరమే పూర్తి చేయాలని, ఎక్కడా ఇబ్బందులున్న తన దృష్టికి తీసుకురావాలని, పనులు పూర్తి చేయించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించే బాధ్యత నాది అని స్పష్టం చేశారు. ధర్మపురి నియోజకవర్గంలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యతతో సాగునీటిపారుదల అధికారులు పూర్తి చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ధర్మపురి నియోజకవర్గంలో 95% వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తారని, అటు సాగునీరు ఇటు తాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమీక్షలో అధికారులు తెలిపిన సమస్యలు తొందరగా పరిష్కారం మార్గాలు అన్వేషించి పరిష్కరించుకోవాలని సూచించారు. మళ్లీ వచ్చే సమావేశం వరకు వాటి పెండింగ్లో పెట్టవద్దని మంత్రి పేర్కొన్నారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన అటవీ శాఖ అనుమతులు వచ్చేలా అధికారులు కృషి చేయాలని, ఇందుకు తాను ప్రత్యేకంగా ఢిల్లీ వెళ్లి అధికారులతో మాట్లాడతానని తెలిపారు. అదేవిధంగా ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులకు టాప్ ప్రయారిటీ ఇవ్వాలని సూచించారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో ఏ ఒక్క సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లకు బియ్యం పంపిణీ చేసే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎప్పటికప్పుడు బియ్యం నాణ్యతను పరిశీలించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, టాయిలెట్స్, మరుగుదొడ్లు లేని చోట త్వరగా నిర్మించాలని ఆదేశించారు. వానకాలం వ్యవసాయ సీజన్లో రైతులకు విత్తనాలు ఎరువులు యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని తెలిపారు. విద్యుత్ పరంగా కూడా గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాబోయే వర్షాకాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా తాత్కాలికంగా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.. సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలని, అదేవిధంగా ప్రజలకు సైతం నాణ్యమైనవి అందించాలని అధికారులకు సూచనలు చేశారు. అభివృద్ధి పనులు..సమస్యల పరిష్కారంలో అధికారులు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి,జిల్లా కలెక్టర్ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకురావాలని సలహా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనుల విషయంలో అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను స్పీడుగా కంప్లీట్ చేయాలని సూచించారు. అధికారులు పనితీరును మరింత మెరుగుపరు చుకోవాలని, అభివృద్ధి పనుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన ప్రతి విషయంలో యాక్టివ్ గా ముందుకు సాగాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారులు సమస్యలను అధిగమించుకుంటూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకు ముందు మంత్రి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ధర్మపురి లో పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కలను రాష్ట్ర ప్రభుత్వ నెరవేరుస్తున్నదని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు సత్వరమే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని తెలిపారు. ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ మధుసూదన్, ఇరిగేషన్ సీఈ సుధాకర్ రెడ్డి,జిల్లా ఉన్నత స్థాయి అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకా వారసత్వాన్ని కొనసాగిస్తా..

–చెన్నూరు నియోజకవర్గంలో అవకతవకలకు తావు లేకుండా చూస్తా

–కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి







రామకృష్ణాపూర్ /జూన్ 14(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామీ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటిసారిగా రామకృష్ణాపూర్ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా వివేక్ వెంకట స్వామికి పట్టణ కాంగ్రెస్ శ్రేణులు ఏరియా ఆసుపత్రి సమీపంలో ఘన స్వాగతం పలికి, భారీ గజమాలతో సత్కరించారు. ఏరియా ఆసుపత్రి సమీపంలో సింగరేణి కార్మికుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఏరియా ఆసుపత్రి నుండి రాజీవ్ చౌక్, భగత్ సింగ్ నగర్ ,నూవర్ బజార్ చౌరస్తా,రామాలయం చౌరస్తాలో నీ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నీవాళులు అర్పించి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..రామకృష్ణాపూర్ నాయకులు ఇంత ఘన స్వాగతం పలికినందుకు చాలా సంతోషంగా ఉందని, కాక వారసత్వాన్ని కొనసాగిస్తూ...ఎక్కడ కూడా అవినీతి లేకుండా అభివృద్ధి చేస్తా నని, అందుకే ప్రజలంతా ఆశీర్వదించి గెలిపించారని గుర్తుచేశారు.ఇసుక దుకాణం దందాను బంద్ కు కట్టుబడి ఉన్నానని, మైనింగ్ మంత్రిగా అది నా బాధ్యత అని అన్నారు.రేవంత్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలని తెలిపారని చెప్పారు. అధిక నిధులతో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫ్రీ బస్, 500 లకే గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటానని,ప్రభుత్వం అర్హులైన వారికి సన్న బియ్యం కూడా ఇస్తుందని గుర్తు చేశారు.ఎల్లప్పుడూ మీతోనే ఉంటానని,మీకోసమే పని చేస్తానని భరోసా ఇస్తున్నానని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, పార్టీ సీనియర్ నేతలు రఘునాథ్ రెడ్డి, గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్,మాజీ చైర్ పర్సన్ జంగం కళ, మాజీ వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, మహంకాళి శ్రీనివాస్, శ్యామ్ గౌడ్,గోపతి బానేష్,యువ నాయకులు గంపల వీరాస్వామి, మేకల సురేందర్, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ మహిళ మృతి.



పరకాల జూన్ 14 (వుదయం ప్రతినిధి ):ఆత్మకూరు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం నీరుకుల్లా క్రాస్ వద్ద ద్విచక్ర వాహనాన్ని డీ కొట్టిన లారీ. సంఘటన స్థలంలో మహిళా మృతి యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు యువకుడిని ఎంజీఎం ఆస్పత్రికి తరలించిన్నట్లు సంఘటనా స్థలంలోని స్థానికులు తెలుపగా పూర్తి వివరాలు తెలియాల్సింది.

# పాకాల పరికర ప్రాంతాలను పరిశీలన.

**చీఫ్ వైల్డ్లైఫ్ వార్డెన్ ఈలిసింగ్ మీరు.**



ఖానాపురం జూన్ 14 వుదయం ప్రతినిధి.పాకాల పరిసర ప్రాంతాలను చీఫ్ వైల్డ్లైఫ్ వార్డెన్ ఈలిసింగ్ మీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి ఫారెస్ట్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాకల పరిసర ప్రాంతాలను పరిశీలించి కాకతీయులు నిర్మించిన పాకాల సరస్సు తూములను ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన పార్కును బోటింగును తదితర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్సర్వేటర్ బీమానాయక్, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, ఎఫ్ఆర్వో రవి కిరణ్, డిఆర్ఓ రీనా, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు



బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. వెండి కూడా తగ్గేదేలే అన్నట్లుగా తన పెరుగుదలను కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర ఒక లక్షా 8 వేల, 800 పలుకుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి.. బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత కొన్ని రోజుల క్రితం లక్ష రూపాయలను ఢీకొట్టిన బంగారం ధర ఆ తర్వాత మెల్లిగా తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మరోసారి లక్ష దాటేందుకు సిద్ధమవుతోంది. ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితితో పాటు అమెరికా చైనా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న నేపథ్యంలో బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక బంగారానికి మన భారతీయ సాంప్రదాయంలో ప్రత్యేక స్థానముంది. జూన్ 13న దేశీయంగా తులం బంగారం ధర 99,290 రూపాయల వద్ద ట్రేడవుతోంది. మరో పక్క వెండి కూడా తగ్గేదేలే అన్నట్లుగా తన పెరుగుదలను కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర ఒక లక్షా 8 వేల, 800 పలుకుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు..లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,440 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,160 రూపాయల వద్ద కొనసాగుతుంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద ఉంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.

## టీఎంసీకి ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల విరాళం



విశాఖపట్నంలో అడ్వాన్స్‌డ్ క్యాన్సర్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు ఐసిఐసిఐ బ్యాంక్, టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసీ) శంకుస్థాపన చేశాయి. ఇరు సంస్థలు సంయుక్తంగా హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ (హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సీ)లో కొత్త భవనాన్ని ఏర్పాటు చేయనున్నాయి. దీని కోసం ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ బాత్రా, టాటా మోమోరియల్ సెంటర్ (ముంబయి) డైరెక్టర్ సుదీప్ గుప్తా సమక్షంలో ఐసిఐసిఐ బ్యాంక్ ఛైర్మన్ ప్రదీప్ కుమార్ సిన్హా కొత్త భవనం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దాదాపు 3.9 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ బ్లాక్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. 2027 నాటికి పూర్తి కానున్న ఈ ఎనిమిది అంతస్తుల భవనం ఏడాదికి 3,000 మంది రోగులకు సేవలను అందించనుంది. ప్రస్తుత హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సి ఏడాదికి 6,200 రోగులకు సేవలందిస్తోంది. కొత్త బ్లాక్‌లో 555 పడకలు ఉంటాయని సందీప్ బాత్రా తెలిపారు. విశాఖ, నవీ ముంబయి, న్యూ చండీగఢ్‌లో కొత్తగా మూడు టీఎంసీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తొలుత రూ.1200 కోట్ల విరాళం ఇవ్వాలని యోచించామని.. ప్రస్తుతం పెరిగిన అవసరాల రీత్య రూ.1,800 కోట్లకు పెంచుతున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.

## 1.80 లక్షల మోసపూరిత లింక్‌లను

# బ్లాక్ చేసిన ఎయిర్‌టెల్

భారతదేశంలోని అత్యంత డిజిటల్‌గా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఒకటిగా తెలంగాణ స్థానం పొందడంతో, దాని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఆన్‌లైన్ మోసాల ముప్పు పెరిగింది. మోసగాళ్ళు ఫిషింగ్ లింక్‌లు, నకిలీ డెలివరీలు, నకిలీ బ్యాంకింగ్ హెచ్చరికల ద్వారా వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. భారతీ ఎయిర్‌టెల్ తెలంగాణలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నుండి కస్టమర్‌లను రక్షించే లక్ష్యంలో గణనీయమైన పురోగతిని ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ద్వారా మోసాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తోంది. ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేయడంలో భాగంగా ఎయిర్‌టెల్ 180,000 కంటే ఎక్కువ హానికరమైన లింక్‌లను బ్లాక్ చేసింది. అలాగే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 5.4 మిలియన్లకు పైగా వినియోగదారులను రక్షించింది. దాని అధునాతన మోస-గుర్తింపు వ్యవస్థను ప్రారంభించిన కేవలం 25 రోజుల్లోనే ఈ ఘనతను సాధించినట్లు ఎయిర్‌టెల్ తెలిపింది. అయితే పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నుంచి తెలంగాణలోని వినియోగదారులను రక్షించే వ్యవస్థలో తాము గణనీయమైన పురోగతి సాధించామని ఎయిర్ టెల్ ప్రకటించింది. అన్ని ఎయిర్‌టెల్ మొబైల్, బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లకు స్వయంచాలకంగా ప్రారంభించిన ఈ అధునాతన వ్యవస్థ టెలిగ్రామ్, ఇతర బ్రౌజర్‌లలో లింక్‌లను స్కాన్ చేసి ఫిల్టర్ చేస్తుంది. ఇది ప్రతిరోజూ 1 బిలియన్ లను పరిశీలించడానికి రియల్-టైమ్‌లో మేధస్సును ఉపయోగించుకుంటుంది. అలాగే 100 మిల్లీసెకన్లలోపు హానికరమైన సైట్‌లకు యాక్సెస్‌ను బ్లాక్ చేస్తుంది. మోసగాళ్లు ఇతర లింకులను పంపిస్తూ వినియోగదారులను మోసగిస్తున్నారు. అలాంటి లింక్‌లను ఎయిర్‌టెల్ గుర్తించి వెంటనే బ్లాక్ అయ్యేలా చర్యలు చేపడుతోంది. ఎయిర్‌టెల్ ఈ సైట్‌ను ప్రమాదకరంగా గుర్తించి బ్లాక్ చేస్తుంది. దీని వల్ల వినియోగదారులు మోసపో కుండా రక్షించేందుకు దోహదపడుతుందని ఎయిర్‌టెల్ తెలిపింది. ఈ రియల్-టైమ్ ఇంటర్‌సెప్షన్ వినియోగదారులు అన్ని రకాల మోసాలకు బలైపోకుండా నిరోధిస్తుంది. ఈ సందర్భంగా ఎయిర్‌టెల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సిఇఒ అజయ్ అనంతపద్మనాభన్ మాట్లాడుతూ.. మా కస్టమర్లను అన్ని రకాల మోసాల నుండి రక్షించడం మా అత్యున్నత ప్రాధాన్యత.. ఈ పరిష్కారాన్ని ఉచితంగా అందించడానికి అంకితభావంతో ఉన్నాము.. ఈ ప్రాంతంలో మా సామర్థ్యాలను మెరుగుపరచడానికి, మా కస్టమర్ల అత్యవసర అవసరాలను తీర్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఊ×-ఆధారిత మోస గుర్తింపు వ్యవస్థ చాలా అవసరం. మా పరిష్కారం తెలంగాణలోని కస్టమర్లకు సైబర్ మోసానికి వ్యతిరేకంగా బలమైన రక్షణను అందిస్తుందని, వారు డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌ను హామీతో నావిగేట్ చేయడానికి వీలు కల్పిస్తుందని తాము విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, డిజి అండ్ డైరెక్టర్, ఐపిఎస్, శిఖా గోయెల్ మాట్లాడుతూ.. తెలంగాణలో సైబర్ సెక్యూరిటీ చొరవ మోసాలను పరిష్కరించడానికి దాని ప్రయత్నాలను విస్తృతం చేస్తోందన్నారు. వినియోగదారులకు ఎలాంటి సైబర్ మోసాలు జరుగకుండా భద్రతా చర్యలను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.




# అల్పైన్ లిబే తొలి లిక్విడ్ చాకో ఫిల్డ్ పాప్

అల్పైన్ లిబే ఎక్లైర్స్ ను కుటుంబాలు ఎంతో కాలంగా ఇష్టపడుతున్నాయి. దాని సిగ్నేచర్ సమృద్ధి, లిక్విడ్ చాకొ వంటి సెంటర్ - వినియోగదారులు ప్రేమించి ఆశించే ఆనందం హాల్ మార్క్ భోగలాలసత్వం. ఈ దిగ్గజపు అనుభవం ఆధారంగా, అల్పైన్ లిబే ఇప్పుడు చాకొ వంటి లిక్విడ్ ఫిల్లింగ్ తో భారతదేశపు మొదటి లాలీపాప్ - అల్పెన్ లిబే ఎక్లైర్స్ పాప్ విడుదల చేసి సరికొత్త రూపంలో అదే చాకొ వంటి ఆనందాన్ని తెచ్చింది.రూ.5కి, ఎక్లైర్స్ పాప్ ప్రీమియం ఇంద్రియాల అనుభవం అందిస్తుంది - సమృద్ధియైన, సెంటర్ లో ప్రవహించే చాకొ వంటి దానితో ప్రసిద్ధి చెందిన నమిలే కారామెల్ ఎక్స్ టీరియర్ ను కలిపింది. ఇది ఏ సమయంలోనైనా తమ కోరికలను సంతృప్తిపరచుకోవాలని కోరుకునే యువత, యుక్త వయస్కుల వారి కోసం సౌకర్యవంతంగా, ప్రయాణిస్తూనే నమలదగిన రూపంలో, రూపొందించబడింది. మీరు దానిని నెమ్మదిగా ఆస్వాదిస్తున్నా లేదా ఆ ఒక్క, ఆనందకరమైన బైట్ ను ఎంచుకున్నా, ఎక్లైర్స్ పాప్ రోజూవారీ చిరుతిండిని స్వచ్ఛమైన చాకొ వంటిది ఆనందంగా మారుస్తుంది. "అల్పెన్ లిబే ఎక్లైర్స్ పాప్ తో, అత్యంతగా ఇష్టపడిన అనుభవాన్ని కొత్త, సౌకర్యవంతమైన రూపంలోకి విస్తరించడమే మా లక్ష్యం. ఎక్లైర్స్ చాకొ వంటిది సెంటర్ ను ఎంత లోతుగా ప్రేమించారో మాకు తెలుసు. ఈ ఉత్పత్తి అన్ని విధాల ఆ లాలసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తుంది. యువత, యుక్త వయస్సుకల వారు సమృద్ధియైన, మరింత లీనమయ్యే ట్రీట్స్ ను రోజూవారీ రూపాల్లో కూడా కోరుకుంటున్నారు %-% ఎక్లైర్స్ పాప్ అక్షరాలా అది మాత్రమే. ఇది ఒంపు తిరిగినది కాదు, వారు ఇప్పటికే ఆనందిస్తున్న దానికి సహజమైన అభివృద్ధి," అని గుంజన్ ఖేతన్, డైరెక్టర్ మార్కెటింగ్, పర్ఫెట్టి వాన్ మిల్లే ఇండియా అన్నారు.




## రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఆలౌట్..

# సఫారీలను ఊరిస్తున్న లక్ష్యం!

తొలి రోజు నుంచి ఊహించని మలుపులతో ఆసక్తి రేపుతున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ క్లైమాక్స్‌కు చేరింది. రెండు రోజులుగా ఆధిపత్యం చేతలు మారుతూ వచ్చిన పోరులో విజేత ఎవరో తేలిపోనుంది. తొలి ఇన్నింగ్స్‌లో 74 పరుగుల ఆధిక్యం సాధించిన ఆస్ట్రేలియా.. రెండో ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్‌తో మ్యాచ్‌పై పట్టు బిగించింది. సఫారీ పేసర్లు కబిసో రబడ(4-59), లుంగి ఎంగిడి(3-38)ల ధాటికి ప్రధాన బ్యాటర్లు పెవిలియన్ చేరినా.. వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ(43), మిచెల్ స్టార్క్(58 నాటౌట్)ల అసమాన పోరాటంతో జట్టును ఆదుకున్నారు. సఫారీ పేసర్లకు ఎదురొడ్డిన ఈ జోడీ రెండో పట్టుదలగా ఆడింది. మూడో రోజు లియన్(2)ను రబడ ఔట్ చేశాక హేజిల్‌వుడ్(17) జతగా స్టార్క్ ప్రత్యర్థి బౌలర్లను విసిగించాడు. అజేయ అర్ధ శతకం బాదిన ఈ స్పీడ్‌స్టర్ పదో వికెట్‌కు 59 రన్స్ రాబట్టాడు. మరికాసేపట్లో లంచ్ అనగా ఈ ద్వయాన్ని.. మర్క్‌రమ్ విడదీశాడు. దాంతో, 207 వద్ద కంగారూ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. తొలిసారి ఐసీసీ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న దక్షిణాఫ్రికాకు విజయం కోసం 282 పరుగులు అవసరం. బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్ మీద సఫారీ బ్యాటర్లు నింపాదిగా ఆడితే టెస్టు గదను ముద్దాడడం సాధ్యమేనంటున్నారు విశ్లేషకులు.



**రబడ, ఎంగిడి జోరుతో..**

సెషన్ సెషన్‌కు ఆధిపత్యం మారతూ వస్తున్న ఫైనల్లో రెండో రోజు టీ సెషన్ తర్వాత దక్షిణాఫ్రికా పట్టుబిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో 138 ఆలౌటైన సఫారీ టీమ్.. అనంతరం బౌలర్ల విజృంభణతో ఆసీస్‌ను ఆలౌట్ అంచున నిలిపింది. పేస్‌కు అనుకూలిస్తున్న పిచ్ మీద కగిసో రబడ(2-15), లుంగి ఎంగిడి(3-35)లు కంగారూ బ్యాటర్లకు దడ పుట్టించారు. రబడ(4-59) ప్రత్యర్థిని ఆదిలోనే దెబ్బకొట్టాడు. డేంజరస్ ఉస్మాన్ ఖవాజా(6), కామెరూన్ గ్రీన్(0)లను ఔట్ చేసి కంగారూలకు షాకిచ్చాడు. ఆ తర్వాత లుంగి ఎంగిడి(3-38) తన మ్యాజిక్ చూపిస్తూ స్టీవ్ స్మిత్(13)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. కాసేపటికే మల్డర్ సూపర్ బాల్‌తో ట్రావిస్ హెడ్()ను బౌల్డ్ చేయగా..64కే ఐదో వికెట్ పడింది. వరుసగా వికెట్లు పడుతున్న జట్టును ఆదుకుంటాడనుకున్న కమిన్స్(6)ను ఎంగిడి బౌల్డ్ చేసి వాళ్ల కష్టాలను మరింత పెంచాడు. ఈ ఇద్దరి విజృంభణతో కమిన్స్ సేన ఒకదశలో 73కే ఏడు వికెట్లు కోల్పోయి.. మ్యాచ్‌ను చేజార్చుకునే ప్రమాదంలో పడింది. ప్రధాన ఆటగాళ్లంతా పెవిలియన్ చేరిన వేళ వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ(43) ఒంటరిపోరాటం చేశాడు. మిచెల్ స్టార్క్(58 నాటౌట్)తో కలిసి జట్టును ఆదుకున్నాడు. కంగారూ జట్టు ఆధిక్యాన్ని 200కు పెంచిన క్యారీని రబడ ఔట్ చేసి 8వ వికెట్ అందించాడు. చివరి రెండు వికెట్లకు ఎక్కువ సమయం పట్టదని అనుకున్నారంతా. కానీ, స్టార్క్ అసమాన పోరాటంతో ఆకట్టుకున్నాడు. లియాన్(2) సైతం వికెట్‌ను కాపాడుకోగా ఆసీస్ ఆలౌట్ ప్రమాదం తప్పించుకుంది. ఓవర్‌నైట్ స్కోర్ 144-8తో మూడో రోజు బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌ను తొలి సెషన్ మొదలైన కాసేపటికే నాథన్ లియాన్(2)ను రబడ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత హేజిల్‌వుడ్(17)తో కలిసి మిచెల్ స్టార్క్(58 నాటౌట్) జట్టు స్కోర్ 230 దాటించాడు. సఫారీ బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ.. బౌండరీలతో అలరించిన ఈ స్పీడ్‌స్టర్ అర్ధ శతకంతో ఆసీస్ ఆధిక్యాన్ని 280కి పెంచాడు. జిడ్డులా క్రీజును అంటుకుపోయిన ఈ ద్వయాన్ని మర్క్‌రమ్ విడదీయడంతో 207 వద్ద కమిన్స్ సేన ఇన్నింగ్స్ ముగిసింది.

## న్యూజిలాండ్‌తో వైట్‌బాల్ సిరీస్..

## ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్!



ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత పురుషుల జట్టు వచ్చే ఏడాది ఆరంభంలో స్వదేశంలో కీలక సిరీస్‌లు ఆడనుంది. జవనరిలో న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఎనిమిది మ్యాచ్‌ల సిరీస్ కోసం కివీస్ రానున్న నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి వేదికలను ఖరారు చేసింది. శుక్రవారం చూచాయగా 8 స్టేడియాలను బీసీసీఐ ఎంపిక చేసింది. ఇందులో ఉప్పల్ స్టేడియం కూడా ఉండడం హైదరాబాద్‌లోని అభిమానులకు తీపికబురులాంటిదే. న్యూజిలాండ్‌తో భారత జట్టు మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. అన్నీ వైట్‌బాల్ మ్యాచ్‌లే కావడంతో ముందస్తుగానే వేదికలను ఖరారు చేసింది భారత బోర్డు. హైదరాబాద్ జైపూర్, మొహాలీ, ఇండోర్, రాజ్‌కోట్, గువాహటి, త్రివేండ్రం, నాగ్‌పూర్ వేదికగా మ్యాచ్‌లు జరపాలని బీసీసీఐ నిర్ణయించింది. జూన్ 14 శనివారం జరుగబోయే బీసీసీఐ సమావేశంలో వేదికలు, మ్యాచ్ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

**రెండు టెస్టుల సిరీస్**

కివీస్‌తో సిరీస్ అనంతరం అక్టోబర్‌లో వెస్టిండీస్, టీమిండియాల మధ్య రెండు టెస్టుల సిరీస్ జరుగనుంది. ఆ వెంటనే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో వైట్ బాల్ సిరీస్ ఉంటుంది. ఈమధ్యే విండీస్, సఫారీ సిరీస్ వేదికలను మార్చిన విషయం తెలిసిందే. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో పిచ్, ఔట్ ఫీల్డ్ మరమ్మతుల నేపథ్యంలో వెస్టిండీస్‌తో టెస్టులను అహ్మదాబాద్, ఢిల్లీలో జరపాలని బీసీసీఐ భావిస్తోంది. ఇక దక్షిణాఫ్రికాతో రెండు టెస్టులకు ఈడెన్ గార్డెన్స్, గువాహటి వేదిక కానుండగా.. మూడు వన్డేలను రాంచీ, రాయ్‌పూర్, వైజాగ్‌లో నిర్వహించనున్నారు.

# స్పోర్ట్స్

## ఫ్యామిలీ ఎమర్జెన్సీ..
## భారత్‌కు తిరిగొచ్చిన గౌతం గంభీర్



భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ మరో వారం రోజులలో ఆరంభం కానుంది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి 24 వరకు జరగనుంది. ఇప్పటికే ఇంగ్లండ్‌పై అడుగుపెట్టిన భారత జట్టు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. నేటి నుంచి భారత సీనియర్ టీమ్-ఇండియా 'ఎ' జట్ల మధ్య వార్మప్ మ్యాచ్ జరగనుంది. ఈ క్రమంలో భారత జట్టుకు భారీ షాక్ తగిలింది. హెడ్‌కోచ్ గౌతం గంభీర్ ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా తిరిగి భారత్‌కు వచ్చేసినట్లు తెలుస్తోంది. రెవ్‌స్పోర్ట్జ్ రిపోర్ట్ ప్రకారం.. గంభీర్ తల్లికి గుండెపోటు వచ్చినట్లుగా సమాచారం. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని, ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లుగా సదరు రిపోర్ట్ పేర్కొంది. ఈ క్రమంలోనే గంభీర్ హుటాహుటిన స్వదేశానికి వచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే గంభీర్ తిరిగి ఎప్పుడు ఇంగ్లండ్‌కు వెళ్తాడన్నది ఇంకా క్లారిటీ లేదు. తొలి టెస్టుకు ప్రారంభానికి ముందే జట్టుతో గంభీర్ తిరిగి కలిసే అవకాశముంది. కాగా వైట్‌బాల్ సిరీస్‌లలో కోచ్‌గా విజయవంతమైన గౌతీ.. టెస్టుల్లో మాత్రం ఇప్పటివరకు ఇంకా తన మార్క్‌ను చూపించలేకపోయాడు. అతడి నేతృత్వంలో భారత జట్టు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో ఘోర పరాభావాలను మూటకట్టుకుంది. దీంతో ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్ గంభీర్‌కు చాలా కీలకం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి స్టార్ ఆటగాళ్లు లేని యువ భారత జట్టు ఇంగ్లండ్ గడ్డపై ఎలా రాణిస్తుందో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. భారత కొత్త టెస్టు జట్టు కెప్టెన్‌గా యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్ ఎంపికైన సంగతి తెలిసిందే.

# పరిస్థితి చేయిదాటకముందే ఒప్పందానికి రండి

ఇరాన్‌తో అణు సమస్యను దౌత్య మార్గాల్లో పరిష్కరించుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఇప్పటికే ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా అణు ఒప్పందంపై ఇరాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదని.. ఇకనైనా అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని హెచ్చరించారు. పరిస్థితి చేయి దాటకముందే తమతో చర్చలు జరపాలని ఇరాన్‌కు ట్రంప్ సూచించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల అనంతరం ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు అవకాశం తర్వాత అవకాశం ఇస్తూ వస్తున్నామని గుర్తుచేశారు. తమతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ఎన్నిసార్లు సూచించినా టెహ్రాన్ అంగీకరించలేదని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని అత్యుత్తమ, అత్యంత ప్రాణాంతకమైన సైనిక పరికరాలను అమెరికా తయారు చేస్తోందని, అందులో చాలామటుకు ఇజ్రాయెల్ వద్ద ఉన్నాయని ట్రంప్ వెల్లడించారు. వాటిని ఎలా ఉపయోగించాలో కూడా ఇజ్రాయెల్‌కు తెలుసని, ఆ తర్వాత పరిస్థితి తాను ఊహించిన దానికంటే దారుణంగా ఉంటుందని హెచ్చరించారు.

ఇరాన్‌లో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారని, భారీ విధ్వంసం జరిగిందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మారణహోమం మరింత దారుణంగా మారడానికి కొంత సమయం పడుతుందని, పరిస్థితులు చేయి దాటకముందే ఇరాన్ తమతో అణు ఒప్పందం చేసుకోవాలని సూచించారు.



తాను చెప్పినట్లు చేస్తే ఇక మరణాలు, విధ్వంసాలు ఉండవని తెలిపారు. కాగా ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య నెలకొన్న తాజా ఉద్రిక్తతలవల్ల పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇరాన్ న్యూక్లియర్ ప్లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ హుస్సేన్ సలామీ మృతి చెందారు. ఆ దేశ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బఘేరి కూడా మరణించారు. ఇరాన్ అణు లక్ష్యాలను దెబ్బతీసేందుకు 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు శుక్రవారం ప్రకటించారు.

## అందుకే నాకు మంటలు అంటుకోలేదు



**ఇంటర్నెట్ డెస్క్:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. "నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడంతో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదు" అని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా డీడీ న్యూస్ మీడియాతో మాట్లాడారు.

ఆసుపత్రిలో విశ్వాస్ కుమార్‌ను పరామర్శిస్తున్న ప్రధాని మోదీ

"అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది" అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11–ఏ సీటులో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## ఎయిరిండియా ప్రమాదం.. దొరికిన బ్లాక్ బాక్స్



**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్(గుజరాత్) ఎయిరిండియా విమాన ప్రమాద విచారణలో పురోగతి చోటు చేసుకుంది. ఘటనా స్థలం నుంచి బ్లాక్ బాక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో మరిన్ని కీలక విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది. అంతకు ముందు.. బ్లాక్‌బాక్స్ దొరికిందంటూ ప్రచారం జరగ్గా.. అధికారులు కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ఎయిరిండియా బోయింగ్ 787–8 విమానం కూలిన బీజే మెడికల్ కాలేజీ బిల్డింగ్‌పై ఆరంజె కలర్‌లో ఉన్న బ్లాక్ బాక్స్ లభ్యమైంది. ఏ171 బ్లాక్ బాక్స్ బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతతరం, బ్లాక్ బాక్స్‌ను విశ్లేషించే పనిలో నిమగ్నమయ్యారు. కాగా, ఈ బ్లాక్ బాక్స్‌లో సీవీఆర్, ఎఫ్‌డీఆర్ భాగాలుంటాయి. వీటిల్లో విమాన డేటా రికార్డింగ్, వేగం, ఎత్తు గురించి తెలుసుకునే అవకాశం ఉంది. సీవీఆర్‌లో రికార్డయిన చివరి రెండు గంటల పైలెట్, కోపైలెట్‌ల మధ్య సంభాషణ వినొచ్చు. గురువారం మధ్యాహ్నం లండన్ వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కూలి.. పేలిపోయింది. ఘటనలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో పాటు జనావాసాలపై కూలి మరో 24 మంది మొత్తం 265 మంది మరణించారు. విమానంలోని ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు ఈ కేసును ప్రత్యే బృందం దర్యాప్తు జరుపుతోంది.

## అమెరికాలో తప్పిన ఘోర విమాన ప్రమాదం

### ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై ఒక్కసారిగా అదుపు తప్పిన విమానం



**న్యూ ఢిల్లీ :** అమెరికాలో ఘోర విమాన ప్రమాదం తప్పింది. బోస్టన్‌లోని లోగాన్ అంతర్జాతీయ విమానాశ్ర యంలో రన్‌వేపై ఓ విమానం అదుపుతప్పింది. రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది. అయితే, పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. జెట్‌బ్లూ సంస్థకు చెందిన 312 విమానం షికాగో నుంచి బోస్టన్‌లోని లోగాన్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చింది. ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై ఒక్కసారిగా అదుపుతప్పింది. రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై జెట్‌బ్లూ సంస్థ స్పందించింది. విమానం ల్యాండింగ్ తర్వాత రన్‌వే నుంచి పక్కకు దూసుకెళ్లినట్లు పేర్కొంది. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించింది. కాగా, గురువారం మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 265 మంది ప్రాణాలు కోల్పోయారు.

## దశాబ్దాల శత్రుత్వం.. 'అణుబూచి' సాక్షిగా భగ్గు మంది



**ఇంటర్నెట్‌డెస్క్:** ఇజ్రాయెల్ అన్నంత పని చేసింది. ఇరాన్‌పై దాడి చేస్తామంటూ గత కొన్నాళ్లుగా చెప్పుకొచ్చిన టెల్ అవీవ్.. శుక్రవారం ఇరాన్‌లోని అనుమానాస్పద అణు కేంద్రాలు, శాస్త్రవేత్తలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. ఐఆర్‌జీసీ అధిపతి మేజర్ జనరల్ హుస్సేన్ సలామీ, న్యూక్లియర్ సైంటిస్టు డాక్టర్ ఫెరెయుద్దీన్ అబ్బాసీ, షహిద్ బెహ్షి విశ్వవిద్యాలయంలో న్యూక్లియర్ ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ, డీన్ డాక్టర్ అబ్దుల్ హమిద్ మినౌచెహర్ తదితర ప్రముఖులను మట్టుబెట్టింది. అసలు ఈ రెండు దేశాలకు ఎందుకీ శతృత్వం ఎప్పటి నుంచి ఇది నడుస్తోంది?

**దశాబ్దాల శత్రుత్వం**

ఈ రెండు దేశాల మధ్య శత్రుత్వం ఈనాటిది కాదు.. దశాబ్దాల కాలం నుంచి కొనసాగుతోంది. 1979లో ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా, ఇజ్రాయెల్ దేశాలను ఇరాన్ ప్రధాన శత్రువులుగా గుర్తించింది. అయితే, ఇది ఇరాన్ చివరి షా మహ్మద్ రెజా పహ్లా నిర్ణయం మాత్రమే. ఆ తర్వాతి కాలంలోనూ ఆ శత్రుత్వం కొనసాగింది. టెహ్రాన్ అణ్వాయుధాలను ఉత్పత్తి చేస్తోందని ఇజ్రాయెల్ గత 20 ఏళ్లుగా ఆరోపిస్తూనే ఉంది. అయితే శాంతియుత ప్రయోజనాల కోసమే అణు కార్యక్రమం చేపడుతున్నట్లు ఇరాన్ చెప్పుకొస్తోంది. మరోవైపు ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఏఈఏ) మాత్రం ఇరాన్ దగ్గర అణ్వాయుధాల ఉత్పత్తికి తగినంత యురేనియం నిల్వలు ఉన్నట్లు గతంలోనే హెచ్చరించింది. 2003 వరకు ఆ దేశం వ్యవస్థీకృత అణ్వాయుధ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐఏఈఏ తోపాటు పాశ్చాత్యదేశాలు కూడా నొక్కి చెప్పాయి. ఇరాన్ మాత్రం.. అలాంటిదేమీ లేదని చెబుతూనే.. అణ్వాయుధాల తయారీకి అవసరమైన యురేనియం నిల్వలను అభివృద్ధి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే ఆ దేశం నుంచి ముప్పు పొంచి ఉందని గ్రహించిన ఇజ్రాయెల్.. అణుకేంద్రాలే లక్ష్యంగా దాడులకు దిగింది.

**బలహీన పడిన యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్**

గతంలో ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడులకు దిగనప్పటికీ.. 40 ఏళ్లుగా ఆ దేశంతో పరోక్షంగా యుద్ధం చేస్తూనే ఉంది. ఉగ్రవాద అనుబంధ గ్రూప్‌ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి.. ఇజ్రాయెల్‌పైకి ఉసిగొల్పుతోంది. గాజాలో హమాస్, లెబనాన్‌లో హెజ్‌బొల్లా, యెమెన్‌లో హూతీలు, ఇరాక్, సిరియాలో మిలిషియా సంస్థలు ఆ కోవకు చెందినవే. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు దాడి చేసిన తర్వాత 'యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్' క్రమంగా బలహీనపడటం మొదలైంది. హమాస్ ఉగ్రవాదుల నిర్మూలనే లక్ష్యంగా ఇజ్రాయెల్ యుద్ధం ప్రకటించి.. వారి స్థావరాలను నేలమట్టం చేసింది. సొరంగాలను సైతం వదల్లేదు. వారికి మద్దతుగా లెబనాన్ నుంచి హెజ్‌బొల్లా దాడులకు పాల్పడ గా.. వారి మౌలిక వసతులను సైతం ఇజ్రాయెల్ దెబ్బతీసిం ది. ఈ తరహా చర్యలతో ఉగ్రనెట్‌వర్క్ బలహీన పడింది.

**ఇప్పటికే ఆలస్యమైందా?**

ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉందని ఎప్పుడో గ్రహించిన ఇజ్రాయెల్.. అనువైన సమయం కోసం వేచి చూసింది. ఓ వైపు ఉగ్రనెట్‌వర్క్ బలహీనపడటం, మరోవైపు అణు కార్యక్రమానికి సంబంధించి అమెరికా చేస్తున్న ప్రతిపాదనలను ఇరాన్ పదే పదే తిరస్కరించడం ఇజ్రాయెల్‌కు బాగా కలిసి వచ్చాయి. ఈ సమయంలో దాడి చేస్తే, అమెరికా నుంచి ఇరాన్‌కు మద్దతు ఉండదు. పైగా, పరోక్షంగా అగ్రరాజ్యం ఇజ్రాయెల్‌కు సాయం చేస్తుంది. వీటితోపాటు టెహ్రాన్ భారీ మొత్తంలో యురేనియం నిల్వలను సమకూర్చుకోవడం ఇజ్రాయెల్‌ను ఒకింత భయానికి గురి చేసింది. అణ్వాయుధాలను ఉత్పత్తి చేసి.. తమ దేశంపై ప్రయోగిస్తుందన్న భయంతో ముందుగానే ఆయా కేంద్రాలను నేల మట్టం చేయాలని నిర్ణయించి.. దాడులకు దిగింది. ఇదే విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా స్పష్టం చేశారు. ' మా మనుగడను సవాల్ చేసే ఇరాన్ ముప్పును తిప్పికొట్టేందుకే ' ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టాం' అని నెతన్యాహు బహిరంగ ప్రకటన చేశారు. ఇప్పటికే ఆలస్యమైందని, ముప్పును పూర్తిగా తొలగించేంత వరకు ఆపరేషన్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్ కూడా ప్రతిదాడులు ప్రారంభించింది. భారీ సంఖ్యలో డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఇంకెన్నాళ్లు కొనసాగుతాయో చెప్పలేని పరిస్థితులు తలెత్తాయి. ఇప్పటికే రెండు యుద్ధాలతో సతమతమవుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తాజా పరిస్థితులు ఇంకెలాంటి ప్రభావం చూపిస్తాయోనని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ఆపరేషన్ రైజింగ్ లయన్.. నటాంజ్ అణు శుద్ధీకరణ కేంద్రంపై దాడి..

# రేడియేషన్ లేదన్న ఐఏఈఏ

**టెహ్రాన్ :** ఆపరేషన్ రైజింగ్ లయన్‌లో భాగంగా ఇరాన్ అణ్వాయు స్థావరాలపై ఇజ్రాయిల్ అటాక్ చేసింది. అణ్వాయుధాలను తయారు చేస్తున్న ఇరాన్ ఆగడాలను ఆపాలన్న ఉద్దేశంతో ఇజ్రాయిల్ దాడులకు పాల్పడింది. అయితే ఇరాన్‌లో ఉన్న పలు అణు కేంద్రాలపై దాడి చేశారు. దాంట్లో నటాంజ్ అణు శుద్ధీకరణ కేంద్రంపై కూడా ఇజ్రాయిల్ అటాక్ చేసింది. ఆ కేంద్రంపై పలుమార్లు తీవ్రంగా దాడి చేసినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. నటాంజ్‌లో అణు శుద్ధీకరణ జరుగుతున్నది. ఇక్కడ అండర్‌గ్రౌండ్‌లో న్యూక్లియర్ సైట్ ఉన్నట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఇరాన్‌లోని ఫోర్డోలో కూడా మరో అండర్‌గ్రౌండ్ న్యూక్లియర్ సైట్ ఉంది. నటాంజ్ కేంద్రం నుంచి భారీ స్థాయిలో నల్లటి పొగ వస్తున్న విజువల్స్ రిలీజ్ అయ్యాయి. అయితే ఏ మేరకు డ్యామేజ్ జరిగిందన్న దానిపై క్లారిటీ లేదు. ఇరాన్‌పై జరిగిన దాడుల్లో పలువురు మృతిచెందినట్లు తెలుస్తోంది. దేశ రాజధాని టెహ్రాన్ కేంద్రంగా కూడా బాంబుల వర్షం కురిసింది. కేవలం ఇరాన్ అణ్వాయుధ ప్రోగ్రామ్ లక్ష్యంగా ఇజ్రాయిల్ మిలిటరీ దాడులకు దిగింది. ఇరాన్ వద్ద 15 అణు బాంబులకు కావాల్సినంత శుద్ధి చేసిన యురేనియం ఉన్నట్లు ఇజ్రాయిల్ ఆరోపిస్తున్నది. అయితే ప్రపంచ



దేశాలను టార్గెట్ చేసే ఉద్దేశంతో ఇరాన్ త్వరితగతిన అణ్వాయుధాలను రూపొందిస్తున్నదని, బాలిస్టిక్ క్షిపణులను తయారు చేస్తున్నదని ఇజ్రాయిల్ ఆరోపిస్తోంది. ఇలాంటి సందర్భంలో ఇరాన్‌పై దాడి చేయడం తప్ప మరో అవకాశం లేదని ఇజ్రాయిల్ స్పష్టం చేస్తున్నది. అణ్వాయు సమీకరణపై దృష్టి పెట్టిన ఇరాన్.. సంపూర్ణ దశకు చేరువైనట్లు ఇంటెలిజెన్స్ ద్వారా తెలిసినట్లు ఇజ్రాయిల్ చెప్పింది. నజాంట్ అణు కేంద్రంపై దాడి తర్వాత అక్కడ ఎటువంటి రేడియేషన్ లీక్ జరగలేదని అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ పేర్కొన్నది. రేడియేషన్ లెవల్స్ పెరగలేదని స్పష్టం చేసింది. దాడుల సమయంలో బుషేహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ను టార్గెట్ చేయలేదని కూడా అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ తెలిపింది.

## ఎయిరిండియా పెను విషాదం.. డీజీసీఏ కీలక నిర్ణయం



**ఢిల్లీ:** ఎయిరిండియా బోయింగ్ 787–8 విమాన ప్రమాదంతో భారత పౌర విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. తక్షణమే ఎయిర్‌లైన్స్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో తనిఖీలు చేపట్టాలని సూచించింది. ముఖ్యంగా బోయింగ్ విమానాల్లోని 787 విమానాల్ని పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. బోయింగ్ విమానాల్ని పరిశీలించిన వెంటనే నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. గురువారం గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లబాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787%–%8 డ్రీమ్‌లైనర్ ఏఐ171 విమానం టేకాఫైన 39 సెకన్లలోనే కుప్పకూలింది. వందల మందిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన తర్వాతే డీజీసీఏ తక్షణ చర్యలకు ఉపక్రమించింది.

## విమాన ప్రమాదం.. సహాయక చర్యలకు అండగా ఉంటాం



**ఇంటర్నెట్ డెస్క్:** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ దంపతులు సానుభూతి తెలిపారు. అక్కడ కొనసాగుతోన్న సహాయక చర్యలకు సాయం చేయడానికి తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ రిలయన్స్ నేడు ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రమాదం తననెంతో కలచివేసిందని అంబానీ దంపతులు ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేశారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో జరిగిన ప్రాణనష్టం చూసి మాతో పాటు రిలయన్స్ కుటుంబం మొత్తం ఆవేదనకు గురైంది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తున్నా. ప్రస్తుతం అక్కడ కొనసాగుతోన్న సహాయక చర్యలకు రిలయన్స్ మద్దతు ఇస్తుంది. సాధ్యమైనంత వరకూ అన్నివిధాలా సాయం చేయడానికి సిద్ధంగా ఉంది. బాధితులకు జరిగిన నష్టాన్ని తట్టుకునే శక్తిని ఇవ్వాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం" అని ముఖేశ్ దంపతులు తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ విమానం గురువారం కుప్పకూలి మంటల్లో దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు, సిబ్బంది చనిపోయారు. వైద్య కళాశాల సముదాయంపై విమానం కూలడంతో మరో 24 మంది మృతి చెందారు. ఈ విషాదంపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# చక్కని ఆరోగ్యం

## చర్మం నిగారింపు కోసం..!



చర్మం మృదువుగా తయారవ్వాలి, నిగారింపు సంతరించుకోవాలి అంటే ఆపిల్, అరటిపండులతో తయారుచేసిన ఫేస్‌ప్యాక్‌లను ఉపయోగించాలి. బాదం, గంధంతో తయారుచేసుకునే ఫేస్‌ప్యాక్‌ల వల్ల కూడా ఫలితం ఉంటుంది. ఒక ఆపిల్‌ను గుజ్జుగా చేసి అందులో రెండు కప్పుల పాలు, కొద్దిగా పంచదార కలిపి మిశ్రమంలా చేసుకుని ముఖానికి పట్టించాలి. తరువాత నెమ్మదిగా మర్ధన చేసుకోవాలి. పావుగంట తరువాత గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకోవాలి. అరటిపండును గుజ్జుగా చేసి అందులో ఒక టీస్పూన్ తేనె వేసి కలుపుకుని ముఖానికి పట్టించాలి. పదిహేను నిమిషాల తరువాత కడిగేసుకోవాలి. దీనివల్ల చర్మరంధ్రాలన్నీ తెరుచుకుంటాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. కొన్ని బాదం పలుకులను పొడి చేసి అందులో కొద్దిగా ఓట్‌మీల్, అరకప్పు తాజా క్రీమ్ చేర్చి పేస్టులా చేసుకుని ముఖానికి పట్టించాలి. పావుగంట తరువాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి.ఒక టేబుల్‌స్పూన్ గంధం పొడిని తీసుకుని అందులో రెండు టీస్పూన్ల రోజ్‌వాటర్ కలిపి పేస్టులా చేసుకుని ముఖానికి ప్యాక్‌లా వేసుకోవాలి. పావుగంట తరువాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా వారంలో ఒకరోజు చేయడం వల్ల చర్మం నిగారింపు సంతరించుకుంటుంది. మూడు టీస్పూన్ల ఓట్‌మీల్ తీసుకుని అందులో ఎగ్‌వైట్ వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమానికి ఒక టీస్పూన్ తేనె, పెరుగు చేర్చి బాగా కలియబెట్టాలి. ఈ పేస్టును కొద్ది సేపు ఫ్రిజ్‌లోపెట్టి తరువాత ముఖానికి ప్యాక్ మాదిరిగా అప్లై చేయాలి. పావుగంట తరువాత చల్లని నీటితో కడిగేసుకుంటే ముఖం తాజాగా అవుతుంది.

## మన ఆలోచనలే మన భవిష్యత్తు



మనిషిగా పుట్టి తన జీవితాన్ని ఎలా చక్కబెట్టుకోవాలో అనే విషయాన్ని పక్కనబెట్టి పరచింతన ఎక్కువ చేస్తూ ఉంటాడు, ఎందుకో.. ఈ లోకాన ఏది నీది కాదు. జీవాత్మ ఎక్కువ ఆలోచించకు ఆవేదన చెందకు. నీదన్నఈ దేహాన్ని ఏదో ఒకరోజు విడచి వెళ్తావు. నీదంటూ ఈ లోకంలో ఏముంది ఆలోచించు. కేవలం ఇవ్వన్నీ నీ జీవన ప్రయాణంలో పాత్రలు మాత్రమే. చేయాల్సింది విధాత నీ కిచ్చిన నీ పాత్రను ఈ లోకంలో అద్భుతంగా పోషించడమే. నీవే అశాశ్వతుడవని తెలిసాక.. నీ వెంట ఉన్నవారు నీతో శాశ్వతంగా ఉంటారని నీ వేలాభావిస్తావు...?

విధాత నీ తలరాతను మార్చడు, నీ ప్రయత్నంతో నీ తలరాతను నీవే మార్చుకోవాలి. కన్నీరు కార్చడానికి కాదు ఈ లోకానికి నీవు వచ్చింది. ఎంతో మంది అభాగ్యుల కన్నీరు తుడవడానికి వచ్చావు నీవే తెలుసుకో, అందుకే నీకు ఇన్ని బంధాలు ముడిపడి ఉన్నాయి. ఎప్పుడు రోదిస్తూ కూర్చుంటే బ్రతుకు భయపెడుతుంది, సవాలుగా స్వీకరించి ప్రయత్నిస్తే సమస్యలే నిన్ను చూసి భయపడుతాయి. నీవే అనంత శక్తి మంతుడవు భయాన్నే భయపెట్టేసత్తా నీలో ఉంది. సహనాన్ని వీడక ప్రయత్నిస్తూ సాగిపో... మనిషి తప్పకుండ నీవు ఈ లోకంలో అద్భుతాలు సృష్టించగలవు. ఒకసారి ఒక వ్యక్తికి దారిలో యమధర్మరాజు కలిశారు. అయితే ఆ వ్యక్తికి అతను యమధర్మరాజని తెలియదు. యమధర్మరాజు ఆ వ్యక్తిని తాగడానికి నీళ్ళు అడిగారు. ఒక క్షణం గడిచిందంటే ఆ నీళ్లు ఆ వ్యక్తి తాగేవాడే, కానీ దాహం అని అడిగినందుకు అతను యమధర్మరాజుకు నీళ్లు ఇచ్చి దాహం తీర్చాడు. నీళ్లు తాగిన తర్వాత యమధర్మరాజు ఆ వ్యక్తితో నేను నీ ప్రాణాలు తీయడానికి వచ్చిన యమునిని... కానీ! నీవు తాగడానికి సిద్ధంగా ఉంచుకున్న నీళ్ళిచ్చి నా దప్పిక తీర్చావు. కావున నీ తలరాత మారడానికి నీకు ఒక అవకాశం ఇస్తున్నాను అని యమధర్మరాజు ఆ వ్యక్తికి ఒక డైరీ ఇచ్చారు.

నీకు ఒక ఐదు నిమిషాలు సమయం ఇస్తున్నాను ఇందులో నీకు ఏమి కావాలో రాసుకో అదే జరిగి తీరుతుంది కానీ గుర్తుంచుకో... నీకు సమయం కేవలం ఐదు నిమిషాలు మాత్రమే.. ఆ వ్యక్తి ఆ డైరీ తీసుకుని ఓపెన్ చేసాడు. మొదటి పేజీలోనిది చదివాడు. అందులో తన పక్కింటాయనకు "లాటరీ రాబోతోంది అతడు కోటీశ్వరుడు కాబోతున్నాడు" అది చదివి ఆ వ్యక్తి అతనికి లాటరీ తగలకూడదు, వాడు గొప్పవాడు కాకూడదు, అని రాశాడు. తర్వాత పేజీ చదివాడు. "తన స్నేహితుడికి ఇంటర్వ్యూలో పాసైయ్యి మంచి ఉద్యోగం రాబోతోంది" అది చదివి అతడు ఫెయిల్ అయ్యిపోవాలి, అతనికి ఉద్యోగం రాకూడదు, అని రాశాడు. తర్వాత పేజీలో "తన స్నేహితురాలకి భర్తకి కోర్టులో నడుస్తున్న విడాకుల కేసు కోర్టు కొట్టివేసి ఇరువురికీ ఒకటి చేస్తుంది" అని చదివి వెంటనే అలా జరగకూడదు, వారు విడిపోవాలని రాసాడు, ఈ విధంగా ప్రతి పేజీనీ చదువుతూ.. ఏదో వొకటి రాస్తూచివరికి... ఖాళీగా ఉన్న తన పేజీలో తనకు కావలసింది రాయలని అనుకోగా ఈలోపే యమధర్మరాజు ఆ వ్యక్తి చేతినుండి డైరీని తీసుకుని, నీకు ఇచ్చిన ఐదు నిమిషాల సమయం పూర్తి అయ్యింది. ఇప్పుడు నీవు ఏమి రాయకూడదు. నీవు నీ పూర్తి సమయాన్ని ఇతరుల వ్యక్తిగత విషయాలలోనూ, ఇతరులను చింతన చేయడంలోనే నీ సమయం అంతా వృధా చేసుకున్నావు. నీ జీవితాన్ని నీకు నచ్చిన విధంగా మార్చుకునే అద్భుతమైన అవకాశం నీకిచ్చినా... స్వయంగా నువ్వే నీ జీవితాన్ని కష్టంలోకి నెట్టుకుని, చావుదాకా తెచ్చుకున్నావు నీ యొక్క మృత్యువు నిశ్చితం అయింది అని డైరీ తీసుకున్నాడు యముడు. ఆ వ్యక్తి చాలా పశ్చాతాప పడ్డాడు. వచ్చిన అద్భుతమైన అవకాశాన్ని చేజేతులా పోగొట్టుకున్నానని కుమిలి కుమిలి ఏడుస్తూ తనువును చాలించాడు. ఈ కథ యొక్క అర్థం ఏమిటంటే భగవంతుడు మనందరినీ సంతోషంగా ఉంచేందుకు ఎన్నో అద్భుతమైన అవకాశాలను తానే స్వయంగా గానీ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, ఇరుగుపొరుగువారు, బాటసారుల రూపంలో గాని మనకు పంపిస్తాడు. కానీ మనము వ్యర్థము ఆలోచిస్తూ ఇతరులకు చెడు చేస్తూ మన సమయాన్నంతా వ్యర్థం చేసుకుంటున్నాము. ఎవరైతే ఇతరులకు సదా సుఖాన్ని ఇస్తూ ఉంటారో వారి పైన సదా భగవంతుని కృప నిండి ఉంటుంది. ఈ సంగమయుగంలో భగవంతుడు కలం మనచేతికి ఇచ్చి "మీ భాగ్యరేఖను మీరే రాసుకోండి" అని ఎన్నో అద్భుతమైన అవకాశాలను ఇస్తున్నారు. కానీ మనము పర చింతన చేస్తూ సమయము వృధా చేసుకుంటున్నాము. మన అదృష్టాన్ని మనమే వంచన చేసుకుంటున్నాం... కర్మ సిద్ధంతాన్ని మరచిపోతున్నాం మనం ఏది చేస్తామో దానికి ఫలితం కూడా అలానే అనుభవించాల్సి ఉంటుంది. జై శ్రీమన్నారాయణ.. సమస్త లోకా సుఖినోభవంతు.

## ఎన్టీఆర్ ఏంటో చెప్పేందుకు ఆ ఒక్క డైలాగ్ చాలు..!



ఎన్టీఆర్.. ఆ మూడక్షరాలు తెలుగు తెరను ఊపేశాయి. ఎన్టీఆర్.. ఆ మూడక్షరాలు.. ఏళ్ల తరబడి తెలుగు తెరను ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలేశాయి. పండితులు, పామరులు అన్న తేడా లేదు.. కోస్తా, సీమ, తెలంగాణ బేధం లేదు. తెలుగు నేల నలుచెరగులా ఎన్టీవోడి నటన వైదుష్యం జేజేలందుకుంది. ఇక పౌరాణి పాత్రల్లో ఎన్టీఆర్ విజృంభణ చెప్పనలవి కాదు. ఎన్టీఆర్ జయంతి రోజు.. ఆ నటరత్న ప్రత్యేకత గుర్తు చేసుకుందాం. ఎన్టీఆర్ పౌరాణిక పాత్రలు ప్రత్యేకత సింపుల్‌గా చెప్పాలంటే.. దానవీరశూర కర్ణ సినిమా ఒక్కటి చాలు.. ఎన్టీఆర్ నటన విశ్వరూపానికి ఇదో మచ్చుతునక.. టైటిల్ రోల్ కర్ణునిగా, సుయోధునిగా, కృష్ణునిగా ఎన్టీఆర్ ఈ సినిమాలో మూడు పాత్రలు పోషించి నభూతో.. అనిపించారు. అందులోనూ ఈ చిత్రానికి దర్శకత్వం కూడా ఆయనే. ఈ సినిమా పేరు చెప్పగానే.. " ఆచార్యదేవా..! హ హ హ హ.. ఏమంటివి ఏమంటివి..! జాతినెపమున సూత సుతులకిందు నిలువర్హత లేదందువా.? ఎంత మాట ఎంత మాట..!.. ఇది క్షాత్ర పరీక్ష గాని క్షత్రీయ పరీక్ష కాదే.. కాదు.. కాకూడదు.. ఇది కుల పరీక్షయే అందువా... నీ తండ్రి భరద్వాజుని జననమెట్టిది.. అంటూ సాగే సుదీర్ఘ సంభాషణలు ఎన్టీఆర్‌కు ఖ్యాతిని స్థిరం చేశాయి.

మరి ఈ డైలాగులు రాసిందెవరో తెలుసా.. అతడో మహారధి.. మహాభారతాన్ని మధించి సామాన్యుల దరి చేర్చిన ఆయన పేరు కొండవీటి వెంకటకవి. మహాభారతం కొన్ని వందల ఏళ్లుగా పవిత్ర గ్రంధంగా కొనియాడపడుతున్నా అందులో పాత్రల పుట్టు పూర్వోత్తరాల గురించి తెలుసుకున్న వాళ్ళు అతి తక్కువమంది సమాజం దృష్టిలో వారు మహాపండితులు కానీ వారే నాడు ఆ పాత్రల గుట్టు విప్పలేదు. 1976లో ఎన్టీఆర్ దానవీరశూరకర్ణ సినిమా తీయదలచి సంభాషణల రచయితగా పని చేయాలని కొండవీటి వెంకటకవి గారిని పిలిపించారు. ఎన్టీఆర్ వ్యక్తిగతంగా అభ్యర్థించడంతో వారు సినిమాకు ఒప్పుకోవడంతో ఓ మహా ఘట్టానికి బీజం పడింది. ఆచార్య దేవా ఏమంటివి ఏమంటివి.. అంటూ ఆంధ్ర దేశం మారు మోగింది. మహా పాత్రల పుట్టు పూర్వోత్తరాల గుట్టు వెండితెర విప్పింది. ఏకబిగిన ఎన్టీఆర్ చెప్పిన ఆ సింగిల్ టేక్ డైలాగ్.. ఎన్టీఆర్‌కు ఎనలేని పేరు తెచ్చిపెట్టింది. ఇప్పటికీ ఎన్టీఆర్ అంటే గుర్తొచ్చేవాటిలో ఈ డైలాగ్ ఒకటి అంటే అతిశయోక్తి కాదేమో.

## సర్వరోగ నివారిణి..

### ఆ సమస్యలకు బ్రహ్మాస్త్రమే..



ప్రకృతి ఎన్నో రకాల సహజ ఔషధ మొక్కలను ప్రసాదించింది.. ఈ మొక్కలు ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి. అలాంటి పవర్‌ఫుల్ ఔషధ మొక్కల్లో తిప్పతీగ ఒకటి.. తిప్పతీగతో తిప్పలన్నీ దూరం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు. ప్రకృతి ఎన్నో రకాల సహజ ఔషధ మొక్కలను ప్రసాదించింది.. ఈ మొక్కలు ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి.. అలాంటి పవర్‌ఫుల్ ఔషధ మొక్కల్లో తిప్పతీగ ఒకటి.. తిప్పతీగతో తిప్పలన్నీ దూరం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. తిప్పతీగ.. ఆకులు, కాండం, వేర్లు.. అన్ని విలువైనవే.. వీటిలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. దీనిని ఆయుర్వేదంలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. తిప్పతీగతో జ్యూస్, పౌడర్, కాప్సూల్స్ ను తయారు చేస్తారు. తిప్పతీగను ఎలా తీసుకున్నా శరీరానికి మంచిదే.. అందుకే.. తిప్పతీగను తిరుగులేని శక్తివంతమైన ఔషధ మొక్కగా అభివర్ణిస్తారు. తిప్పతీగ రసం తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. ఇది శరీరానికి శక్తిని అందించి.. మూలకాలను మెరుగుపరచడానికి, పోషించడానికి సహాయపడుతుంది. అలాగే.. తిప్పతీగలోని ఔషధ గుణాలు.. మధుమేహం, చర్మవ్యాధులు, కీళ్ల వ్యాధులు, నులిపురుగులు, జ్వరం మొదలైన వాటి నుంచి ఉపశమనం కలిగిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తిప్పతీగను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల చాలా సమస్యలు నయమవుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. తిప్పతీగను తీసుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో ఈ కథనంలో తెలుసుకోండి.తిప్ప తీగలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్నాయి.. ఇవి తరచుగా వచ్చే దగ్గు, జలుబు, టాన్సిలిటిస్ వంటి సాధారణ శ్వాసకోశ సమస్యలతో పోరాడతాయి..

తిప్పతీగ తీసుకోవడం ద్వారా ఉబ్బసం రోగులకు కూడా ఉపశమనం లభిస్తుంది.. ఛాతీ బిగుతుగా ఉండడం, శ్వాస ఆడకపోవడం, దగ్గు, గురక వంటి లక్షణాలను తిప్పతీగ తగ్గించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.తిప్పతీగ ఆకులతోపాటు బెల్లం కలిపి తీసుకుంటే.. మలబద్ధకం సమస్య దూరమవుతుంది.. జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది.డయాబెటిస్ కూడా తిప్పతీగ మంచిగా పనిచేస్తుంది. దీని జ్యూస్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా మధుమేహాన్ని నియంత్రిస్తుంది.తిప్పతీగ శరీరంలో రోగ నిరోధకశక్తిని మెరుగుపర్చి అనేక వ్యాధులను నియంత్రిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే.. తిప్పతీగ కషాయాన్ని ఉదయాన్నే తాగితే చాలా మంచిది.. అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలుంటే వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.


## తక్కువ ఖర్చులో పైప్ హౌస్ కట్టిన అమ్మాయి



భారతదేశం ఎంత అభివృద్ధి చెందుతున్న దేశమే అయినా ఒక అధ్యయనం ప్రకారం ఇండియాలో 63 మిలియన్లకు పైగా ప్రజలకు గృహ పై లేదు. దేశంలో చాలామంది ఇప్పటికీ గుడిసెలు, రేకుల షెడ్ లో జీవితం కొనసాగిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. తక్కువ ఖర్చుతో ఇల్లు నిర్మించగలిగితే భారతదేశంలో చాలామంది పేదవారికి మేలు కలుగుతుంది. కానీ ఆ దిశగా ప్రయత్నాలు చేసే వారు చాలా తక్కువ మందే ఉంటారు. అలాంటి వారిలో తెలంగాణకు చెందిన మానసా రెడ్డి అతి తక్కువ ఖర్చుతో తక్కువ స్థలం లో ఇంటి నిర్మించవచ్చు అని రుజువు చేసింది. తెలంగాణలోని ఓ గ్రామానికి చెందిన ఈమె ఇల్లు ను నిర్మించిన తీరును చూసిన చాలా మంది ఆమె ప్రతిభకు ముగ్దులయ్యారు. ఎంతో మంది ఇంజనీర్లు సైతం సంభ్రమాశ్చర్యాలకు గురి అయ్యి ఆమె ఆలోచనను అభినందించారు. దీంతో ఆమె దేశ వ్యాప్తంగా ఇటువంటి ఇళ్లను పేద ప్రజల కోసం నిర్మించి ఇవ్వాలని స్టార్టప్ ప్రారంభించింది. ఈమె తయారు చేసిన మోడల్ ఇంటి ని చూసిన వారు ఆమె స్టార్టప్ కంపెనీ ద్వారా ఇంటి ని అమర్చుకోవడానికి ఆర్డర్ లు ఇస్తున్నారు. కేవలం రెండు నెలల్లో ఆమెకు రెండు వందల ఇళ్ల నిర్మాణానికి ఆర్డర్లు వచ్చాయట. ఈ ఒక్కటి చాలు ఆమె నిర్మించిన ఇంటి గొప్పతనాన్ని వివరించడానికి..

తెలంగాణ లోని ఓ మాలుమూర గ్రామం లో పుట్టి పెరిగిన మానస తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ పాఠశాల లో విద్యను పూర్తి చేసింది. హై స్కూల్ పట్టా పొందిన తర్వాత ఆమె పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుండి సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఇంజనీరింగ్ చదువుతున్నప్పుడే ఆమె తక్కువ ఖర్చుతో ఇంటిని నిర్మిస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని అనిపించిందట. దాని కోసం నెలల తరబడి వివిధ రకాల దేశాల గృహ ఎంపికల పై పరిశోధన చేసి పాడ్ తరహా ఇంటిని తయారు చేయాలనే ఆలోచనకి ప్రేరణ పొందిందట. వినియోగదారుడు అవసరాన్ని బట్టి ఇంటి పరిమాణాన్ని, ఇంటి షేప్ ని మార్చుకోవచ్చట.

## ఇలా ధ్యానం చేస్తే ఆ సమస్యలు దూరం...



ధ్యానం చెయ్యడం చాలా మంచిది. ఈ రోజుల్లో మనం ఎన్నో రకాల పనులు చేస్తాం. కొన్ని కొన్ని సార్లు మనకి ఒత్తిడి ఎక్కువ అయిపోతుంది. ఇటువంటి సమయంలో మెడిటేషన్ చేస్తే దాని వలన మనం ఎటువంటి టెన్షన్స్ లేకుండా ప్రశాంతంగా ఉండగలం.ఇక ఒత్తిడిని జయించడానికి ధ్యానం చాలా బాగా ఉపయోగపడుతుంది. దీంతో మానసిక ఆరోగ్యం కూడా బాగుంటుంది. మనం ఆనందంగా కూడా ఉండడానికి సహాయపడుతుంది.సో మీకు సమయం దొరికినప్పుడు ప్రశాంతంగా ఉన్న ప్రదేశంలో ఒంటరిగా కూర్చుని మెడిటేషన్ చెయ్యండి.దీని కోసం మీరు కళ్ళు మూసుకుని మీ శ్వాసపై దృష్టి పెట్టాలి. మెడిటేషన్ చాలా కీలక పాత్ర పోషిస్తుంది.

ఇక నిజంగా బాగా ఆలోచించి చూస్తే మెడిటేషన్‌లో చాలా లోతైన భాగాలు ఉన్నాయి. కానీ ఒక సారి వాటినన్నిటినీ మీరు దాటుకుని దృష్టి పెట్టారు అంటే తప్పకుండా చక్కటి ప్రయోజనాలు కలుగుతాయి.ఆందోళన, నిరాశ, ఒత్తిడి వంటివి మీ నుండి దూరం అయిపోతాయి కూడా. నిజమైన ఏకాగ్రతని గ్రహించడానికి మెడిషన్ చాలా మేలు చేస్తుంది. దురాశ వంటివి మీ జీవితంలో ఉండవు. అదే విధంగా నిజమైన ఆనందాన్ని పొందడానికి మెడిటేషన్ తో వీలవుతుంది. హృదయ సంబంధిత సమస్యలు, హైబ్లడ్ ప్రెషర్, నిద్రలేమి సమస్యలు, టెన్షన్, యాంగ్జైటీ మొదలైన వాటిని తగ్గించడంలో మెడిటేషన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. మెడిటేషన్ క్రియేటివిటీని పెంచుతుంది, ఇమేజినేషన్‌ని కూడా ఇది పెంచుతుంది. ప్రతి రోజూ మెడిటేషన్ చేయడం వల్ల సహనం పెరుగుతుంది. మన పనుల మీద ఫోకస్ చేయడానికి బాగుంటుంది. అదే విధంగా నెగటివ్ ఎమోషన్స్‌ని కూడా దూరం చేసుకోవచ్చు.మీరు మెడిటేషన్ చేసే సమయంలో ఏదైనా ఊహించుకుంటూ చేయండి. మీకు ఇష్టమైన రంగు లేదంటే మీకు ఇష్టమైన వాటిని ఇలా మీరు ఏదో ఒక దానిపై ఫోకస్ చేయండి. ఇలా మీరు మెడిటేషన్ చేస్తే తప్పకుండా మీకు అనారోగ్య సమస్యలు తగ్గి మంచి ఫలితాలు కలుగుతాయి.



# సినిమా



## రామాయణ్‌ను వదిలేసుకున్న ప్రియాంక

## శూర్పణఖగా రకుల్!



ప్రస్తుతం తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రాల్లో రామాయణ్ ఒకటి. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సౌత్ స్టార్ హీరోయిన్ సాయిపల్లవి సీతగా నటిస్తోంది. కన్నడ స్టార్ యశ్ రావణుడి పాత్ర పోషిస్తున్నాడు. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇదివరకే మొదలైంది. వచ్చే ఏడాది దీపావళికి తొలి భాగాన్ని, 2027లో రెండో భాగాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారు.

**ప్రియాంక అవుట్**

తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం ఫిల్మీదునియాలో చక్కర్లు కొడుతోంది. రావణుడి చెల్లెలు శూర్పణఖ పాత్ర కోసం స్టార్ హీరోయిన్లను సంప్రదించారట! మొదట ఈ అవకాశం గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రాను వరించిందట. కానీ, తన చేతిలో ఉన్న ?ప్రాజెక్టులతో ఆమె ఫుల్ బిజీగా ఉందట. దీంతో రామాయణ్ చిత్రయూనిట్.. ప్రియాంకను వదిలేసి రకుల్ ప్రీత్ సింగ్‌ను శూర్పణఖ పాత్ర కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంత పెద్ద ప్రాజెక్టులో భాగం కావడం కంటే సంతోషం ఇంకేముంటుందని రకుల్ వెంటనే రామాయణ్‌కు ఓకే చెప్పినట్లు భోగట్టా!

రామాయణ్..

ఈ క్రమంలో ఆమెకు లుక్ టెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. మరి ఇదెంతవరకు నిజమన్నది తెలియాల్సి ఉంది. రామాయణ్ విషయానికి వస్తే సన్నీ డియోల్ హనుమంతుడిగా, లారా దత్తా కైకేయిగా కనిపించనున్నారు. ఇక ప్రియాంక చోప్రా.. ప్రస్తుతం రాజమౌళి– మహేశ్‌బాబు (%యూవీదీ%29) సినిమాతో బిజీగా ఉంది. అటు రకుల్.. చివరగా మేరే హజ్బెండ్ కీ బీవీ మూవీలో కనిపించింది. ప్రస్తుతం ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాల్లో నటిస్తోంది.

## ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నా..

దక్షిణాదిలో తాను క్యాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో చెప్పిన మాటలు నిజమేనని మరోసారి 'దంగల్' నటి ఫాతిమా పేర్కొంది. కానీ, తను చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపింది. ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నానని క్లారిటీ ఇచ్చింది. అతను ఒక ఏజెంట్ కావచ్చు లేదా చిన్న నిర్మాత కావచ్చని చెప్పింది. కానీ, దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పుపట్టలేదని స్పష్టత ఇచ్చింది. ఒకరి గురించి చెప్పిన మాటలను కొందరు అదేపనిగా అక్కడి పరిశ్రమ మొత్తాన్ని ఆపాదిస్తూ ప్రచారం చేయడం చాలా తప్పని పేర్కొంది. ' కాస్టింగ్ కౌచ్ అనేది ప్రతి పరిశ్రమలో ఉంది. అనేక రంగాలలో కూడా ఇలాంటి వాతావరణమే ఉంది. దారి వెంట వెళ్తున్న ఒక స్త్రీని అదేపనిగా చూస్తూ ఆమెను తప్పుగ చూసే వారు ఎందరో ఉన్నారు. వాటిని దాటుకుని నేటి మహిళ ముందుకు వెళ్తుంది.' అని ఆమె చెప్పింది. అమిర్ ఖాన్ నటించిన దంగల్ మూవీతో నటి ఫాతిమాకు మంచి గుర్తింపు వచ్చింది. గీతా ఫోగట్ పాత్రలో ఆమె అదరగొట్టేసింది. 2015లో ఆమె తెలుగులో నటించిన 'నువ్వు నేను ఒకటవుదాం' చిత్రం విడుదలైంది. ఆ మూవీ తర్వత మరో సినిమా చేస్తున్న క్రమంలోనే ఒక నిర్మాత నుంచి కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో ఇలా చెప్పింది. ' హైదరాబాద్‌లో నేను చిన్నస్థాయి నిర్మాతలను కలుసుకున్నాను. ఒక హౌటల్‌లో దిగాను. ఆ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి నాతో మాట్లాడారు.



## కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా



చిత్రం ప్రీ రిలీజ్ తాజాగా వాయిదా పడింది. త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని మేకర్స్ ప్రకటించారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మల్టీ లింగ్వెల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇందులో భాగంగానే నేడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో పాటు ట్రైలర్ లాంఛ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసుకున్నారు. అయితే ఈ క్రమంలోనే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరుగడంతో 241 మంది మరణించారు. దీంతో వారికి నివాళులు అర్పిస్తూ.. ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసుకుంది చిత్రయూనిట్. త్వరలోనే కొత్త తేదీతో ముందుకు రాబోతున్నట్లు ప్రకటించింది.




## మూడు రోజుల ముందే ఇలా జరిగిందేంటి?

ప్రభాస్ 'రాజాసాబ్' సినిమా టీజర్.. ఈ నెల 16న రిలీజ్ చేస్తామని కొన్నిరోజుల క్రితం ప్రకటించారు. దీంతో అభిమానులు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సమయంలో అనుకోనిది జరిగింది. ఎవరో టీజర్‌ని లీక్ చేశారు. దీంతో ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో మూవీ టీమ్ అలెర్ట్ అయిపోయింది. హెచ్చరిస్తూ ట్వీట్ చేసింది. రాజాసాబ్ కంటెంట్ ఎవరి సోషల్ మీడియాలోనైనా కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అలానే అకౌంట్ సస్పెండ్ చేస్తాం. అందరూ మాకు సహకరిస్తారని అనుకుంటున్నాం' అని మూవీ టీమ్ ట్వీట్ చేసింది. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాని ఈ ఏడాది డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు కొన్నిరోజుల క్రితమే అనౌన్స్ చేశారు. హారర్ కామెడీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ నటించారు. సంజయ్ దత్ విలన్‌గా చేశాడు. తమన్ సంగీతమందించాడు. ఇప్పటికే చాన్నాళ్లుగా షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రంలో వీఎఫ్‌ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటం వల్ల ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. మరో మూడు రోజుల్లో రాబోయే టీజర్‌తో మూవీ కంటెంట్ ఏంటనేది క్లారిటీ వస్తుంది





## ఓటీటీలోకి వచ్చేసిన 'రానా నాయుడు 2'

విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన 'రానా నాయుడు' వెబ్ సిరీస్ సీజన్ 2 తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది. అమెరికన్ సిరీస్ రే డోనవన్‌కి రీమేక్‌గా వచ్చిన ఫస్ట్ సీజన్ మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీనికి కొనసాగింపుగా రెండో సీజన్‌ను తీసుకువచ్చారు మేకర్స్. కరణ్ అంశుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌లో సుర్వీన్ చావ్లా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, గౌరవ్ చోప్రా, ప్రియ బెనర్జీ, రాజేష్ జైస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

## 'కుబేరా' ప్రీ రిలీజ్ ఈవెంట్.. కొత్త డేట్ ఇదే.!

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర' పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు మేకర్స్. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.

# పొడి చర్మానికి కొబ్బరినూనె,దోసకాయ ఫేస్ ప్యాక్



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): పొడిచర్మం ఉండటం వల్ల మీకు అసౌకర్యంగా, దురదగా ఉంటుంది. చర్మం పొడిబారటానికి కారణాలు ఏవైనా,వాతావరణం వలన కానీ,వయస్సు మీరటం లేదా చర్మంకి సంబంధించి ఏవైనా సమస్యల వలన కానీ వచ్చే పొడిచర్మాన్ని అదనపు సంరక్షణతో,శ్రద్ధతో బాగుచేసుకోవాలి.వైద్యపరంగా పొడిచర్మాన్ని 'జెరోసిస్ క్యూటిస్' అంటారు, ఈ స్థితిలో చర్మం పైపొరలో తేమ ఉండదు. శ్రద్ధ తీసుకోకపోతే పొడిచర్మం ఇంకా పగుళ్ళుబారి ఇన్ఫెక్షన్ చేరవచ్చు. అందుకని చర్మాన్ని తేమగా,హైడ్రేటడ్ గా ఉంచుకుంటూ సరైన పోషణ ఇవ్వాలి.మార్కెట్లో కొనే క్రీములు,మాయిశ్చరైజర్లు ఖరీదు ఉండవచ్చు, కొన్ని ప్రభావవంతంగా కూడా ఉండకపోవచ్చు. పొడి చర్మాన్ని బాగుచేసుకోటానికి చాలా సహజ చిట్కాలున్నాయి. ఆ లిస్టులో మొదటిది కొబ్బరినూనె, ఇది పొడిచర్మాన్ని చాలా ప్రభావవంతంగా నయం చేస్తుంది.కొబ్బరినూనె చర్మాన్ని హైడ్రేటడ్ గా ఉంచి, చర్మంపై లిపిడ్స్ ను ఎక్కువ చేస్తుంది. నూనెలో ఉండే సాచ్యురేటడ్ ఫ్యాటీ యాసిడ్స్, ఎమోలియంట్ లక్షణాలు పొడి చర్మానికి గొప్ప మాయిశ్చరైజర్ గా పనిచేస్తాయి.కొబ్బరినూనెలాంటి సురక్షితమైన మరో చిట్కా దోసకాయ. వివిధ కాస్మెటిక్ ఫార్ములేషన్లలో కూడా దోసకాయను వాడతారు. ఇది లోతుగా హైడ్రేట్ చేసి, పొడి చర్మానికి మేటి చికిత్సగా పనిచేస్తుంది.అయితే మరి కొబ్బరినూనె,దోసకాయ కాంబినేషన్లో ఫేస్ ప్యాక్ కన్నా పొడిచర్మానికి మంచి చిట్కా ఇంకేముంటుంది? ఇదిగో దీన్ని ఇలా చేయవచ్చు.పొడి చర్మానికి కొబ్బరినూనె,దోసకాయ ఫేస్ ప్యాక్ కావాల్సిన వస్తువులుబీ దోసకాయ1చెంచా పచ్చి వర్జిన్ కొబ్బరి నూనె ఎలా వాడాలిబీదోసకాయను తురమండి. కొబ్బరినూనెను దీనికి కలపండి.దీన్ని మీ ముఖం,మెడకి పట్టించండి. 15నిమిషాలు అలా వదిలేసి,నీళ్లతో కడుక్కోండి. పొడి చర్మానికి కొబ్బరినూనె,దోసకాయ ఫేస్ ప్యాక్ ఎన్నిసార్లు బీఈ ఫేస్ ప్యాక్ ను వారానికి రెండుసార్లు వాడండి. ఈ ఫేస్ ప్యాక్ లాభాలుకొబ్బరినూనె గొప్ప మాయిశ్చరైజర్ గా తిరుగులేనిది అయినా, దోసకాయ మెరుగైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. దోసకాయ గొప్ప యాంటీఆక్సిడెంట్గా, వాపు వ్యతిరేక లక్షణాలతో, హైడ్రేట్ చేస్తూ, చర్మాన్ని శుభ్రపరుస్తుంది, ఉబ్బిన చర్మాన్ని మామూలు చేసి, రంగును తేటపరుస్తుంది.ఈ రెండు కలిసిన కాంబినేషన్ పొడి,డల్ చర్మానికి అద్భుతమైన చికిత్సగా పనిచేస్తుంది. పొడి చర్మాన్ని హైడ్రేట్ చేయటమే కాక, మొటిమల మచ్చలు, ఎండవల్ల కమిలిపోయిన చర్మాన్ని తొలగిస్తాయి కూడా.ఇది సింపుల్ ఫేస్ ప్యాక్ కదూ? తయారుచేసుకోవటానికి సింపుల్ గా ఉన్నా, ఇందులో వాడే పదార్థాల లాభాలు చాలానే ఉంటాయి. ఇదిగో ఇలా ఇవి మీ చర్మానికి పోషణనందిస్తాయి. కొబ్బరినూనె పొడిచర్మానికి ఎలా లాభం చేస్తుంది–కొబ్బరినూనె సహజమైన యాంటీబ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, ఇంకా గొప్ప మాయిశ్చరైజర్ గా పనిచేస్తుంది. ఇది మిగతా నూనెలకన్నా చర్మంలో లోతుగా ఇంకి, మీ చర్మాన్ని పొట్టుగా ఊడిపోవటంకి దూరం చేసి ,పాపాయిలంత మృదువైన చర్మంగా మారుస్తుంది.–వర్జిన్ ఆర్గానిక్ కొబ్బరి నూనెను మీ చర్మానికి వాడినప్పుడు హైడ్రేషన్ వేగాన్ని పెంచి, పొడిచర్మంపై నీటి నష్టాన్ని తగ్గిస్తుంది.–కొబ్బరినూనె, పొడిచర్మం సోరియాసిస్ వలన వచ్చే దురద, ముక్కలుగా ఊడిపోయే చర్మానికి ఉపశమనం అందిస్తుంది.ఎక్కువకాలం చర్మాన్ని తేమగా కూడా ఉంచుతుంది.–కొబ్బరినూనెలోని ఫ్యాటీయాసిడ్లు వాపుకి వ్యతిరేకంగా ,యాంటీ బ్యాక్టీరియల్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. అందుకని మొటిమలను తగ్గించి, వాటివలన వచ్చే వాపులకు ఉపశమనం అందిస్తాయి.–మనందరికీ తెలిసినట్టు దోసకాయలో 90% నీళ్ళు ఉంటాయి, అందుకని దోసకాయను నేరుగా తినటమో లేదా చర్మంపైన రాసుకోవటం వలనో ముఖ్యంగా పొడిచర్మం హైడ్రేట్ అవుతుంది. ఇది మంచి క్లెన్సర్ గా, మాయిశ్చరైజర్ గా పనిచేస్తుంది.–దోసకాయలోని విటమిన్ సి, కెఫీస్ యాసిడ్ చర్మంపై మంటను,వాపును తగ్గిస్తుంది, ఈ యాసిడ్లు నీటి రిటెన్షన్ ను తగ్గిస్తాయి. అందుకే దోసకాయలు వాచిన కళ్ళను, కమిలిన చర్మాన్ని బాగుచేస్తాయి.–దోసకాయ రసం ఎలాంటి మచ్చలు, చారలు, కంటి చుట్టూ నల్లవలయాలు, చర్మంపై నల్లమచ్చలు తొలగించి, చర్మం రంగును తేటపరుస్తుంది.–దోసకాయ దాని చల్లదనానికి ప్రసిద్ధి. అది ఎండ వల్ల ట్యాన్ ను, చర్మంపై వయస్సు మీరే లక్షణాలు, ముడతలను నివారిస్తుంది.

చర్మరంధ్రాలను గట్టిపరిచి, దాన్ని మృదువుగా,మెత్తగా ఉంచుతుంది.కొబ్బరినూనె–దోసకాయ ఫేస్ ప్యాక్ నుకొబ్బరినూనె–దోసకాయ ఫేస్ ప్యాక్ ను వారానికి రెండుసార్లు ప్రయత్నించడంతో పాటు, మీరు ప్రతిరాత్రి ప్యూర్ ఆర్గానిక్ కొబ్బరినూనెతో మొహాన్ని శుభ్రపర్చుకోవటం వలన పొడి చర్మం మామూలవుతుంది. మొహం కడుక్కున్నాక కొంచెం నూనెను తడిగా ఉన్నప్పుడే ముఖానికి పట్టించండి. రాత్రంతా అలా వదిలేయండి.

ఎక్కువకాలం ఇలా చేయటం వలన తప్పక తేడా కన్పిస్తుంది.పొడి చర్మచికిత్సకి మరో ఆప్షన్ గా మీరు దోసకాయ తురుమును, అంతే పరిమాణంలో సోర్ క్రీం ఇంకా గుడ్డు తెల్లసొనతో కలిపి ఫేస్ ప్యాక్ లా వాడవచ్చు. 20 నిమిషాలు అలా వదిలేసి నీళ్లతో కడిగేయండి. ఈ మాస్క్ చర్మం పొడిదనాన్ని చాలావరకు తగ్గిస్తుంది .కొబ్బరినూనె,దోసకాయ ఫేస్ ప్యాక్ మీ పొడిచర్మం తొలగించి, చర్మానికి కొత్త జీవం పోసి,అందంగా మెరిసేలా చేస్తుంది.

# వీటిని పచ్చిగా తింటే అంతే సంగతే

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): ఈ రోజుల్లో నిజంగానే పచ్చికూరలు... మొలకెత్తిన ధాన్యాలు తినడం ఒక ఫ్యాషన్ లాగా అయిపోయింది. అయితే అందరూ వీటిని తినవచ్చా ? ముమ్మాటికీ తినకూడదు ఎందుకనీ ? అంటే అందుకు చాలా కారణాలున్నాయి.ఈ రోజుల్లో నిజంగానే పచ్చికూరలు... మొలకెత్తిన ధాన్యాలు తినడం ఒక ఫ్యాషన్ లాగా అయిపోయింది. అయితే అందరూ వీటిని తినవచ్చా ? ముమ్మాటికీ తినకూడదు ఎందుకనీ ? అంటే అందుకు చాలా కారణాలున్నాయి. కూరలును వండటం వల్ల అందులో పోషకాలు తగ్గుతాయన్నది అందరికీ తెలిసిన సత్యమే, ఎంతవరకు తగ్గుతాయన్నది. వండే విధానం మీద ఆధారపడి వుంటుంది. అసలీ వండటమనే ప్రక్రియ ప్రాధానోద్దేశం రుచికరమైన ఆహారం మాత్రం కాదు మరి.పోషకాలు సరిగ్గా అందవుఆహారం తేలిగ్గా జీర్ణమయ్యేందుకు సురక్షితంగా ఉండేందుకు అయితే రానురాను రుచులు పెరిగి వండటం అనేది సంక్షిప్త విధానంగా మారింది. ఆహారం రంగు, రుచి, వాసన ఆకర్షణీయంగా ఉండేందుకు వండేటపుడు చేర్చే పధార్థాల సంఖ్య పెరుగుతూ పోతుంది. ఎక్కువగా నూనెతో వేయించడం వల్ల రిఫైన్డ్ పధార్థాలను వాడటం వల్ల ఆయా పధార్థాల నుంచి శరీరానికి అందాల్సిన పోషకాలు సరిగా అందడంలేదు. లాభాలేంటి ? ప్రాసెస్ చేయని, వండని ఆహారమేదైనా వచ్చి ఆహారం కిందే లెక్క తాజా కూరగాయలు, పండ్లు, గింజలు, డ్రైఫ్రూట్స్, ఇవన్నీ వచ్చి ఆహారమే కదా, మన ఆహారంలో కనీసం 45 శాతం ఇలాంటిది ఉండవచ్చు.పరిమితంగా తీసుకుంటేపచ్చి ఆహార పధార్థాలను పరిమితంగా తీసుకుంటే ఏమౌతుందంటే... 1.శక్తి పొందుతుంది. 2. చర్మం కాంతిలీనుతుంది. 3. జీర్ణప్రక్రియ మెరుగవుతుంది 4. బరువు తగ్గుతారు. 5.గుండెజబ్బులొచ్చే ప్రమాదం తగ్గుతుంది. జాగ్రత్తలూ అవసరం పచ్చివి తినమన్నారు కదాని ఎలా పడితే అలా తినేయకూడదు. చాలా జాగ్రత్తగా ఉండాలి. అచ్చంగా పచ్చివే తిన్నా మళ్లీ పోషకాలు సరిపోవు, అందువల్ల పరిమితంగానే వీటిని తీసుకోవాలి. అదీ తగిన జాగ్రత్తతో...కూరగాయల పాత్ర అమోఘంమన శరీరానికి ఆరోగ్యాన్ని, పోషణను అందించడంలో కూరగాయల పాత్ర అమోఘమైంది. వాటిల్లో మనకు కావల్సిన ఎన్నో అద్భుతమైన పోషకాలు ఉంటాయి. అవి మనకు పోషణను అందిస్తాయి. అనారోగ్య సమస్యలు రాకుండా చూస్తాయి. అయితే ఏ కూరగాయల్లో దేన్నయినా చాలా వరకు మనం ఉడకబెట్టుకునే తింటాం. కానీ కొన్నింటిని మాత్రం పచ్చిగా తినవచ్చు. అయితే పలు రకాల కూరగాయలను మాత్రం పచ్చిగా తినరాదు. ఉడికించుకునే తినాలి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.ఆలుగడ్డలుఆలుగడ్డలను పచ్చిగా ఉన్నప్పుడు తినరాదు. ఉడకబెట్టుకుని తినాలి. లేదంటే వాటిల్లో ఉండే పిండి పదార్థాలు ఒక పట్టాన జీర్ణం కావు. దీంతో గ్యాస్, అసిడిటీ సమస్యలు వస్తాయి. అలాగే పచ్చి ఆలుగడ్డలను తింటే కొన్ని సార్లు వాటిల్లో ఉండే సొలనైన్ అనే సమ్మేళనం విషంగా మారుతుంది. అది ప్రాణాలకు ప్రమాదాన్ని కలగజేస్తుంది. కనుక ఆలుగడ్డలను కచ్చితంగా ఉడికించే తినాలి.పుట్ట గొడుగులుపుట్ట గొడుగులను కొందరు పచ్చిగా కూడా తింటారు. కానీ అలా తినడం మంచిది కాదు. అలా తింటే అవి జీర్ణవ్యవస్థపై ప్రభావాన్ని చూపిస్తాయి. దీంతోపాటు వాటిల్లో ఉండే ప్రమాదకరమైన సమ్మేళనాలను మనకు ప్రాణాపాయ స్థితిని కలగజేస్తాయి. కనుక వీటిని కూడా బాగా ఉడికించే తినాలి.వంకాయలువీటిల్లోనూ సొలనైన్ అనే సమ్మేళనం ఉంటుంది. కనుక వంకాయలను కూడా పచ్చిగా తినరాదు. అవి శరీరంలోకి విష పదార్థాలను విడుదల చేస్తాయి. అందువల్ల వంకాయలను బాగా ఉడికించి మాత్రమే తినాలి.మొలకెత్తిన విత్తనాలుమొలకెత్తిన విత్తనాలతో చాలా అద్భుతమైన లాభాలు కలుగుతాయి. కానీ కొందరు వీటిని పచ్చిగానే తింటారు. అలా తినరాదు. తింటే వాటిల్లో ఉండే రసాయనాలు జీర్ణ సమస్యలను కలగజేస్తాయి. కనుక వీటిని ఉడకబెట్టుకుని తినాలి.కాలిఫ్లవర్, పాలకూరకాలిఫ్లవర్, పాలకూరలను కూడా ఉడికించే తినాలి. లేదంటే జీర్ణ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా పాలకూరను ఉడికించి తింటే అందులో ఐరన్, మెగ్నిషియం తదితర పోషకాలు ఎక్కువగా లభిస్తాయి. కనుక వీటిని ఉడకబెట్టుకుని తినడమే ఉత్తమం.పోషకాలు మాయంఇక కొన్ని కూరగాయాలను పచ్చిగా తింటే కూడా మంచి లాభాలుంటాయి. కష్టమైనా సరే పచ్చి కూరగాయలే బెటర్ అన్నది 'పచ్చి' నిజం.మార్కెట్లో కూరగాయలు కొనగానే వేడి వేడి నూనెలో కారం, ఉప్పు, మసాలా దట్టించి వేయించడం అప్పుడప్పుడు మానేయాలని నిపుణులు అంటున్నారు.కూరగాయలు, ఆకుకూరల్లో ఉండే సి-విటమిన్, కీలకమైన ఎంజైమ్స్ ఆహారం అరుగుదలకు ఎంతో ఉపయోగపతాయి. అయితే కూరగాయలను వేడిచేస్తే ఇటువంటి పోషకాలు మాయమైపోతాయి.

# నువ్వుల నూనెను అక్కడ రుద్దుకోండి.. రాత్రంతా మంచి సుఖం

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): నువ్వులు సాధారాణంగా అందరికీ తెలిసినవే. అందరికీ అందుబాటులో ఉండే నువ్వులు శరీరానికి అవసరమైన, ఆరోగ్యాన్ని పెంపొంచే అన్ని రకాల పోషకాలను కలిగి ఉంటాయి.నువ్వుల నూనెను అక్కడ రుద్దుకోండి.. రాత్రంతా మంచి సుఖంనువ్వులు సాధారాణంగా అందరికీ తెలిసినవే. అందరికీ అందుబాటులో ఉండే నువ్వులు శరీరానికి అవసరమైన, ఆరోగ్యాన్ని పెంపొంచే అన్ని రకాల పోషకాలను కలిగి ఉంటాయి కావున వీటిని 'పవర్ హౌసెస్' అంటారు. ఇవి మినరల్స్, కాల్షియం, జింక్, ఐరన్, థయామిన్ మరియు విటమిన్ 'ఇ'లను కలిగి ఉంటాయి. అంతేకాకుండా ఆరోగ్యానికి మేలు చేసే చాలా రకాల మూలాకాలు వీటిలో ఉంటాయి. అన్ని నూనెల్లోకెల్లా నువ్వుల నూనె శ్రేష్ఠమైనదని ఆయుర్వేదం చెబుతుంది.ప్రోటీన్లు కూడానువ్వు గింజల్లో నూనె పదార్థంతోపాటు ప్రొటీన్ కూడా ఎక్కువ మొత్తాల్లో ఉంటుంది. ఇవి తెల్ల నువ్వులు, నల్లని నువ్వులు రెండు రకాలుగా బాగా వాడుకలోనున్నవి. నువ్వుల నూనెలో ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన పిండిపదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్నాయి. వీటితో తయారుచేసిన పదార్థాలు ఎక్కువకాలం నిల్వ ఉంటాయి. స్త్రీలలో హార్మోన్ల సమస్యకు నువ్వులు చక్కని పరిష్కారం. ఆయుర్వేద వైద్యంలోనూ విరివిగా ఉపయోగిస్తారు. చర్మాన్ని సంరక్షించడంలోచర్మాన్ని సంరక్షించడంలో నువ్వులనూనె ప్రాధాన్యత చాలానే ఉంది. నువ్వుల నూనెలో ఉన్న 'ఇ' మరియు 'బి' విటమిన్లు చర్మానికి సంబంధిచిన అన్నిరకాల సమస్యలను దూరం చూసే గుణం ఇందులో పుష్కలంగా ఉంది. నువ్వులన నూనెను చర్మ సంరక్షణలో ఉపయోగించడం ద్వారా ముఖాన్ని ఫ్రెష్‌గా, యవ్వనంగా మెరుస్తూ ఉండేట్లు చేస్తుంది.దేహాన్ని పుష్టిగా ఉంచడంలోచిన్నారుల అందం, ఆరోగ్యం విషయంలో నువ్వుల నూనెది కీలక పాత్ర. దీనిలోని విటమిన్స్, మినరల్స్ చిన్నారుల దేహాన్ని పుష్టిగా ఉంచుతాయి. ఈ నూనెలో విటమిన్–ఇ పుష్కలంగా లభిస్తుంది. దీంట్లో యాంటీ యాక్సిడెంట్లు చిన్నారుల్లో కొవ్వు స్థాయిని నియంత్రణలో ఉంచుతుంది. మెగ్నీషియం, కాపర్, కాల్షియం, జింక్, ఐరన్, విటమిన్ బి36.. లాంటివి ఇందులో సమృద్ధిగా ఉంటాయి.మెదడు ఎదుగుదలకుస్నానానికి ముందు పసిపిల్లల మాడుకు, శరీరానికి నువ్వులనూనెతో మర్దనా చేస్తే హాయిగా నిద్రపోతారు. ఈ నూనె చిన్నారుల్లో మెదడు ఎదుగుదలకు బాగా తోడ్పడుతుంది. వెన్నెముక, కండరాలు బలపడేందుకు సహాయకారిగా ఉంటుంది. నిత్యం స్నానానికి, పడుకునేందుకు ముందు నువ్వుల నూనెతో ఒళ్లంతా రుద్దితో పిల్లల చర్మం ప్రకాశవంతంగా తయారవుతుంది. మాయిశ్చరైజర్‌లాగా పనిచేస్తుంది.అధిక రక్తపోటు నియంత్రణలోఈ నూనెలో ఒమెగా–3 ఫాటీ ఆమ్లాలు పిల్లల ఆరోగ్యానికి ఉపయోగపడంతో పాటు... బీపీ స్థాయి ఎక్కువ లేదా తక్కువ స్థాయిలో ఉన్న పెద్దవారికి బీపీని సమస్థాయికి తీసుకొస్తుంది. అంతేగాకుండా, వయసు పైబడ్డవారు ఈ నూనెతో చేసిన పదార్థాలను తీసుకున్నట్లయితే మంచి ఆరోగ్యంతో ఉంటారు.కీళ్లనొప్పుల నివారణలోనువ్వులు కాపర్ వంటి మూలకాలు. ఇవి యాంటీ ఆక్సిడెంట్‌లను కలిగి ఉండటం వలన శక్తివంతంగా కీళ్ళ నొప్పులను, వాపులను తగ్గిస్తాయి. అంతేకాకుండా, ఇందులో ఉండే మూలకాలు, మినరల్స్ రక్తనాళాలకు, కీళ్ళను దృఢంగా ఉండేలా చేస్తాయి. శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నివారణకు ఉపయోగపడే మెగ్నీషియం... పేగు క్యాన్సర్, మైగ్రేన్ లాంటి సమస్యలను అరికట్టే కాల్షియం.. ఎముకలు గట్టిపడేందుకు సాయపడే జింక్... తదితరాలన్నీ ఈ నువ్వుల నూనెలో ఉండటం ప్రకృతి ఇచ్చిన వరంగా చెప్పుకోవచ్చు.మధుమేహ వ్యాధి నివారణకునువ్వులలో ఉండే మెగ్నీషియం వంటి ఇతరేతర పోషకాలు మధుమేహ వ్యాధి తగ్గించుటలో సహాయడతాయి. నువ్వు విత్తనాల నుండి తీసిన నూనెలు శక్తివంతమగా శరీర రక్త పీడనాన్ని తగ్గించటమే కాకుండా, మధుమేహ వ్యాధి గ్రస్తులలో ప్లాస్మాలోని గ్లూకోజ్ స్థాయిలను మరియు రక్తంలో యాంటీ ఆక్సిడెంట్ స్థాయిలను పెంచుతుంది.జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటేజుట్టు మృదువుగా ఉండాలన్నా, చుండ్రు మాయం కావాలన్నా నువ్వుల నూనె బెస్ట్ అంటున్నారు సౌందర్య నిపుణులు. నువ్వుల నూనెతో జుట్టుకి కావల్సిన పోషకాలు అందుతాయి. నువ్వుల నూనె ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. నువ్వుల నూనెతో కేశాలకు తలకు బాగా పట్టిస్తే , హెయిర్ సెల్స్ యాక్టివ్‌గా ఉండే హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది. అతినీలలోహిత కిరణాల ప్రభావం జుట్టు మీద పడకుండా నువ్వుల నూనె రక్షిస్తుంది. చాలావరకు జుట్టు సమస్యలు చుండ్రు వల్లనే ఎదురవుతాయి. చుండ్రు సంబంధిత సమస్యలను నివారించడానికి ఒక అద్భుతమైన మార్గం నువ్వుల నూనె.రక్తహీనత తగ్గేందుకురక్తహీనత తగ్గేందుకు... 100 గ్రాముల నల్ల నువ్వులలో, 100 గ్రాముల బెల్లం కలిపి దంచి ఒక సీసాలో నిల్వ ఉంచుకోవాలి. రాత్రి పడుకునేటప్పుడు ఉసిరికాయంత తిని, ఆ తర్వాత 100 మిల్లీ లీటర్ల పాలు లేదా, గోరువెచ్చని నీరు త్రాగాలి. ఇలా చేయడం వల్ల రక్తహీనత తగ్గుతుంది. చక్కెర వ్యాధిగ్రస్తులు బెల్లం లేకుండా కేవలం 5 గ్రాముల నల్లనువ్వుల పొడిని 100 మిల్లీ లీటర్ల వేడి పాలలో కలిపి రాత్రిపూట త్రాగుతుండాలి.



# చేపల పకోడీలు తయారీ విధానం...



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): వారానికి రెండు సార్లు చేపలను తింటే దాంతో డయాబెటిస్ దూరం అవుతుంది. గర్భంతో ఉన్న వాళ్లు చేపలు తింటే బాగా తెలివైన పిల్లలు పుడతారని, కంటిచూపును కూడా మెరుగుపరుచుకోవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి చేపలతో కూర, ఫ్రైలు కాకుండా పకోడీలు ఎలా చేయాలో చూద్దాం..కావలసిన పదార్థాలు:చేప ముక్కలు – 2 కప్పులుకోడిగుడ్లు – 3కార్న్‌ఫ్లోర్ – 3 స్పూన్స్కారం – 2 స్పూన్స్కొత్తిమీర – 1 కప్పుఉప్పు – సరిపడానూనె – తగినంతనిమ్మరసం – 2 స్పూన్స్తయారు చేసే విధానం :ముందుగా కోడిగుడ్లను గిలకొట్టి అందులో ఉప్పు, కారం, నిమ్మరసం, కొత్తిమీర తరుగు వేసి బాగా కలుపుకోవాలి. ఆ తరువాత కార్న్‌ఫ్లోర్ వేసి మరికాసేపు కలపాలి.

ఆ మిశ్రమంలో శుభ్రం చేసి ఉంచిన చేప ముక్కల్ని వేసి బాగా కలుపుకోవాలి. చేప ముక్కలకు మసాలా బాగా అంటేలా చేసుకోవాలి. అర్థగంట పాటు ఈ మిశ్రమాన్ని పక్కనబెట్టేయాలి. ఆపై స్టౌ మీద బాణలిని పెట్టుకుని నూనె పోసి వేడయ్యాక ఒక్కో ముక్కను కార్న్‌ఫ్లోర్ మిశ్రమంలో ముంచి దోరగా వేపుకోవాలి. అంతే... వేడి వేడి చేపల పకోడీలు రెడీ.

# రోడ్లపై పానీ పూరీ ఎందుకు? ఇంట్లోనే తయారు చేసుకుంటే...

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): రోడ్లపై పానీ పూరీ తిని అనారోగ్యంతో బాధపడేవారికి ఇంట్లోనే పానీ పూరీ ఎలా తయారుచేయాలో తెలుసుకుందాం.కావలసిన పదార్థాలు:బొంబాయి రవ్వ – అరకప్పుమైదాపిండి – 1 స్పూన్ఉప్పు – సరిపడానీళ్లు – సరిపడాఉడికించిన బంగాళాదుంపలు – 4పచ్చిబఠాణీలు – కొద్దిగాఉల్లిపాయలు – 2 కప్పులుకారం – సరిపడాచాట్ మసాలా – కొద్దిగాతయారీ విధానం:పూరీ: ముందుగా గిన్నెలో బొంబాయి రవ్వను వేసుకుని అందులో మైదాపిండి, ఉప్పు బాగా కలుపుకోవాలి.

తరువాత కొద్దిగా కొద్దిగా నీటిని పోసి కలుపుకుంటూ 15 నిమిషాల పాటు ఆ ముద్దను తడిగుడ్డలో చుట్టి ఉంచాలి. ఇలా చేయడం వలన రవ్వ నీటిని పీల్చుకుని పిండి మృదువుగా



మారుతుంది. ఇప్పుడు ఆ పిండిని ఉండలుగా చేసి చపాతీలా రుద్ది దానిలో ఏదైనా మూతతో చిన్నవిగా కట్ చేసుకోవాలి. ఇక పెనంలో నూనెను వేసి కాగిన తరువాత వాటిని బంగారురంగు వచ్చేంత వరకు వేయించుకుని పక్కన పెట్టుకోవాలి.స్టఫింగ్ కోసం: గిన్నెలో బాగా ఉడకించి పొట్టు తీసిన బంగాళాదుంప, ఉడికించిన పచ్చిబఠాణీలు, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, కాస్త కారం పొడి, చాట్ మసాలా, ఉప్పు వేసి మిశ్రమంగా కలుపుకుని ఉంచుకోవాలి.పానీ: గుప్పెడు కొత్తిమీర, గుప్పెడు పుదీనా ఆకులు, అల్లం, పచ్చిమిర్చి వీటిని మిక్సీలో వేసి కొంత నీటిని కలిపి ద్రవం లాగా చేసుకోవాలి.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.